
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 190 పేజీలు : 10+4 వెల : 6.50



నేటి నుంచి విధుల్లోకి గ్రామ పంచాయతి ఉద్యోగులు 2లో

రాహుల్‌కు మళ్లీ అదే ఆధికారిక బంగ్లా 5లో




## జార్ఖండ్ సిఎంకు ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరోన్ విచారణఖు రావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సమన్లు జారీచేసారు. మనీలాండరింగ్ అభియోగాలు ఎదుర్కొంటున్న జార్ఖండ్ సిఎంను ప్రశ్నించేందుకు హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. ఈనెల 14వ తేదీ ఏజెన్సీ రాంచి కార్యాలయానికి వచ్చి తన వాంగ్మూలం ఇవ్వాలని ఇడి అధికారులు కోరారు. అయితే ఏకేసుకు సంబంధించి సోరెన్ మనీలాండరింగ్ అభియోగాలు ఎదుర్కొంటున్నారన్నది తెలియరాలేదు. 47ఏళ్ల జార్ఖండ్‌ముక్తి మోర్చా నాయకుడు గత ఏడాది నవంబరులో కూడా ఒకసారి ఇడిఅధికారుల ఎదుట హాజరయ్యారు. అక్రమమైనింగ్ కార్యకలాపాలకు సంబంధించిన కేసులో ఇడి ఆయనపై అభియోగాలునమోదుచేసి విచారణచేసింది.

### వరద బాధితులకు


# పూర్తి సాయం

### వర్షాల నష్టం అంచనాపై కసరత్తు

### కేంద్రాన్ని కూడా సాయం కోరుతాం

### హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక

### పరిశీలించి ఉత్తర్వులిస్తామన్న కోర్టు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగసు8:** ఇటీవల భారీ వర్షాలు, వరదల సందర్భంగా పూర్తి అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉన్నట్లు హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది.మ భారీ వర్షాలు,వరద నష్టం అంచనాపై కసరత్తు జరుగుతోందని,సాయం కోసం కేంద్రానికి నివేదిక సమర్పించాలని భావిస్తున్నట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. చెరుకు సుధాకర్ వేసిన ప్రజా ప్రయోజన పిల్‌పై ప్రభుత్వం తరఫున రెవెన్యూ,విపత్తు నిర్వహణ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా హైకోర్టుకు నివేదిక సమర్పించారు. వరద బాధితులను ఆదుకోవడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నామని వివరించింది. దెబ్బతిన్న రోడ్లు,విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు యుద్ద ప్రాతిపదికన చేపట్టినట్లు ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. వాతావరణ శాఖ హెచ్చరికల ఆధారంగా వర్షాలుపై జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశామని ప్రభుత్వం వివరించింది. పరిస్థితి తీవ్రత ఉన్న ప్రాంతాలకు ముందస్తుగా పది ఎన్డీఆర్ఎఫ్ బృందాలు,రెండు హెలికాప్టర్లతోపాటు రాష్ట్రపోలీసులు,అగ్నిమాపక శాఖ సిబ్బందిని పంపించామన్నారు. 27 బోట్లలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని నివేదికలో ప్రభుత్వం తెలిపింది. పాఠశాలలకు సెలువు ప్రకటించామని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం ముందుగానే సహాయక శిబిరాలు,అవసరమైన వైద్య,ఆహార ఏర్పాట్లను సిద్ధం చేసిందన్నారు. సచివాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా ఐఆర్‌సీఎస్ కేంద్రం ఏర్పాటు చేసి జిల్లా యంత్రాగానికి ఎప్పటికప్పుడు సూచనలు,సాయం అందించామన్నారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 11,748 మందిని 177 సహాయ కేంద్రాలకు తరలించామని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర,స్థానిక వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేశాయని నివేదికలో రాహుల్ బొజ్జా తెలిపారు.ఆచూకీ లేకుండా పోయిన వారు ఎవరూలేరని, అయినప్పటికీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం తెలిపింది. జిల్లా యంత్రాంగానికి చేదోడుగా ఉండేందుకు అనుభవం ఉన్న ఏడుగురు రాష్ట్ర స్థాయి అధికారులను పంపించినట్లు పేర్కొంది. సచివాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా ఐఆర్‌సీఎస్ కేంద్రం ఏర్పాటు చేసి జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు సూచనలు, సాయం అందించినట్లు వివరించింది. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ ≫2



### 'అవిశ్వాసంపై లోక్‌సభలో వాడివేడిగా మొదలైన చర్చ

### మణిపూర్‌పై ఓ ప్రకటనైనా ప్రధాని చేయలేరా?

### అసోం ఎంపి గగోయ్ సూటి ప్రశ్న

### మణిపూర్‌ను కేంద్రం రెండుగా చీల్చిందంటూ విపక్షాల ధ్వజం

## ప్రధాని మోడీ ఎందుకీ మౌనం?

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ప్రతిపక్షాలకూటమి ఇండియా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ వాడివేడిగా ప్రారంభం అయింది. మంగళవారం లోక్‌సభా కార్యకలాపాలు ప్రారంభించిన వెంటనే స్పీకర్ ఓంబిర్లా చర్చకుఅనుమతించారు. అసోంఎంపి గౌరవ్‌గగోయ్ అవిశ్వాస తీర్మానంపై చర్చను ప్రారంభించారు. మణిపూర్‌లో 90 రోజులనుంచి యధేచ్ఛగా కొనసాగుతున్న హింస ప్రధానికి కనిపించలేదా, ప్రధాని మౌనం వీడి ప్రకటన చేయాలని ఆయనమౌనవ్రతం పాటించినందువల్లనే అవిశ్వాసం ప్రకటించాల్సి వచ్చిందని గగోయ్ పేర్కొన్నారు. గతంలో గుజరాత్‌లోనిమత ఘర్షణల్లోకూడా ఆనాటిప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి స్వయంగా ప్రతినిధిబృందంతో గుజరాత్‌లోపర్యటించారని, 90 రోజులుగా మణిపూర్‌లో హింసజరుగుతున్నా ప్రధాని ఎందుకు పర్యటించలేదన్నారు. సరికదా కనీసం ఒక ప్రకటన కూడా చేయలేదని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మణిపూర్‌ను రెండుగా చీల్చిందని, ఒకటి కొండల్లోను, మరొకటి లోయల్లో ఉన్న మణిపూర్‌గా మార్చేసిందన్నారు. ఇది ఆప్రాంతానికే కాదు దేశానికే ప్రమాదమని గగోయ్‌పేర్కొన్నారు. విద్వేషం అనేది ఇపుడు ఓటుబ్యాంకు రాజకీయాలకు ఆయుధంగామారిందని వీటిని ప్రోత్సహించడంప్రమాదమన్నారు. ఎన్సీపీ నాయకురాలు సుప్రియా సూలే మాట్లాడుతూ ఇంతటి విధ్వసం జరుగుతున్నా మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను కేంద్రం వెనకేసుకువస్తోందని, ఆయనలో ఏం నచ్చిందో ఆయన్ను కాపాడుతూవస్తోందన్నారు. రెండు తెగలమధ్య విధ్వంసం కాదని, మణిపూర్‌ను తెగలసాకుతో రెండుగా చీల్చిందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల చర్చపై అధికారపక్షంనుంచి జార్ఖండ్ బిజెపి ఎంపి ≫2

### బాసర ట్రిబుల్ ఐటిలో

## మరో విద్యార్థి ఆత్మహత్య

### రెండు నెలల్లో ముగ్గురు మృతి



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బాసరలో ట్రిబుల్ ఐటీలో గత రెండు నెలల్లో ఇద్దరు విద్యార్థుల మృతి చెందిన సంఘటన మరువకముందే, మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపుతుంది. విద్యార్థుల వేధింపులా?మానసిక క్షోభానా...? అధికారుల నిర్లక్ష్యమా.?ఏమిటో తెలియదు కానీ విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది. మంగళవారం రోజున ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం(పియూసి) చదువుతున్న జాదవ్ బబ్లూ అనే విద్యార్థి ఎవరు లేని సమయంలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న అధికారులు అబ్బాయిని కిందికి దించి చికిత్స నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడి డాక్టర్లు అప్పటికే చనిపోయాడని డిక్లేర్ చేశారని ≫2

### కెసిఆర్, కిషన్ మధ్య

## అవగాహన పొత్తు



### పిసిసి చీఫ్ రేవంత్ తీవ్ర ఆరోపణ

### 610 జిఒ, జోనల్ విధానం వ్యతిరేకించిన కెసిఆర్

### ప్రజాసమస్యలపై చర్చలో సర్కార్ విఫలం

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** నిక్కర్ లిక్కర్ పార్టీలు ఒక్కటైనాయని వాటిపై వ్యూహాత్మక యుద్ధం చేయాలనే గద్దర్ ఆశయం సాధనకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రతిజ్ఞచేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ క్రిమినల్ పొలిటీషియన్ అని ఆయనతో జాగ్రత్తగా ఉండాలని గద్దర్ తనను హెచ్చరించేవాడని గుర్తుచేసుకున్నారు. గద్దర్ 2019లో మొదలు పెట్టిన తుది దశ తెలంగాణ ఉద్యమం సాకారం చేసి ఆయన చివరి కోరికను తీర్చుతా ఆయన చెప్పారు, ఏరోటి కాడ పాట ఆరోటి కాడ పాడే కెసిఆర్ నన్ను తెలంగాణ వ్యతిరేకి అంటే తెలంగాణ సమాజం నమ్మదని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి గద్దర్ అని ఆయన అన్నారు. ఆయన మరణ వార్త తెలిసినా కూడా అసెంబ్లీలో కనీసం నివాళ్ళు అర్పించలేదు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరపడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. అసెంబ్లీలో తండ్రి కొడుకులు కాంగ్రెస్‌ను రేవంత్‌రెడ్డిని దూషించడమే పనిగా పెట్టుకొని చర్చను మా చుట్టే తిప్పారని ఆయన ఆవేదన చెందారు. కాంగ్రెస్‌ను కెసిఆర్ కెటిఆర్ అభ్యంతరంగా దూషించారని ఆరోపించారు. నేను టిడిపిలో చంద్రబాబు సహచరుడినే కానీ శిష్యుడిని కాను అని రేవంత్ ప్రకటించారు. ఎమ్మెల్సీగా గెలిచి టిడిపిలో చేరాను. కానీ చంద్రశేఖర్‌రావు ప్రస్థానం చంద్రబాబు అనుచరుడిగా మొదలైందని ఆయన వివరించారు. నిలువనీడలేని కెసిఆర్‌కు టిడిపి ఆధారమైందని ఆయన భాష్యం చెప్పారు. తెలంగాణ పట్ల నా నిబద్ధత ఎప్పుడు మారలేదు. తెలంగాణ సమస్యలపై ప్రశ్నించడంల ముందున్నాను. కానీ కెసిఆర్ చంద్రబాబుతో ఉన్నపుడు 610 జివో ప్రయోజనాలు దెబ్బతినేలా వ్యహరించారు. 1996లో 610జివో ,జోనల్ విధానం రద్దు చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన ద్రోహి చంద్రశేఖర్‌రావు కాదా ? సోనియా వల్లే తెలంగాణ సాకారమైంది అని 2014 జూన్ 13న శాసనభలో ప్రకటన చేసింది కెసిఆర్ కాదా? కానీ ఇపుడు రేవంత్‌ను కాంగ్రెస్‌ను దోషిగా నిలబెడుతున్నారని ఆయన అన్నారు. చంద్రబాబు సహచరుడిగా ఉన్నా ఆనాడు కూడా తెలంగాణపై నిబద్ధతతోనే వున్నానని సమర్థించుకున్నారు. గవర్నర్ పై దాడి ఘటనలో సస్పెండ్ అయింది నిజం కాదా? 2014 జనవరి 23న తెలంగాణకు జరిగిన అన్యాయం పై 54 నిమిషాలు మాట్లాడినది నిజంకాదా? హైదరాబాద్‌తోకూడిన తెలంగాణ కావాలని నొక్కి చెప్పింది నేను కాదా?అప్పర్ సీలేరు లోయర్ వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతుందని నేను చెప్పలేదా? ఎవరికి తలవంచకుండా తెలంగాణ కోసం మాట్లాడిన నికార్సైన తెలంగాణ బిడ్డను నేను. కెసిఆర్ పార్టీ బ్రతికిందే కాంగ్రెస్‌తో కాంగ్రెస్ లేకపోతే నువ్వులేవు. కాంగ్రెస్ లేకపోతే నీ కుటుంబం అడుక్కు తినేవారు. 24 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఏనాడు తెలంగాణకువ్యతిరేకంగా మాట్లాడలేదు.సమైక్యరాష్ట్రంలోసీమాంధ్ర పాలకులపై ≫2

### మైనారిటీలకు 16 నుంచి

# రూ.లక్ష ఆర్థిక సాయం

### మొదటి విడతలో 10 వేల మందికి చెక్కుల పంపిణి

### మొత్తం రూ. 400 కోట్లు అందిస్తాం: మంత్రి హారీష్



మంగళవారం సచివాలయంలో మైనార్టీల సమస్యలపై జరిగిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగసు8:** మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ వినిపించింది. మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సాయం ఈనెల 16 నుంచి ప్రారంభించనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హారీశ్‌రావు వెల్లడించారు. మొదటి విడతలో పది వేల మంది లబ్దిదారులకు చెక్కులు అందించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ మేరకు మైనారిటీల సమస్యలపై చర్చించేందుకు మంగళవారంనాడు పలువురు మంత్రులు సచివాయలంలో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ఇతర వర్గాలతో సమానంగా మైనారిటీ వర్గాల సంక్షేమం,అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో శ్రద్ద వహిస్తున్నారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శ్మశాన వాటికలకు 125 ఎకరాల కేటాయింపు,గౌరవ వేతనం పొందే ఇమామ్‌లు-మౌజమ్‌ల సంఖ్య పెంపు వంటి హామీలను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. మైనారిటీల సంక్షేమంలో భాగంగా రూ.లక్ష ఆర్థిక సాయం కార్యక్రమాన్ని అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మొదటి దశలో భాగంగా ఎంపిక చేసిన పది వేల మంది లబ్దిదారులకు ఈనెల 16వ తేదీ నుంచి చెక్కుల పంపిణీ ప్రారంభించాలని తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు ఇప్పటికే కేటాయించిన రూ.270 కోట్లకు అదనంగా,మరో రూ.130 కోట్లు కేటాయించి.. మొత్తం రూ.400 కోట్లను కార్యక్రమం అమలుకు కేటాయించాలని ఆర్థిక శాఖను మంత్రి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో జనాభా దామాషా ప్రకారం ఆర్థిక సాయం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగాలని చెప్పారు. మైనారిటీల జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై మరింతగా దృష్టి సారించాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. బీసీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమంపై అధికారులతో సమీక్ష నిర్వహించాలని సిఎస్ శాంతికుమారిని కోరారు. రాష్ట్రంలో శ్మశాన వాటికలు,ఈద్గాల భూముల కోసం వచ్చిన మొత్తం వినతులను క్రోడీకరించాలని,పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓవైసీ పహాడీ షరీఫ్ దర్గా ర్యాంప్ పనులు,దర్గా బర్హనా షా అద్దెల ≫2



## 18న రానున్న మల్లికార్జున్ ఖర్గే

### అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో పర్యటన

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** అఃిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖార్గే ఈనెల 18న తెలంగాణలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఆయన పర్యటనలు ఏర్పాటు చేస్తూ ఎఐసిసి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. పార్లమెంట్ వర్షాకాలం సమావేశం ముగిసిన వెంటనే ఆయా రాష్ట్రాలలో ఖార్గే పర్యటిస్తారు. తెలంగాణ సహా అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల సమీక్ష సమావేశాలను ఇప్పటికే కాంగ్రెస్ అదిష్ఠానం పూర్తి చేసింది. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రచారసరళిపై ఆయా రాష్ట్రనేతలతో రాహూల్‌గాంధీ మల్లికార్జున్‌ఖార్గే సుదీర్ఘంగా లోతుగా చర్చలు జరిపారు. తెలంగాణలో పార్టీనాయకుల మధ్య సమన్వయం పెపొందించడం ద్వారా ప్రజలలో విశ్వాసం నింపేందుకు మల్లిఖార్జున్‌ఖార్గే ఇప్పటికే వివిధ కోణాలో సమాచారం తెప్పించుకొని వాటికి అనుగుణంగా దిశ నిర్ధేశించే అవకాశం వుందనిస్థానిక నాయకత్వం భావిస్తున్నది.


పురుగులున్న చీకటి గదిలో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ 5లో


## రేషన్ డీలర్ల కమిషన్ హెచ్చింపు

### మె.టన్నుకు రూ.1400కు పెంపు

### రాష్ట్రంలో 17,227 మందికి లబ్ధి

### మంత్రులతో చర్చలు సఫలం

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** రేషన్ డీలర్లకు మెట్రిక్ టన్నుకు ప్రస్తుతం ఉన్న రూ. 900 రూపాయల కమిషన్‌ను రూ.1400లకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో పెంచుతున్నట్లు మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్‌లు ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రేషన్ డీలర్ల జెఏసి ప్రతినిధులతో మంత్రులు సమావేశం అయ్యారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, డీలర్ల జెఏసి నేతల సమక్షంలో జరిపిన సమావేశంలో అన్ని అంశాలను కులంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా మెట్రిక్ టన్నుకు రూ.900ల కమిషన్‌ను రూ.1400రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17,227 మంది రేషన్ డీర్లకు లబ్ది చేకూరుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా యేటా రూ.139కోట్ల రూపాయల అదనపు భారం పడుతుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని ప్రతి ఒక్కరి ≫2

# ఇక వడివడిగా 'పాలమూరు'

### కరివెన జలాశయానికి నెలాఖరుకు నీరు

### తాగునీటి అవసరాల కోసం ఎత్తిపోతలు వినియోగం

### రూ. 32,500 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం



**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంను తాగునీటి అవసరాల కోసం ఉపయోగించుకోవడానికి సుప్రీం కోర్టు ఫిబ్రవరిలో అనుమతి ఇవ్వడంతో ప్రాజెక్టు పనులను వేగంగా చేస్తున్నారు. కాళేశ్వరం తరువాత తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. ఒక దశలో తెలంగాణ ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు నీటితో మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాల పాదాలు కడిగేందుకు కుర్చేసుకోని అక్కడే కూర్చొంటా అని ప్రతిజ్ఞకూడా చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుంచి కృష్ణా జలాలను తరలించేందుకు రూ.32,500 కోట్ల అంచనా వ్యయంతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు పనులు 52శాతం పూర్తి అయినవి. అయితే అంచనా వ్యయాలను రూ.52కోట్లకు సవరించి పెంచారు. ప్రాజెక్టునిర్మాణం వల్ల తలెత్తే పర్యావరణ సమస్యలపై గ్రీన్ ట్రిబ్యూనల్‌లో పిటీషన్లు దాఖలయ్యాయి. వీటిని పరిశీలించిన జాతీయ గ్రీన్ ట్రిబ్యూనల్ పనులు నిలిపి వేయాలని ఆదేశాలు జారీచేయడంతో పనులు అర్థాంతరంగా నిలిపివేసింది ప్రభుత్వం. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. జాతీయ గ్రీన్‌ట్రిబ్యూనల్ తీర్పును నిలిపివేస్తూ తాగునీటి అవసరాల కోసం నీటిని 7.15 టిఎంసిలు వాడుకోవాలని సూచించింది.దీనితో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నార్లాపూర్ జలాశయం నుంచి ఉదండాపూర్ జలాశయం వరకు తాగునీటి అవసరాల కోసం నీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం రంగం సిద్దం చేస్తోంది. నీటిని ఎత్తిపోసేందుకు అవసరమైన పంప్‌హౌజ్‌లు, కాలువలు, భూగర్భ కాలువలు, సబ్‌స్టేషన్లు, కంట్రోల్ యూనిట్లు ఇతర నిర్మాణ ప్రక్రియలు ఆఘమేఘాలపై చేస్తున్నారు. ఆగస్టు చివరి వారంలో కరివెన జలాశయంకు తాగునీరు ఒక్క పంపు ద్వారానైనా తరలించాలనే తపనతో పని చేస్తున్నారు.ఉదండాపూర్ జలాశయంకు నీళ్లు తరలించాలంటే ముందుగా శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి నీటిని నార్లాపూర్ పంపు హౌజ్‌వరకు వెళ్ళే అప్రోచ్ కెనాల్ పనులు పూర్తిఅయినవి. అక్కడి నుంచి రెండు భూగర్భ కాలువల ద్వారా నార్లపూర్ పంప్‌హైజ్‌కు కృష్ణాజలాలు చేరుతాయి. నార్లాపూర్‌లో 9 పంపులు ఏర్పాటు చేయాలని ప్లాన్‌లో వుంది. కానీ రెండుపంపుల నిర్మాణాలు మాత్రమే ప్రగతిలో ఉన్నాయి. డిండి నుంచి ఏదుల, అక్కడి నుంచి నార్లాపూర్ పంపింగ్ స్టేషన్‌కు విద్యుత్ టవర్ల నిర్మాణం పూర్తి అయినది. నార్లాపూర్ వద్ద 400 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మిస్తున్నారు. ఏదుల జలాశయం నుంచి నార్లాపూర్ వరకు 94 టవర్లను కంట్రోలింగ్ సిస్టమ్ విద్యుత్ చార్జింగ్ పనులు పూర్తి ≫2



మణిపూర్ హింసాకాండకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ప్రదర్శన జరిపిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

# దేశానికే ఆదర్శంగా ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణను అమలు చేస్తున్నాం

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు8:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని(ఆగస్టు 9) పురస్కరించుకుని ఆదివాసీలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు. అడవినే నమ్ముకుని జీవించే నిష్కల్మశ హృదయులైన ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. దేశానికే ఆదర్శంగా ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. ఈ దిశగా స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్ల కాలంగా అమలు చేస్తున్న పలు పథకాలు విజయవంతంగా అమలవుతూ వారి జీవితాల్లో గుణాత్మక మార్పునకు దోహదం చేస్తున్నాయని సిఎం వివరించారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడిన నాటి ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోదుడు కొమురం భీం ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చూపిందన్నారు. ఆడవిలో మారుమూలన ఉన్న గోండు గుండాలకు గిరిజన తాండాలకు కూడా మిషన్ భగీరథతో తాగునీరును,కాళేశ్వరం తదితర ప్రాజెక్టులు,మిషన్ కాకతీయత, ఉచిత విద్యుత్ వ్యవసాయానికి సాగునీరును అందిస్తూ జల్ నినాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిజం చేసిందని సిఎం అన్నారు. అడవులను పునరుజ్జీవింప చేసే కార్యక్రమాలను చేపడుతూ అటవీ భూములను రక్షణకు పకడ్బందీ చర్యలు చేపడుతూ... దేశానికే ఆదర్శంగా జంగల్‌ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అదే సందర్భంలో ఆదివాసీ గిరిజనుల జమీన్ హక్కును కాపాడుతూ అడవిని నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ గిరిజన రైతులకు పోడు పట్టాలందించామని సిఎం తెలిపారు.

# ఇక వడివడిగా 'పాలమూరు'

>> అయినవి.నార్లాపూర్ జలాశయం నుంచి 20 కిలో మీటర్ల వరకు కాలువ ఉంటుంది. అనంతరం భూగర్భ కాలువలురెండు కృష్ణజలాలను ఏదులలోని పంపుహౌజ్‌కు చేర్చుతాయి. 20కిలోమీటర్ల నిడివి కాలువ దాదాపు పూర్తి చేశారు. భూగర్భ కాలువలో ఒకటి మాత్రమే సిద్ధమైంది. మరొకటి లైనింగ్ దశలో వుంది. వట్టెం పంపుహౌజ్ సర్జ్‌పల్ పంపుహౌజ్ నిర్మాణం 95శాతం వరకు పూర్తి అయినవి. వట్టెం జలాశయం సామర్థ్యం 16 టి ఎం సిలు కాగా 30శాతం నీటిని నింపుకొనే అవకావం మాత్రమే వుంది. రాష్ట్ర ఎత్తిపోతల ప్రాజెక్టు సలహాదారు పెంటారెడ్డి ఈ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేస్తూ రోజువారి ముఖ్యమంత్రికి నివేదిక ఇస్తున్నారు.ఆగస్టునెల ఆఖరులో పొడి పరుగు, ఆ తర్వాత తడి పరుగు ప్రయోగత్మాకంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులు సంకల్పంతో ఉన్నారు. కరివేన జలాశయం నీటి సామర్థ్యం 19 టిఎంసిలు పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతలలో అత్యధిక నీటిని నిలుపుకొనే సామర్థ్యం కలిగిన జలాశయంగా దీనికి గుర్తింపు కలదు. తాగునీటి కోసమే కరివెన జలాశయం వరకు నీరు తీసుకెళ్ళాలని తెలంగాణ ప్రభుత్వం కష్టపడుతోన్నది.

# 7 అసెంబ్లీ సీట్లకు సెప్టెంబరు 5న ఉప ఎన్నికలు

## నోటిఫికేషన్ జారీచేసిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** సుప్రీంకోర్టు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రెండేళ్ల శిక్షపై స్టే విధించిన రెరండురోజులకే కేంద్రెన్నికల సంఘం ఏడు అసెంబ్లీస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిం చేందుకు నోటిఫికేషన్ జారీచేసింది. ఐదు రాష్ట్రాల్లో ఉన్న ఈ ఏడు సెగ్మెంట్లలోసెప్టెంబరు ఐదవ తేదీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది.

నామినేషన్ల స్వీకరణ ఆగస్టు పదవ తేదీనుంచి 17వ తేదీవరకూ స్వీకరిస్తారు. ఆపై ఓట్లలెక్కింపును సెప్టెంబరు 8వ తేదీ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

ఈస్థానాలు జార్ఖండ్‌లోని దుమ్రి, కేరళలోని పుతుప్పల్లి, త్రిపురలో రెండుస్థానాలు ధన్‌పూర్ వంటివి ఉనానయి. పశ్చిమబెంగాల్‌లోని ధూప్‌గురి, ఘోసి, ఉత్తరప్రదేశ్‌లోని బాగేశ్వర్‌స్థానాలకు ఉప ఎన్నికలునిర్వహిస్తారు. పోలింగ్ సెప్టెంబరు ఐదవ తేదీ నిర్వహిస్తే ఓట్లలెక్కింపు సెప్టెంబరు 8వ తేదీ నిర్వహించి అదేరోజు ఫలితాలనుప్రకటిస్తారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:08/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 417222
2nd Prize Rs.7000/- 94575
3rd Prize Rs.3500/-
14346 41820 42144 43897 55454
57539 63031 67667 68353 94023
4th Prize Rs.200/-
1739 2403 2719 3702 3856 4877 4898
8050 9346 9385
5th Prize Rs.100/-
2615 2713 4536 4540 5105 5886 6160
7795 8740 9731
6th Prize Rs.50/-
0136 1467 2652 3735 5241 7185 9172
0257 1643 2687 3927 5268 7275 9312
0467 1735 2870 4040 5353 7445 9349
0668 1860 2939 4234 5368 7533 9398
0801 1903 2948 4264 5979 7557 9476
0882 2036 3027 4446 6128 7796 9490
0932 2082 3095 4509 6296 7805 9560
0958 2084 3285 4598 6331 7830 9700
1101 2102 3286 4851 6386 8406 9722
1139 2159 3345 4934 6653 8456 9788
1162 2184 3469 5046 6920 8485
1252 2329 3539 5065 6950 8564
1336 2440 3616 5124 7031 8836
1373 2601 3623 5164 7084 8960
1381 2618 3720 5191 7135 9082

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 523764
2nd Prize Rs.7000/- 95644
3rd Prize Rs.3500/-
02269 02451 02779 04925 44371
61275 65737 81888 87411 92279
4th Prize Rs.200/-
0373 3236 3792 4370 4557 7236 7945
8137 8277 8725
5th Prize Rs.100/-
0399 1180 1495 4744 7105 7625 8302
9471 9486 9752
6th Prize Rs.50/-
0036 1847 2853 5083 5844 7485 9297
0084 1948 3014 5093 6183 7632 9331
0191 1949 3156 5321 6307 7734 9373
0248 1983 3227 5324 6389 7835 9382
0294 2066 3253 5347 6747 7846 9446
0315 2169 3635 5390 6778 7916 9555
0557 2188 3970 5431 6994 8099 9611
0860 2283 4112 5442 7101 8318 9732
0892 2309 4259 5476 7126 8423 9745
1013 2323 4390 5517 7148 8483 9962
1192 2351 4497 5709 7295 8937
1628 2494 4521 5741 7306 8976
1677 2685 4555 5765 7352 9051
1726 2718 4965 5816 7357 9055
1766 2840 5049 5825 7362 9216

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:08/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 319692
2nd Prize Rs.7000/- 22896
3rd Prize Rs.3500/-
03681 14234 17983 23481 29191
43990 44412 57315 80552 81099
4th Prize Rs.200/-
0172 4090 4556 5089 5876 6434 7091
7299 7780 7965
5th Prize Rs.100/-
1855 2898 5279 5396 6028 6329 7088
8301 9385 9957
6th Prize Rs.50/-
0050 1426 2755 4271 5533 7625 9158
0145 1540 2927 4439 5935 7636 9205
0194 1615 2936 4564 5949 7772 9308
0271 1868 2977 4669 6106 7784 9358
0273 1872 2978 4705 6227 7826 9422
0435 1925 3072 4860 6466 7898 9521
0460 1934 3082 4879 6601 7914 9784
0484 1954 3323 4931 6621 7990 9895
0650 1971 3572 4952 6636 8484 9926
0738 2040 3786 4976 6749 8651 9936
0799 2116 3803 5023 6917 8690
0836 2334 3884 5051 6977 8744
0877 2372 4108 5185 7062 8891
0998 2621 4195 5298 7320 8963
1046 2623 4256 5424 7536 8985

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 126253
2nd Prize Rs.7000/- 10969
3rd Prize Rs.3500/-
00473 07334 21601 39305 55427
58145 71489 72629 76448 96732
4th Prize Rs.200/-
0102 0940 1780 2589 5429 6429 7044
9295 9466 9567
5th Prize Rs.100/-
0158 1076 1140 3930 4688 6416 7506
7875 8994 9357
6th Prize Rs.50/-
0318 1958 3364 4582 6265 7724 9260
0573 2039 3534 4774 6269 7736 9355
0650 2134 3541 4998 6525 7752 9393
0657 2142 3666 5017 6615 7830 9456
0789 2401 3948 5034 6694 7966 9490
0851 2407 4000 5039 6797 8169 9612
0879 2500 4138 5150 7104 8243 9631
1049 2578 4253 5689 7268 8314 9714
1135 2656 4286 5696 7301 8378 9885
1148 2747 4366 5709 7321 8408 9923
1173 2850 4374 5858 7370 8776
1239 3043 4452 5888 7535 8777
1564 3072 4454 5891 7587 8910
1565 3266 4476 6050 7608 9209
1908 3343 4484 6229 7658 9247

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:08/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 358326
2nd Prize Rs.7000/- 44198
3rd Prize Rs.3500/-
00119 04975 09689 13817 21253
22346 24964 39011 42996 82696
4th Prize Rs.200/-
0139 2761 5178 5373 5523 5998 6187
7787 8369 9765
5th Prize Rs.100/-
0017 2152 3286 5496 6065 7072 7087
8308 8383 9512
6th Prize Rs.50/-
0131 1291 2429 4483 5768 7634 9181
0238 1320 2611 4489 6313 7733 9197
0422 1375 2692 4524 6581 7749 9207
0428 1496 2724 4711 6661 7978 9360
0444 1578 2815 4829 6877 8429 9394
0661 1603 3087 4886 6922 8472 9430
0741 1774 3136 5085 6938 8498 9439
0818 1877 3290 5277 7057 8516 9611
0965 1941 3303 5378 7206 8825 9805
0973 1945 3388 5407 7326 8940 9906
1034 2055 3899 5453 7444 8953
1084 2058 4111 5486 7550 8973
1121 2220 4170 5612 7554 9049
1171 2261 4325 5634 7569 9054
1268 2348 4334 5760 7603 9155

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 728685
2nd Prize Rs.7000/- 91117
3rd Prize Rs.3500/-
00138 12859 15528 33117 40371
44824 61118 75641 77423 88986
4th Prize Rs.200/-
0704 0810 4150 4339 4850 6535 7089
8346 8362 9837
5th Prize Rs.100/-
0139 1524 2778 3718 4276 5464 5498
7169 8506 9866
6th Prize Rs.50/-
0003 1464 2771 4153 5945 7999 9329
0109 1537 2787 4309 5972 8081 9371
0281 1625 2908 4524 6031 8126 9467
0594 1639 3021 4527 6260 8174 9642
0672 1699 3109 4796 6717 8238 9646
0802 1708 3162 4834 6729 8338 9705
0943 1768 3323 4851 6752 8373 9725
1003 1775 3448 5090 6782 8470 9846
1104 1855 3480 5311 7036 8597 9900
1195 1881 3618 5348 7098 8664 9913
1325 2044 3662 5550 7214 8841
1355 2235 3783 5565 7455 8883
1391 2379 3826 5611 7551 8907
1395 2614 4045 5736 7565 9244
1396 2722 4052 5762 7803 9303

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:08/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 427275
2nd Prize Rs.7000/- 46359
3rd Prize Rs.3500/-
04721 06149 20139 40809 56579
57240 66100 67127 84364 98845
4th Prize Rs.200/-
0245 2726 4425 4541 6649 6870 7753
8185 9552 9813
5th Prize Rs.100/-
0712 1292 1871 2993 3321 3925 4680
5590 6540 6618
6th Prize Rs.50/-
0045 1446 2960 4715 6355 7852 9040
0047 1452 3024 4761 6652 7927 9109
0052 1465 3202 4875 6968 7937 9151
0073 1508 3258 5059 7037 8128 9365
0128 1591 3284 5107 7192 8169 9461
0372 1890 3800 5465 7255 8273 9489
0443 1937 3884 5494 7352 8315 9533
0502 1943 3899 5510 7356 8401 9663
0521 2008 4009 5636 7391 8404 9675
0606 2120 4307 5641 7417 8528 9685
0682 2238 4436 5736 7520 8581
0896 2442 4480 5958 7554 8744
1249 2471 4611 6103 7565 8819
1394 2768 4612 6208 7700 8859
1432 2838 4639 6336 7791 9011

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 396426
2nd Prize Rs.7000/- 83168
3rd Prize Rs.3500/-
28029 38531 50193 63864 69047
70064 71227 74798 84915 91066
4th Prize Rs.200/-
0035 0833 3215 3924 6933 7501 8724
9271 9992 9999
5th Prize Rs.100/-
2676 3034 4714 4729 4924 7043 7546
8781 8801 9312
6th Prize Rs.50/-
0091 1445 2196 4519 6416 7739 9049
0098 1471 2234 4650 6602 7849 9079
0152 1472 2269 4789 6608 7910 9423
0177 1551 2506 4856 6796 8018 9508
0221 1559 2819 5114 6807 8081 9573
0281 1606 3599 5257 6853 8253 9593
0510 1659 3660 5286 6893 8271 9789
0702 1680 3668 5351 6964 8289 9801
0778 1737 3840 5361 7022 8314 9861
0782 1837 4097 5619 7062 8386 9979
0798 1867 4158 5726 7131 8640
0888 1909 4272 5900 7303 8666
0913 1999 4278 6047 7316 8836
1293 2027 4368 6057 7436 8880
1391 2060 4501 6287 7595 8894

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:08/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 132137
2nd Prize Rs.7000/- 48448
3rd Prize Rs.3500/-
04228 31949 33933 36679 37556
42679 46627 67639 76538 86875
4th Prize Rs.200/-
0286 0423 1879 3161 4361 4970 5237
6078 8822 9269
5th Prize Rs.100/-
0843 0915 1294 3294 3465 4964 5137
6041 6703 8621
6th Prize Rs.50/-
0009 1034 2908 4554 5923 8015 9534
0550 1046 2967 4601 5996 8188 9555
0596 1081 3015 4741 6256 8404 9611
0617 1169 3084 4760 6471 8421 9695
0620 1358 3565 4939 6483 8619 9723
0673 1369 3615 5082 6597 8631 9761
0805 1548 3900 5255 6612 8645 9796
0819 1813 4042 5328 6651 8837 9852
0822 2334 4175 5404 6842 8915 9874
0832 2404 4267 5497 6847 8931 9877
0865 2476 4431 5608 6907 9105
0875 2498 4442 5619 7159 9218
0890 2629 4459 5737 7580 9243
0981 2724 4512 5826 7638 9336
0989 2738 4516 5846 7967 9340

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 253235
2nd Prize Rs.7000/- 68359
3rd Prize Rs.3500/-
02911 10687 35161 40734 48519
57603 69272 71654 80261 81349
4th Prize Rs.200/-
0162 4709 5038 5252 5652 5851 6007
6906 8131 8167
5th Prize Rs.100/-
1031 1919 3229 4353 5592 5666 5768
6537 7051 8405
6th Prize Rs.50/-
0273 1689 3250 4151 6287 7745 9057
0293 1696 3275 4400 6299 8011 9061
0332 1807 3319 4454 6637 8019 9324
0334 1896 3374 4496 6667 8142 9354
0396 1904 3524 4780 6685 8176 9588
0431 1971 3525 4962 6757 8241 9624
0820 2020 3612 5174 7105 8524 9731
0983 2038 3658 5250 7119 8601 9761
1201 2301 3693 5409 7330 8635 9846
1286 2411 3735 5509 7349 8771 9877
1370 2419 3859 5543 7421 8788
1432 2986 3877 5598 7451 8821
1451 3002 3983 5762 7559 8935
1513 3091 4088 5949 7586 9013
1630 3185 4110 6011 7606 9027

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:08/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 564613
2nd Prize Rs.7000/- 97726
3rd Prize Rs.3500/-
18238 18925 29490 31394 42155
53209 53843 64340 75432 86314
4th Prize Rs.200/-
0001 1936 2161 2180 4589 6500 7464
7947 8320 8866
5th Prize Rs.100/-
1362 2474 2774 3635 4590 6059 6698
8063 9099 9613
6th Prize Rs.50/-
0024 0838 2307 3765 5058 8134 9236
0106 0967 2379 3787 5156 8140 9258
0129 0973 2479 3798 5632 8183 9296
0151 1149 2511 3857 5661 8349 9393
0263 1177 2688 3879 5777 8577 9531
0277 1467 2740 4080 5791 8648 9642
0295 1661 2800 4490 5945 8681 9696
0376 1673 3033 4569 5968 8747 9766
0442 1701 3168 4674 6504 8768 9889
0471 1772 3301 4707 7402 8927 9983
0591 1787 3378 4754 7424 8977
0637 1799 3387 4791 7440 9098
0647 2089 3594 4906 7668 9123
0687 2177 3601 4964 7876 9205
0815 2269 3634 5039 8069 9212

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 139542
2nd Prize Rs.7000/- 41986
3rd Prize Rs.3500/-
17320 28638 39865 41598 52542
63353 74593 85313 85833 96818
4th Prize Rs.200/-
1073 1134 2533 2845 3957 5874 7921
8085 9190 9687
5th Prize Rs.100/-
0341 1601 3689 3780 5509 6135 6270
8249 9818 9910
6th Prize Rs.50/-
0228 1297 2759 4382 6093 7530 9033
0326 1542 3024 4592 6105 7632 9082
0439 1803 3049 4639 6223 7659 9304
0586 1938 3067 4691 6272 7670 9343
0617 1999 3196 4731 6297 7767 9348
0639 2224 3299 5211 6303 7837 9451
0689 2312 3550 5412 6307 7880 9586
0826 2470 3580 5507 6337 8049 9603
0864 2478 3609 5510 6346 8137 9622
0973 2512 3660 5519 6614 8403 9856
1024 2585 4043 5586 6840 8420
1033 2701 4089 5879 6891 8468
1092 2704 4098 5927 7210 8596
1144 2720 4188 5946 7235 8858
1236 2739 4236 5975 7260 9020

# బాసర ట్రిబుల్ ఐటిలో మరో విద్యార్థి ఆత్మహత్య

>> తెలిపారు. బబ్లూ సోదరుడు కూడా ఇక్కడే చదువుతున్నట్టు తెలుస్తుంది. మధ్యాహ్నం వరకు ఆయనతో మాట్లాడినట్లు సమాచారం. బబ్లూ స్వస్థలం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌గా గుర్తించారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం గద మూడు రోజులుగా అనారోగ్యం, ఐ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ రూమ్‌లోనే ఉన్నట్లు చెబుతున్నారు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియల్సి ఉంది. ఆసుపత్రి వద్దకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు చేరుకొని ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘాల నాయకులకు పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

**కంది ఐఐటిలో ఒడిశా విద్యార్థి ఆత్మహత్య**

**సంగారెడ్డి టౌన్, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కంది ఐఐటిలో ఒడిశా రాష్ట్రానికి చెందిన విద్యార్థిని మైమతా నాయక్ ఆత్మహత్య చేసుకుంది. గత వారం రోజుల క్రితమే ఐఐటి విద్యార్థి క్యాంపస్ నుంచి విశాఖపట్నం వెళ్లి ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... సంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలోని కందిలో ఐఐటి క్యాంపస్‌లో ఆత్మహత్యలతో కలవరం పెడుతోంది. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి మృతదేహాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలుస్తోంది. కంది ఐఐటిలో ఆత్మహత్యల పరంపర కొనసాగుతుండటం పట్ల విద్యార్థులతో పాటు జిల్లా ప్రజలు కలవరపడుతున్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ హెచ్చింపు

>> సంక్షేమాన్ని చూస్తున్నారన్నారు. రేషన్ డీలర్లను సైతం ఆదుకోవానలి ఆదేశించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు కేవలం మెట్రిక్ టన్నుకు రూ.200లు రూపాయలు మాత్రమే ఉండేదని ప్రస్తుతం రూ.1400లకు పెంచినట్లు, అతి తక్కువ సమయంలో 700శాతం కమిషన్ పెంచిన ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ కేంద్ర ప్రభుత్వ కోటాకు అదనంగా ఇవ్వడంలేదన్నారు. కానీ తెలంగాణ మాత్రం ఏ ఒక్కరు ఆకలితో అలమటించకూడదన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో 90.05లక్షల కార్డుల్లో దాదాపు 35.56 లక్షల కార్డుల్లోని 91లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఒక్కోక్కరికి ఆరు కిలోల చొప్పున అందించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ కార్డులకు సైతం అదనంగా కిలోను కేటాయిస్తున్నామన్నారు. కమిషన్‌ను సైతం కేంద్రం పెంచకున్నా తాము పెంచి అందిస్తున్నామన్నారు.

ఏకమొత్తం రెండు రెట్లు కమిషన్‌ను పెంచడమే కాకుండా రేషన్ డీలర్లు అడుగుతున్న ప్రధానమైన 13 అంశాలను పరిష్కరించారు. కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింది డీలర్ల షిప్ మంజూరు చేయడం, రాష్ట్రంలో అమలవుతున్న రైతు, నేతగౌడ భీమ తరహాలోనే రేషన్ డీల్లకు రూ.5లక్షల రూపాయ భీమా అమలు చేయడం, ఆరోగ్యశ్రీ పరిధిలోని ప్రతి డీలర్లను తీసుకుని రావడం, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం వేసేలా వేబ్రిడ్జిల ఏర్పాటు, డీలర్‌షిప్ రెన్యువల్‌ను ఐదు సంవత్సరాల కాలపరిమితి, రేషన్ డీలర్ల వయోపరిమితి 40 నుంచి 50 సంవత్సరాలకు పెంపు, అంత్యక్రియల ఖర్చు తక్షణ సాయం కింద రూ.10వేలు, 1.5క్వింటాళ్ల వేరియేషన్ల కేసుల పరిధి నుంచి తీసివేయడం, హైదరాబాద్‌లో రేషన్ భవన్ నిర్మాణానికి భూ కేటాయింపుల తదితర అంశాలపై సానుకూల వ్యక్తం చేశారు. డీలర్ల కమిషన్‌పెంపుతో సహా తమ ఇతర సమస్యల పరిష్కరించిన సిఎం కెసిఆర్‌కు ప్రత్యేకంగా దన్యవాదలు తెలిపారు. తమ కడపునిండా పెట్టేలా కృషి చేసి మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, డిప్యూటీ పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు దన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ అనిల్‌కుమార్, రేషన్ డీలర్ల జెఏసి ప్రతినిధులు నాయికోటి రాజు, మల్లిఖార్జున్, రవీందర్, నాయక్‌లు పాల్గొన్నారు.

# కెసిఆర్, కిషన్ మధ్య అవగాహన పొత్తు

>> విమర్శలు చేశాను.కెసిఆర్ మాత్రం అవసరానికి ఒకసారి కాంగ్రెస్‌తో మరోసారి తెలుగుదేశంతో పొత్తుపెట్టుకున్నారని సన్నాయి నొక్కులు నొక్కే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి 2011లో కెసిఆర్‌తో పొత్తుపెట్టుకున్నారు. శాసనమండలిలో ఆనాటి ముఖ్యమంత్రికి ఓట్లు అమ్ముకున్నది నీవు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన నాయకులను ఇవ్వాళ కెసిఆర్ అక్కున చేర్చుకున్నారు. తెలంగాణ ద్రోహులతో అంటకాగిన దుర్మార్గుడుకెసిఆర్. ఏరోటికాడి పాట ఆరోటికాడ పాడే నీవు నన్ను తెలంగాణద్రోహి అంటే తెలంగాణ సమాజం నమ్మదని ఆయన అన్నారు. గద్దర్ మరణించాడని బాధతో ఇప్పటి వరకు సంయమనం పాటించానని గద్దర్ మరణంను రాజకీయం చేయవద్దని రాజకీయ విజ్ఞత ప్రదర్శించాని ఆయన చెప్పుకున్నారు.

కెసిఆర్ కెటిఆర్‌లు అసెంబ్లీని చిల్లరమల్లర రాజకీయ వేదికగా మార్చారు. టిఆర్ఎస్‌కు 25 మించి సీట్లు రావు అందుకే కాంగ్రెస్‌పై కెసిఆర్ దాడి చేస్తూన్నారని ఆయన అన్నారు. నేను లేవనెత్తిన అంశాలపై చర్చకు రడీయా నువ్వు వస్తావో నీ కొడుకు కెటిఆర్ అల్లుడు హరీష్‌రావును పంపుతావో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద చర్చకోసం ఎదురు చూస్తా అని సవాల్ విసిరారు.

# మైనారిటీలకు 16 నుంచి రూ.లక్ష ఆర్థిక సాయం

>> సవరణ,క్రిస్టియన్ శ్మశాన వాటికలు,ఉపకార వేతనాలు,గ్రాంట్ ఇన్ ఎయిడ్,ఇతర పనులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి పనులు త్వరగా పూర్తయ్యేలా అవసరమైన నిధులు విడుదల చేయాలని అధికారులను కోరారు. షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి, లబ్దిదారులకు వెంటనే సొమ్ము అందేలా చూడాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ,కొప్పుల ఈశ్వర్,గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్‌యాదవ్,డిప్యూటీ స్పీకర్ పద్మారావు,ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు,మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్,అధికారులు పాల్గొన్నారు.


మంగళవారం పుదుచ్చేరి సమీపంలోని మురుంగప్పాకంలో హస్తకళల ఎగ్జిబిషన్ సందర్భంగా చిన్నారులకు బహుమతులు ఇస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో గవర్నర్ తమిళిసై

# నేటి నుంచి విధుల్లోకి పంచాయతీ ఉద్యోగులు

## జూ॥ పంచాయతీరాజ్ కార్యదర్శుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు8:** జిల్లా స్థాయి కమిటీ పరిశీలన అనంతరం 70శాతానికి పైగా స్కోరు సాధించిన జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించి నియామక ఉత్తర్వులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 9,355 మంది జెపిఎస్‌లను క్రమబద్ధీకరించాలని గతంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రక్రియపై జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు బుధవారం నుంచి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ మేరకు గ్రామ పంచాయతీ ఉద్యోగులు,కార్మికులు విధుల్లో చేరనున్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నిర్దేశించిన అంశాల్లో జిల్లా స్థాయి మూల్యాంకన కమిటీ వేసిన పరిశీలనలో 70శాతానికి పైగా స్కోరు వచ్చిన వారికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపింది. 70శాతం కంటే తక్కువ స్కోరు చేసిన వారి పనితీరును మరో ఆర్నెళ్ల పాటు పరిశీలించాలన్న ప్రభుత్వం... ఆ తర్వాత మరోమారు మూల్యాంకనం చేయాలని పేర్కొంది. వారి పనితీరు సంతృప్తికరంగా అనిపిస్తే తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. జేపీఎస్‌ల పనితీరు,వివరాలు అన్నింటిని మొబైల యాప్‌లో నమోదు చేయాలన్న పంచాయతీరాజ్ శాఖ,క్రమబద్ధీకరణ నియామక ఉత్తర్వులు పొందుపర్చాలని తెలిపింది. 2018 ఆగస్టు 31వ తేదీన డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో నియామకమై నాలుగేళ్లు పూర్తి చేసుకుని 70శాతానికి పైగా స్కోరు సాధించిన వారిని మాత్రమే క్రమబద్ధీరించాలని స్పష్టం చేసింది. బుధవారం నుంచి విధుల్లో చేరనున్నట్లు గ్రామ పంచాయతీరాజ్ ఉద్యోగ,కార్మికుల జేపీసీ ప్రకటించింది.ఈ మేరకు ఉద్యోగ,కార్మికుల జేపీసీ ప్రతినిధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాకు లేఖ రాశారు. సిపిఎం నేతలు జూలకంటి రంగారెడ్డి, సీతారాములు ఆధ్వర్యంలో సోమవారం జేపీసీ ప్రతినిధులు మంత్రి ఎర్రబెల్లిని కలిశారు. ఆర్థికపరమైన అంశాలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని,ఇతర అంశాలను పరిశీలిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. సమ్మె విరమించిన విధుల్లో చేరాలని మంత్రి వారికి విజ్ఞప్తి చేశారు. మంత్రి దయాకర్‌రావు సూచన మేరకు సమ్మె విరమిస్తున్నట్లు జేపీసీ ప్రతినిధులు ప్రకటించారు. దీంతో గత 34 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించి బుధవారం నుంచి విధుల్లోకి చేరనున్నట్లు గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జేపీసీ తెలిపింది.

## వారం - వర్జ్యం

**9-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
అష్టమి ఉ.08-13; భరణి ఉ.06-40
వర్జ్యం రా.06-41 ల 08-17
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు.

**వృషభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**కర్కాటకం:** ఉన్నతాధికారులను సందర్శి స్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కన్య:** ధైర్యంతో సమస్యలను అధిగమి స్తారు. సాహస యాత్రలు చేస్తారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుం టారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనస్సు:** ధార్మిక కార్యక్రమాలు చేస్తారు. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎందుకీ మౌనం?

>> నిశికాంత్ దూబే జోక్యంచేసుకుంటూ అవిశ్వాసంపై రాహుల్‌ప్రసంగించాల్సి ఉండగా ఆయనస్థానంలో గగోయ్‌పేరు ఎందుకు చేర్చాల్సివచ్చిందనిప్రశ్నించారు. ఇండియా కూటమి పూర్తిపేరుప్రతిపక్ష సభ్యుల్లో ఎక్కువమందికే తెలియదని వారిలో వారికే అవగాహన లేదని, ఇపుడు వారు అవిశ్వాసం ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. అభివృద్ధిచేస్తున్నందుకా ప్రధానిపై అవిశ్వాసం ప్రకటించారని ఆయన ఘాటుగా స్పందించారు. ప్రతిపక్షసభ్యుల్లో గౌరవ్‌గగోయ్, సుప్రియా సూలేలు మాట్లాడారు. అధికారపక్షంనుంచి నిశికాంత్ దూబే తొలిరోజున విపక్ష కూటమి విమర్శలకు కౌంటర్ వచ్చారు. చర్చకు తాము సిద్ధమేనని విపక్షమే పారిపోతోందన్నారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ రాహుల్‌పేరును తొలగించడంతోనే ప్రతిపక్షాలకు భయం పుడుతోందని తెలుస్తోందని ఎద్దేవాచేసారు.

# పూర్తి సాయం

>> రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. కేంద్ర,రాష్ట్ర,స్థానిక వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేశాయని నివేదికలో రాహుల్ బొజ్జా తెలిపారు. వరదల ప్రభావం తగ్గిన తర్వాత బాధితులకు సహాయక చర్యలు కొనసాగించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతులు,క్షతగాత్రులను గుర్తించి ఎస్‌డిఆర్ఎఫ్ నిబంధనల మేరకు బాధితులకు సాయం చేపట్టినట్లు తెలిపింది. వరదల వల్ల జరిగిన నష్టం అంచనాకు కసరత్తు జరుగుతోందని, సాయం కోసం కేంద్రానికి నివేదిక పంపించే అవకాశం ఉందని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. రోడ్లు,విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించామని నివేదికలో ప్రభుత్వం తెలిపింది. మృతులకు రూ.4లక్షల పరిహారం చెల్లిస్తున్నట్లు పేర్కొంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం కోసం ముఖ్యమంత్రి రూ.500 కోట్లు ప్రకటించారని రాహుల్ బొజ్జా హైకోర్టుకు తెలిపారు. భారీ వర్షాలు,వరదలకు 471 రాష్ట్ర రహదారులు దెబ్బతిన్నాయని.. వాటిలో 181 రోడ్లను ఇప్పటికే తాత్కాలికంగా పునరుద్ధరించినట్లు ప్రభుత్వం తెలిపింది. పంచాయతీరాజ్ రోడ్లు 118 దెబ్బతినగా.. 721 పునరుద్ధరణ పూర్తయిందని ప్రభుత్వం వివరించింది. మొబైల్, ఇంటర్నెట్ వ్యవస్థలను ప్రైవేటుమ సంస్థలు పునరుద్ధరించాయని ప్రభుత్వం తెలిపింది. వరద బాధితుల్లో మనోధైర్యం నింపేందుకు వైద్య,ఎన్ఎంఎ సిబ్బంది,ఆశా వర్కర్లు కౌన్సెలింగ్ ఇచ్చారని ప్రభుత్వం తెలిపింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా దోమల పాగింగ్, మంచినీటి సదుపాయం,పారిశుద్ధ్య నిర్వహణ వంటి చర్యలు చేపట్టామని తెలిపింది.మ ప్రభుత్వ నివేదికను బుధవారం పరిశీలించి తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు తెలిపింది.

# వాణిజ్య పన్నుల శాఖలో భారీగా పదోన్నతులు

## రాష్ట్రవ్యాప్తంగా 71 మందికి బదలీలు
## దీర్ఘకాలంగా పాతుకుపోయిన వారికి స్థానచలనం

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరిగే సమ యం దగ్గర పడుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా రాష్ట్ర సర్కార్ అధికార యంత్రాంగంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ వస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లతో సహా ఇతర అధికారులను బదిలీ చేయగా, తాజాగా కీలకమైన వాణిజ్య పన్నుల శాఖలో రాష్ట్ర సర్కార్ పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించిందంతో పాటు, వారి బదిలీలను చేపట్టింది. ఈ శాఖలో దీర్ఘకాలంగా ఒకే చోట పాతుకుపోయిన వారిని, రెండేళ్ల క్రితం పదోన్నతులు పొందిన వారికి స్థాన చలనం కలిగించింది. గడచిన నాలుగైదు సంవత్సరాలుగా జిల్లాల్లో పనిచేస్తున్న అధికార్లను హైదరాబాద్‌కు, ఇక్కడ పనిచేస్తున్న వారిని జిల్లాలకు బదిలీ చేస్తూ పోస్టింగ్‌లు ఇచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి 71 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. దాదాపు 185 మంది అధికారులు పోస్టింగ్ కోసం వేచి చూస్తుండగా, వీటిలో 71 మందికి అవకాశం కల్పించింది. మిగిలిన వారికి ఒకటి రెండు మూడు రోజుల్లో మరోసారి పోస్టింగ్‌లు ఇచ్చే అవకాశం ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం పదోన్నతులపై బదిలీలు చేసిన 71 మందిలో 7 మందికి అదనపు కమిషనర్లు, 24 మందికి ఉప కమిషనర్లు, 40 మందికి సహాయ కమిషనర్లుగా పోస్టింగ్‌లు ఇచ్చింది. 7గురు అదనపు కమిషనర్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు కమిషనర్లుగా ఎస్ జయమహేశ్వరి, సాయికిషోర్, ఎకనామిక్ ఆడిట్ యూనిట్ అదనపు కమిషనర్‌గా ఎస్‌వి కాశీవిశ్వేశ్వరరావు, ఆడిట్, జీఎస్టీ పాలసీ విభాగం అదనపు కమిషనర్‌గా ఫణీందర్‌రెడ్డి, లీగల్ విభాగం అదనపు కమిషనర్‌గా ద్వారకానాథ్‌రెడ్డి, ఎస్టాబ్లిష్‌మెంట్ అదనపు కమిషనర్‌గా వై సునీతను నియమించింది. కాగా రాష్ట్రంలోని 12 వాణిజ్య పన్నుల శాఖ డివిజన్లకు 12 మంది డిప్యూటీ కమిషనర్లు, ముగ్గురు ఆడిట్ డిప్యూటీ కమిషనర్లు, మిగిలిన వారిని కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేశారు. డివిజన్ల వారీగా నియమకమైన 24 మంది వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్లకు కూడా పోస్టింగ్‌లు కల్పించారు.

వ్యాట్ ట్రిబ్యునల్‌కు ఉప కమిషనర్‌గా శ్రీనివాసులు, మాదాపూర్ డివిజన్ ఉప కమిషనర్‌గా కె గీత, అబిడ్స్ డిప్యూటీ కమిషనర్‌గా జి లావణ్య, మల్కాజిగిరికి శాంతకుమారి, సికింద్రాబాద్‌కు వానవిజగన్నాధం, పంజాగుట్టకు దీపారెడ్డి, వరంగల్‌కు రాజేష్‌కుమార్, సరూర్‌నగర్‌కు పి నయనార్, హైదరాబాద్ రూరల్‌కు రామకృష్ణారావు, చార్మినార్‌కు అమరనాయక్, బేగంపేటకు శోభరాణి, నల్లగొండకు రాధాకృష్ణ, నిజామాబాద్‌కు ఏడుకొండలు, ఆదిలాబాద్‌కు టి శ్రీనివాస్, పంజాగుట్ట ఆడిట్ డిప్యూటీ కమిషనర్‌గా సుధాకర్‌రెడ్డి, సికింద్రాబాద్ ఆడిట్ డిప్యూటీ కమిషనర్‌గా ఆనంద్‌కుమార్, హైదరాబాద్ రూరల్ అసిస్టెంట్ డిప్యూటీ కమిషనర్‌గా శ్రీలీలను నియమించింది.

## 29,30న స్కూళ్లకు సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** ఈనెల 29, 30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్2 పరీక్ష నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే గ్రూప్2 పరీక్షల కోసం కేటాయించిన పాఠశాలలకు 29,30 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు ఆయా జిల్లా అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. 783 గ్రూప్-2 పోస్టులకు 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,30 తేదీల్లో నాలుగు పేపర్లకు పరీక్షలు నిర్వహించనున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**మేడ్చల్ మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా**
ఇం.నం.2-244, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మేడ్చల్, ఇ-మెయిల్: mcmedchal@gmail.com

క్ర.సం.1, నిట్ నం: E1/MCM/2023-24/EOI-3, వివరణ: డిపార్ట్‌మెంటల్ ఇన్‌ఛార్జి ఆఫీసర్ కోరిన విధంగా ప్రామాణిక వీడియోగ్రఫీ మరియు ఫొటోల సేకరణచే మార్గదర్శకాలు మరియు డాక్యుమెంటేషన్ తయారీ ప్రకారం దశాబ్ది ఉత్సవాలు ఏర్పాటు చేయడం. 2) మేడ్చల్ మునిసిపాలిటీలో టెంట్ సామగ్రి సరఫరా మరియు అందవేత. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 08.08.2023 మ.12.30 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 11.08.2023 మ.3.00 గం. అధికారి పేరు, చిరునామా, ఆఫీస్ ఫోన్ నం: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫోన్ నం: 6301912039.
సం/- కమిషనర్, మేడ్చల్ మునిసిపాలిటీ
DIPR.No.5125-PP/CL/Advt/1/2023-24, తేది: 08.08.2023



hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.
**HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ప్రకటన**
(Lr.No.SML006003127241/CLU/TS-iPASS/Plg/HMDA/2023, తేది: 25.07.2023)
HMDA చట్టం 2008 యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (3)చే సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, G.O.Ms.No.287, తేది: 03.04.2008 ప్రకారం అనుమతించబడిన ప్రకటించబడిన HADA మాస్టర్ ప్లాన్‌లో భూమి వినియోగానికి ఈ క్రింది మార్పులు చేయడానికి ప్రతిపాదించడమైనది. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం (మండలం) మంఖాల్ (గ్రామం) వద్ద వున్న సర్వే నంలు 762/P మరియు 763/P లోని స్థలం, విస్తీర్ణం 82,233.12 చ.మీటర్లు రోడ్ ప్రభావిత ప్రాంతంతో, HADA 36 మీటర్ల వెడల్పు రోడ్ 10619.39 చ.మీటర్లు ప్రతిపాదితం క్రింద మరియు 5469.42 చ.మీటర్లు యొక్క విస్తీర్ణంతో 30 మీటర్ల వెడల్పు రోడ్ ప్రాంతం రీఎలైన్ ప్రతిపాదితంగా మరియు HADA మాస్టర్ ప్లాన్‌లో సాధారణ అభివృద్ధి పెంపుదల జోన్ (GDPZ) కొరకు ప్రస్తుతం నిర్దేశింపబడిన 66,144.31 చ.మీటర్లు నెట్ సైట్ ఏరియాను ఉత్పత్తి వినియోగ జోన్‌గా అధికారయుతంగా నిర్దేశించడానికి ఇప్పుడు ప్రతిపాదించబడింది. 'గ్రీన్' కేటగిరీ క్రింద ఆహారధాన్యాల యొక్క సేకరణ నిల్వ మరియు రవాణా సంబంధిత యూనిట్ నెలకొల్పడానికి ప్రతిపాదించడమైనది మరియు HADA మాస్టర్ ప్లాన్ రోడ్ ఉత్తరం వైపు రోడ్ వెడల్పు 24 మీటర్ల నుండి 30 మీటర్లకు పెంచడానికి 36 మీటర్ల వరకు జాయిన్‌కు సర్వే నం. 754 గుండా వెళ్తున్న ప్రతిపాదిత MDP 2031 రోడ్ వెడల్పు 30 మీటర్ల యొక్క ఎలైన్‌మెంట్‌లో సర్వే నం.762లోనికి దాని షిఫ్టింగ్ మరియు సర్వే నం. 763లో ప్రతిపాదిత HADA రోడ్ వెడల్పు 24 మీటర్ల ఒక్క రీఎలైన్‌మెంట్ కొరకు ప్రతిపాదింపబడినది. ఈ ప్రతిపాదనలు 'గ్రీన్' కేటగిరీ క్రింద నెలకొల్పనున్న యూనిట్ కొరకు అధికారయుతంగా నిర్దేశించబడినవి. పైన పేర్కొన్న ప్రతిపాదిత వివరాలు వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉంచడమైనది. వ్యక్తి లేదా సంస్థ నుండైనా సదరు ప్రతిపాదనలకు వచ్చిన అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి. వారు వారి అభ్యంతరాలు/సూచనలను లిఖిత రూపంలో M.C, HADA కు గానీ లేదా హైదరాబాద్, తెలంగాణ సెక్రటేరియట్, MA & UD విభాగం, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీకిగానీ ఈ నోటీస్ ప్రచురింపబడిన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా దాఖలు చేయవలెను.
DIPR No.5136-PP/CL/Advt/1/2023-24 తేది: 08.08.2023 సం/-. చీఫ్ ప్లానింగ్ అధికారి, ప్లానింగ్ HMDA.


# మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీతో
# పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 8, ప్రభాతవార్త:** గత 34 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె,అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేల ఒత్తిడితో ఎట్టకేలకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమించుకున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పేర్కొంది. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ పాలడుగు భాస్కర్, అడ్వైజర్‌లు ఎండి.యుసుఫ్, కె.సూర్యం, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్.యజ్ఞనారాయణ్, కన్వీనర్‌లు చాగంటి వెంకటయనయ, బి.వెంకటరాజం, పి.శివబాబు, ఎస్.దాసు, పి.అరుణ్ కుమార్(ఐఎఫ్‌టియు) వివరాలు వెల్లడించారు. గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మికుల డిమాండ్లలో ఆర్థికేతర డిమాండ్లు, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించడం, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వంటివి సమ్మె విరమించిన వెంటనే పరిష్కరిస్తామని కీలక డిమాండ్లను సిఎంతో మాట్లాడి సానుకూలంగా పరిష్కరిస్తామని, ఆర్థిక మంత్రి హరీశ్ రావు,తాను బాధ్యత తీసుకుంటామని ఇచ్చిన హామీమేరకు జేఏసీ సమ్మెను విరమించుకున్నట్లు ప్రకటించారు.

# దొంగల భయంతో టమాటా తోటకు సిసి కెమెరాలు!

**ముంబయి, ఆగస్టు 8:** మార్కెట్లో ప్రస్తుతం టమాటా ధరలు చూసి జనం హడలిపోతున్నారు. గత రెండు నెలల నుంచి రోజురోజుకు ధర కొండెక్కి కూర్చుంటోంది. జూన్ నెల ప్రారంభంలో కిలో రూ.30 లోపు ఉన్న టమాటా ఆ నెల రెండో వారం నుంచి పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం డబుల్ సెంచరీ దాటేయడంతో టమాటా కొనే ఆలోచనలను సామాన్యులు విరమించుకుంటున్నారు. ధరలకు రెక్కలు రావడంతో దేశంలోని పలు చోట్ల టమాటా దొంగతనం ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో టమాటా ధరలపైనే చర్చలు జరుగుతున్నాయి. టమాటాలతో వెళుతోన్న ట్రక్కులు మిస్సింగ్, పొలాల్లోకి చొరబడి పంటను ఎత్తుకెళ్లడం వంటివి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ రైతు తెలివిగా వ్యవహరించాడు.



తనకు అలాంటి పరిస్థితి రాకుండా టమాటా సాగుచేస్తోన్న పొలంలో ఏకంగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశాడు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాకు చెందిన శరద్ రావత్ అనే రైతు తన పొలంలో టమాటాలను దొంగలు ఎత్తుకెళ్లకుండా రక్షణగా సిసి కెమెరాలతో నిఘా పెట్టాడు. టమాటా ధరలు రికార్డుస్థాయికి చేరడంతో చాలా చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయని, అందుకే సిసి కెమెరాలను ఏర్పాటు చేశానని రావత్ తెలిపారు. ఇందుకోసం రూ.22 వేలు ఖర్చుపెట్టానని పేర్కొన్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో కిలో టమాటా రూ.160గా ఉంది. దేశంలో టమాటాలు చోరీకి గురవుతున్న విషయం తెలిసిందే. కర్ణాటకలోని కోలారు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు టమాటాల లోడుతో వెళుతోన్న ట్రక్ అదృశ్యమైంది. అందులో సుమారు రూ.21 లక్షల విలువైన టమాటాలు ఉన్నాయి. మరో ఘటనలో ఝార్ఖండ్ కూరగాయల మార్కెట్‌లో 40 కిలోల టమాటాలను దొంగిలించారు. ఒక్క టమాటాయే కాదు కూరగాల ధరలన్నీ మండిపోతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుడి వంటింటి బడ్జెట్ రెండింతలు పెరిగిపోయింది. ఇక, కొనేవాళ్లు కరువై ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లోని కూరగాయలు వ్యాపారులు లబోదిబోమంటున్నారు. టమాటా ధర చాలా ఎక్కువగా ఉందని అందుకే వాటికి కొనే సాహసం చేయడం లేదని ఓ వ్యాపారి వాపోయాడు. ఇక నెలరోజుల్లో రిటైల్ ధరలు 33 శాతం మేర పెరిగాయి. ప్రభుత్వం కొంత ఉపశమనం కలిగించినా అవేమీ సామాన్యులకు ఊరట కలిగించడం లేదు. గతవారం తగ్గినట్లే తగ్గిన టమాటా మళ్లీ రూ.200కు చేరింది. ఆగస్టు 1 నాటికి కిలో టమాటా సగటు ధర రూ.120 ఉండగా కేవలం వారం రోజుల్లోనే ఇది రూ.132.5కి చేరడం గమనార్హం.

# ఒక్క మంత్రికి 14 శాఖలు!



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశ రాజధాన్ని బ్యూరోక్రసీపై కేంద్రానికి నియం త్రణ కల్పించే ఢిల్లీ సేవల బిల్లు పార్లమెంటు ఆమోదం పొందిన ఒకరోజు తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మంత్రి వర్గాన్ని మంగళవారం పునర్వ్యవస్థీకరించారు. అనూ హ్యంగా మంత్రివర్గంలో మార్పులు చేయడం చర్చనీయాంశమైంది. సర్వీస్, విజిలెన్స్ శాఖల బాధ్యతలను పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి అతిషికి అప్పగించారు. ఇదివరకు ఢిల్లీ ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ రెండు పోర్ట్‌ఫోలియోలకు నాయకత్వం వహించారు. మంత్రివర్గ మార్పులకు సంబంధించిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు పంపారు. ఢిల్లీ క్యాబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి అయిన అతిషి వద్ద ఇప్పుడు ఏకంగా 14 పోర్ట్‌ఫోలియోలు ఉన్నాయి. ఇందులో కీలకమైన విద్య, విద్యుత్ శాఖలు ఉన్నాయి. అతిషి కల్కాజీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనీలాండరింగ్ కేసుల్లో జైలులో ఉన్న మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ రాజీనామాలు చేయడంతో సౌరభ్ భరద్వాజ్, అతిషి ఈ ఏడాది మార్చిలో మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# గద్దర్ కుటుంబాన్ని ఓదార్చిన పరిటాల సునీత, అందెశ్రీ



గద్దర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పరిటాల సునిత

- సమాధి వద్ద నివాళులర్పించిన కళాకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 8, ప్రభాతవార్త:** గద్దర్ అకస్మిక మరణం నేపథ్యంలో పలువురు ప్రముఖులు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మంత్రి పరిటాల సునీత మంగళవారం గద్దర్ అంత్యక్రియలు జరిగిన మహాబోధి పాఠశాలలోని సమాది వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం భూదేవినగర్‌లోని నివాసానికి వెళ్లి విమలా గద్దర్ కూతురు వెన్నెలకు తన సానుభూతిని తెలిపి ధైర్యంగా ఉండాలని కోరారు. పరిటాల కుటుంబంతో దశాబ్ధాలుగా గద్దర్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. కవి, సినీ గేయ రచయిత అందె శ్రీ విమలా గద్దర్‌ను కలిసి ఓదార్చారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు నుంచి పెద్ద సంఖ్యలో కళాకారులు, ప్రజా సంఘాలకు చెందిన ప్రతినిధులు గద్దర్ సమాధి వద్ద నివాళుర్పించడం జరిగింది. విప్లవ గీతాలను పాడుతూ అమరుడికి జోహార్లు అర్పించారు.

**మూడు రోజులుపాటు సమాధి సందర్శనకు అనుమతి**

గద్దర్ అంత్యక్రియలు జరిగిన మహాబోధి పాఠశాలలోని సమాధి సందర్శనకు పౌరులకు మూడు రోజులు పాటు అనుమతి ఇచ్చారు. అశేష జన సందోహం తరలి వచ్చిన నేపథ్యంలో విప్లవ వీరుడి చివరి చూపు దక్కని వారు వేలాదిగా ఉన్నారు. కళాకారులు, ప్రజా సంఘాలకు చెందిన ప్రతినిధులు కోసం గద్దర్ కుటుంబ సభ్యులు వెసులుబాటు కల్పించారు. సమాధి సందర్శన ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 6 వరకు ఉంటుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 25

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 25 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,059కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,598మంది కోలుకోగా 1543 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,918కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,264కి చేరగా,80,21,599మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,134కి చేరింది.అందులో 68,34,179మంది కోలుకున్నారు.71,946మంది మరణించారు.

# టిస్ ఇసెట్ మొదటి విడతలో 9 వేల సీట్లు భర్తీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** టిఎస్ ఈసెట్ తొలి విడుత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. తొలి విడుతలో ఇంజనీరింగ్,ఫార్మసీ కలిపి మొత్తం 12,911 సీట్లలో 9,680 సీట్లను విద్యార్థులకు కేటాయించారు. అందులో 9,606 ఇంజనీరింగ్ సీట్లు కాగా, 74 ఫార్మసీ సీట్లు ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో 82.11 శాతం సీట్లు భర్తీ కాగా, ఫార్మసీ విభాగంలో 6.10శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఈసెట్-2023లో 20,895 మంది అర్హత సాధించగా, 12,953 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. 12,880 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోగా, ఇంజనీరింగ్ విభాగంలో 9,606 సీట్లు,ఫార్మసీ విభాగంలో 74శాతం సీట్లు పొందారు. ఇంకా 3,231 సీట్లు మిగిలి ఉన్నాయి. కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఈనెల 12వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా కాలేజీలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. లేనిపక్షంలో సీటు రద్దు చేయబడుతోంది. అలాట్‌మెంట్ ఆర్డర్‌లో పేర్కొన్న ఫీజును క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించాలి. అయితే,ట్యూషన్ ఫీజు చెల్లించే విద్యార్థులు... వారి తల్లిదండ్రుల ఖాతా నుంచి చెల్లిస్తే మంచిదని సూచించారు. ఎందుకంటే రీఫండ్ చేసేందుకు సులభంగా ఉంటుందని అధికారులు తెలిపారు.


కార్మిక రాజ్య బీమా సంస్థ, కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
कर्मचारी राज्य बीमा निगम
क.रा.बी.नि E.S.I.C EMPLOYEES' STATE INSURANCE CORPORATION (Ministry of Labour & Employment, Govt of India)
ప్రాంతీయ కార్యాలయం/Regional office 5-9-23, హిల్‌ఫోర్ట్ రోడ్, ఆదర్శనగర్, హైదరాబాద్-500063
5-9-23, Hillfort Road, Adarshnagar, Hyderabad-500063
Phone 040-23232856/57/58/59

**No.52.W/17/20/ARM(C)-RO/2023-PMD** తేది: 07/08/2023
**ఇ-టెండర్లు ఆహ్వానిస్తూ ప్రకటన**
రీజినల్ డైరెక్టర్, ESI కార్పొరేషన్, హైదరాబాద్ వారు, 2023-24 సంవత్సరానికి ఈ దిగువ పేర్కొన్న ARM పనులకు సంబంధిత నిట్ డాక్యుమెంట్‌లో నిర్దేశింపబడిన ప్రకారం తగిన క్లాస్ మరియు కేటగిరీతో అర్హత కలిగిన మరియు జాబితాలో ఉన్న కాంట్రాక్టర్ల నుండి CPP పోర్టల్ ద్వారా ఇ-టెండరింగ్ పద్ధతిన టు-బిడ్ సిస్టమ్‌లో ఆన్‌లైన్ పర్సంటేజ్ రేట్ బిడ్స్ కోరుతున్నారు.

| క్ర. సం. | పని పేరు మరియు ప్రదేశం | బిడ్స్ దాఖలుకు చివరి తేది |
|---|---|---|
| 1 | 2023-24లో హైదరాబాద్, ఆదర్శనగర్ వద్ద ESIC RO & స్టాఫ్ క్వార్టర్స్‌కు సివిల్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765324_1 టెండర్ విలువ: రూ.29,95,071-00 | 19/08/2023 మ॥ 02.00 గం.వద్ద |
| 2 | 2023-24లో హైదరాబాద్, ఆదర్శనగర్ వద్ద ESIC RO & స్టాఫ్ క్వార్టర్స్ వద్ద విద్యుత్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765363_1 టెండర్ విలువ: రూ.29,86,118-00 | 19/08/2023 సా॥ 04.00 గం. వద్ద |
| 3 | 2023-24లో హైదరాబాద్, జీడిమెట్ల వద్ద ESI దయాగ్నోస్టిక్ సెంటర్ & BO యొక్క సివిల్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765376_1 టెండర్ విలువ: రూ.29,52,165-00 | 19/08/2023 సా॥ 05.00 గం. వద్ద |
| 4 | 2023-24లో హైదరాబాద్, జీడిమెట్ల వద్ద ESI దయాగ్నోస్టిక్ సెంటర్ & BO వద్ద విద్యుత్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765387_1 టెండర్ విలువ: రూ.28,96,765-00 | 19/08/2023 సా॥ 05.00 గం. వద్ద |
| 5 | 2023-24లో హైదరాబాద్, రామచంద్రాపురం ESI ఆసుపత్రి వద్ద సివిల్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765404_1 టెండర్ విలువ: రూ.29,98,101-00 | 19/08/2023 సా॥ 05.00 గం. వద్ద |
| 6 | 2023-24లో ఆర్.సి.పురం, ESI ఆసుపత్రి వద్ద విద్యుత్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765418_1 టెండర్ విలువ: రూ.28,89,199-00 | 19/08/2023 సా॥ 05.00 గం. వద్ద |
| 7 | 2023-24లో వరంగల్ వద్ద ESI ఆసుపత్రి సివిల్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765435_1 టెండర్ విలువ: రూ.29,65,272-00 | 19/08/2023 సా॥ 06.00 గం. వద్ద |
| 8 | 2023-24లో వరంగల్ వద్ద ESI ఆసుపత్రి విద్యుత్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765455_1 టెండర్ విలువ: రూ.28,77,446-00 | 19/08/2023 సా॥ 06.00 గం. వద్ద |
| 9 | 2023-24లో సిర్పూర్ కాగజ్‌నగర్ వద్ద ESI ఆసుపత్రి సివిల్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765479_1 టెండర్ విలువ: రూ.27,51,767-00 | 19/08/2023 సా॥ 06.30 గం. వద్ద |
| 10 | 2023-24లో నిజామాబాద్ వద్ద శాఖా కార్యాలయం మరియు ESI దయాగ్నోస్టిక్ సెంటర్ వద్ద సివిల్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765471_1 టెండర్ విలువ: రూ.28,98,601-00 | 19/08/2023 సా॥ 06.00 గం. వద్ద |
| 11 | 2023-24లో నిజామాబాద్ ESI దయాగ్నోస్టిక్ సెంటర్ & ESI ఆసుపత్రి సిర్పూర్ వద్ద విద్యుత్ పనుల యొక్క వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ (ARM) ఇ-టెండర్ ID No.2023_ESIC_765484_1 టెండర్ విలువ: రూ.28,55,150-00 | 19/08/2023 సా॥ 06.45 గం. వద్ద |

బిడ్ ఫారాలు మరియు ఇతర వివరాలు వెబ్‌సైట్ www.esic.nic.in/tenders మరియు https://eprocure.gov.in/eprocure/app నుండి పొందవచ్చును.
సం/- రీజనల్ డైరెక్టర్


# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా

### హాజరైన ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టాలని ,బిసిలకు అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికలల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ,అలాగే బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, తెలంగాణ కన్వీనర్ లాల్ కృష్ణల ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. దీనికి వైఎస్సార్‌సిపి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావులు ముఖ్య అధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు 50శాతం సీట్లు ఇవ్వాలని లేకుంటే బిసిలకు అన్యాయం చేసే పార్టీల భరతం పడతామని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా 75ఏళ్లుగా అన్యాయం చేస్తున్నారన్నారు. బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతానికి పెంచాలని ,త్వరలో జరగబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. మహాధర్నాలో బిసివిద్యార్థి సంఘం తెలంగాణ అధ్యక్షులు జిల్లపల్లి అంజి, ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్, జలపల్లి కిరణ్, పండరినాథ్, వంశీ, మురళి, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, గుజ్జ సత్యం, లాల్‌కృష్ణ తదితరులు

# ఆస్తి హక్కులపై తీర్పులిచ్చే అధికారం హెచ్‌ఆర్‌సికి లేదు

### మానవ హక్కుల సంఘం స్టేటస్‌కో క్వాష్
### హైకోర్టు ఆసక్తికర తీర్పు

**అశ్వారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** స్థిరాస్తుల టైటిల్ లేదా పొజిషన్స్‌ని ధృవీకరిస్తూ తీర్పు ఇచ్చే అధికారం రాష్ట్ర మానవహక్కుల సంఘానికి ఉండదని తెలంగాణా హైకోర్టు ఆసక్తికర తీర్పు చెప్పింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాదే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఇటీవల ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. దీనికి సంబంధించిన నేపథ్యం ఇలా ఉన్నది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట పరిధిలోని సర్వే నెంబర్లు 107/ఎఎ, 107/ఇఇ ల్లో ఈ భూయజమానికీ-కొందరు డెవలపర్స్‌కి మధ్యన వివాదం రేగింది. ఇదికాస్తా మొక్కపాటి శ్రీహరి అండ్అదర్స్ వర్సెస్ హెచ్‌ఆర్‌సి పేరుతో తెలంగాణా మానవహక్కుల సంఘానికి చేరింది. యజమానికి వ్యతిరేకంగా 02.11.2022 తేదీన హెచ్‌ఆర్‌సి నెంబర్: 4858/2022 పై "స్టేటస్‌కో" జారీ అయింది. అవసరమైన పక్షంలో నార్సింగి పోలీస్ ల జోక్యాన్ని కూడా అందులో పొందుపరిచారు. దీంతో ఆ భూయజమాని రాష్ట్ర హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్: 43467/2022 మీద అప్పీల్ వేయగా., 02.12.2022 తేదీన హెచ్‌ఆర్‌సి జారీచేసిన స్టేటస్‌కో ఉత్తర్వు మీద తొలుత కోర్టు "స్టే"ఇచ్చి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తుది తీర్పు 02.08.23న వెలువరించారు. గతంలో జి.మానిక్యమ్మ వర్సెస్ రొద్రి కోఆపరేటివ్‌హౌసింగ్ లిమిటెడ్ వారి కేసులో సుప్రీంకోర్టు ఇలాంటి విషయంలోనే తీర్పు చెప్పింది. దానిలోని సారాంశం ఏమంటే సెక్షన్12ఆఫ్‌ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ ఏక్ట్-1993 అనే విభాగానికి "ఆస్తులకు సంబంధించిన టైటిల్ లేదా పొజిషన్స్" లపై తీర్పు ఇచ్చే అధికారం లేదని అందులో చెప్పారని, ప్రస్తుత తెలంగాణా హైకోర్టు తీర్పులో ఆ కేసుని సైటేషన్‌గా వివరించారు. మానవహక్కుల సంఘాలకు పరిమితమైన అధికారాలు మాత్రమే ఉంటాయని, ఆస్తుల వివాదాల్లో హక్కులను ధృవీకరించే పరిధి వీరిది కాదని, ఆ ఉద్యోగం కేవలం సివిల్‌కోర్టులు మాత్రమే చేయాలని తెలంగాణా హైకోర్టు స్పష్టం చేస్తూ, హ్యూమన్‌రైట్‌కమీషన్ వారు జారీ చేసిన "స్టేటస్‌కో" ఆర్డర్‌ని "క్వాష్" చేశారు.


**CSB Bank** PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 16th August 2023 at 10.30AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 07-08-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | HYDERABAD | MOHD ABDUL GAFOOR | 7325305 | 1 | 156298.4 | 47 |
| 2 | SECUNDERABAD | CHEANA RAM | 4060620 | 1 | 328088.16 | 75 |
| 3 | SECUNDERABAD | GENARAM | 3472748 | 1 | 105559.3 | 31 |
| 4 | SECUNDERABAD | HANUMANLAL SIRVI | 3395020 | 2 | 95991.7 | 30 |
| 5 | SECUNDERABAD | LEELADEVI SIRVI | 3507689 | 1 | 53439.25 | 15 |
| 6 | SECUNDERABAD | MALATHI REDDY G | 3008988 | 1 | 1117564.36 | 255 |
| 7 | SECUNDERABAD | MOHAMMED FEROZ | 7615053 | 1 | 350970.78 | 80 |
| 8 | SECUNDERABAD | MUNNI BAI BAI | 7463015 | 2 | 356047.47 | 82 |
| 9 | SECUNDERABAD | RAGHAVA REDDY G | 3008992 | 1 | 599428.75 | 136 |
| 10 | AS RAO NAGAR | K GAUTAM CHAND | 7290500 | 10 | 256730 | 65 |
| 11 | AS RAO NAGAR | RUPA RAM SIRVI | 7329503 | 6 | 283968.9 | 72 |
| 12 | AS RAO NAGAR | S RAKESH | 4400825 | 1 | 42634.1 | 11 |
| 13 | KUKATPALLY | DUMPA ANASURYA | 3244397 | 1 | 278727.43 | 64 |
| 14 | KUKATPALLY | JEEVARAM KUMAR | 3306766 | 1 | 24110 | 6 |
| 15 | KUKATPALLY | KAPA LAKSHMI NARASIMHA REDDY | 7647629 | 1 | 410778.15 | 111 |
| 16 | KUKATPALLY | LINGALA SURESH KUMAR REDDY | 4466411 | 1 | 117424.05 | 34 |
| 17 | KUKATPALLY | NAJANA SWATHI | 7479738 | 1 | 330891.63 | 84 |
| 18 | KUKATPALLY | NATHURAM CHOUDHARY | 3863449 | 2 | 173297.95 | 50 |
| 19 | KUKATPALLY | PESALA VENKATESWARLU | 7244223 | 1 | 169511.35 | 46 |
| 20 | KUKATPALLY | SURENDER | 3947921 | 1 | 81944.5 | 24 |
| 21 | Uppal | AKIREDDY SATHYAMMA | 7334413 | 1 | 126108.02 | 29 |
| 22 | Uppal | GUDUR HEMALATHA | 7630644 | 4 | 765579.36 | 174 |
| 23 | Uppal | PEDDI GIRISH KUMAR | 7626218 | 1 | 153856.93 | 36 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net
Authorised Officer
CSB Bank
HYDERABAD | 9th August 2023

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే, వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్


# ఇక 'ఎర్రబస్సు' క్షేమమేనా?

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లు ఎట్టకేలకు మొన్న ఆదివారం అసెంబ్లీ ఆమోదం పొందింది. ఈ బిల్లుపై రాష్ట్ర గవర్నర్ సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రెండు రోజులపాటు ఉత్కంఠ నెలకొన్నది. కార్మికులు ఆందోళనలతో రోడ్డెక్కారు. బిల్లుపై రెండుసార్లు గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయడం, రెండుసార్లు ప్రభుత్వం సమాధానాలు ఇచ్చింది. అధికారులతో సమగ్రంగా చర్చించిన తర్వాత గవర్నర్ పచ్చజెండా ఊపడంతో ఉభయసభలు ఆమోదించాయి. అయితే ఈ బిల్లుకు అనుమతిస్తూ గవర్నర్ పదిఅంశాలను ప్రతిపాదించారు. నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రోడ్డు రవాణా సంస్థను బయటపడేసేందుకు ప్రభుత్వంలో కలపడమే ఏకైక మార్గమని ఎంతోకాలంగా డిమాండ్ ఉంది. ప్రభుత్వాధినేతలు కొంతకాలం ఈ డిమాండ్‌ను అంగీకరించకపోయినా చర్చలు, సమీక్షలు, తర్వాత ఎట్టకేలకు ఎన్నికలముందు ఆమోదం ముద్ర వేశారు. అయితే ప్రభుత్వంలో విలీనం చేసినా నష్టాలు తగ్గించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. నష్టాలు పెంచుకుంటూపోతే ఆ భారమంతా తిరిగి తిరిగి ప్రజలపై పడక తప్పదు. ఆర్టీసీకి సుదీర్ఘ చరిత్రఉంది. అనితర సాధ్యంగా ప్రయాణికులకు సేవలు అందిస్తున్నది. లక్షలాది కార్మికుల శ్రమ, ప్రజల ఆదరాభిమానాలు, దూరదృష్టి కలిగిన కొందరు అధికారులు, నేతలు చేపట్టిన చర్యలు మరికొందరి త్యాగనిరతితో అంచెలంచెలుగా ఎదిగిన ఆర్టీసీ నేడునష్టాల ఊబిలో ఎందుకు కొట్టుమిట్టాడుతున్నదో ఆలోచించాలి. రవాణా రంగంలోనే అద్వితీయ ప్రతిభను, అసమానసేవా నిరతిని కనబరిచి గిన్నీస్‌బుక్‌లో రికార్డు సాధించిన మన ఆర్టీసీ రాజకీయ గ్రహణాలతో నష్టాల ఊబిలో దిగబడిపోయిందనే వాదనలను కొట్టివేయలేం. స్వార్థం, స్వలాభాపేక్ష వీటన్నింటిని మించి కొందరు నాయకులు తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఆర్టీసీ పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అధికారంలోకి రాగానే ఒక నిర్దిష్ట విధానం అంటూ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అధికంగా ఆర్టీసీకి గడ్డుపరిస్థితులు దాపురించాయి. అప్పుల భారంతోపాటు పెరిగిపోతున్న వడ్డీలు, సిబ్బంది నెలవారీ జీతాలు చెల్లించలేని పరిస్థితులకు చేరుకున్నది. ఆర్టీసీ పరిస్థితి ఇలావుంటే మన రాష్ట్రంలోనే రోడ్లపై తిరుగుతున్న ప్రైవేట్‌బస్సుల పరిస్థితి మూడు పర్మిట్‌లు, ఆరు ట్రిప్పులుగా విరాజిల్లుతున్నది. 1936లో నిజాం రైల్వేలో రోడ్డురవాణా ఒక శాఖగా ఉండేది. 1950లో నిజాం రైల్వే భారత్ రైల్వేలో విలీనం కావడంతో 1951 అక్టోబరు 31 తేదీన ఏజెన్సీ పద్ధతిలో రోడ్డురవాణా ప్రత్యేకశాఖ ఏర్పడింది. 1958 జనవరి 11న పదహారు డిపోలు, 609 బస్సులు, ఐదువేల ఎనభైఒక్క కార్మికులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు రవాణా సంస్థ అవతరించింది. అప్పటి నుంచి ప్రజాభిమానం చూరగొంటూ అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోజూ నలభైఐదు లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే స్థాయికి ఎదిగింది. అతిపెద్ద రవాణా సంస్థగా ప్రపంచంలోనే అగ్రస్థానం సంపాదించింది. ప్రతి ష్టాకరమైన అలాంటి సంస్థను నష్టాలఊబిలో నెట్టేందుకు కొందరు ఒక వ్యూహం ప్రకారం ప్రయత్నాలు చేశారనే ఆరోపణలను కొట్టివేయలేం. 2001లో ఇరవై నాలుగు రోజులపాటు కార్మికులు ఆర్టీసీని కాపాడుకునేందుకు ఏకంగా సమ్మెకే దిగారు. ప్రధానంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆందోళన చేపట్టడమే కాదు ఆర్టీసీ బస్సులపై ప్రతాపం చూపేవారు. ఈ నిరసనలతో ఆర్టీసీకి అప్పట్లో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. అన్నింటికంటే మించి మరికొందరు నాయకులు ప్రైవేట్ బస్సులను వారి బంధుమిత్రుల పేరుతోనూ, బినామీ పేర్లతోనూ పర్మిట్ల తోనే కాదు అసలు పర్మిట్లు లేకుండా నడుపుకోవడం ప్రారంభ మయింది. తెలుగుదేశం ప్రభుత్వకాలంలో అనంతపురం జిల్లాలో ఒకసారి ఆర్టీఐ అధికారులు అక్రమ వాహనాలను కట్టుదిట్టం చేయడంతో ఆర్టీసీకి రోజుకు పదిలక్షల రూపాయల ఆదాయం పెరిగింది. కానీ ఆనాడు అలాంటి అధికారులను ప్రశంసించాల్సింది పోయి మందలించారు. వారి ప్రైవేట్ మక్కువకు ఇదొక మచ్చుతునక. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేట్ వాహనాల వల్ల యేటా వెయ్యి కోట్ల కుపైగా ఆర్టీసీ ఆదాయం కోల్పోతున్నదని అంచనా వేశారు. దీనికితోడు ఇష్టానుసారంగా ఇస్తున్న రాయితీలు సంస్థను కోలుకోనివ్వడం లేదు. ఇక రాజకీయ సభలకు, సమావేశాలకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్న రాజకీయ పార్టీలు చెల్లించాల్సిన బాకీలుకోట్లల్లో పేరుకుపోయి ఉన్నాయి. వీటన్నింటి కంటే మించి లాభాపేక్షకు అతీతంగా మారుమూల గ్రామాలకు బస్సులు నడుపుతున్న సర్వీసులే సంస్థకు గుదిబండగా మారాయి. ఇన్నిసేవలుతీసుకుంటూ ప్రైవేట్ కంటే ఆర్టీసీ దగ్గర రెట్టింపు పన్నులు వసూలు చేస్తున్నారు. భారత రైల్వేలకు, ప్రైవేట్‌రంగంలో నడుస్తున్న విమానాలకు కూడా రాయితీలతో ఇంధనాన్ని సరఫరా చేస్తున్న ప్రభుత్వం ఆర్టీసీ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందనేది కార్మిక వాదనలు పట్టించుకునేవారే లేకుండాపోయారు. మరొకపక్క ఆటోలు, జీపులు, సెవెన్ సీటర్లు వాహనాలువిచ్చలవిడిగా రోడ్లపైకి వచ్చాయి. లక్షల సంఖ్యలోకి ఆ వాహనాలు చేరుకోవడంతో ఛార్జీలు తక్కువ కావడంతో ప్రజలు వాటినేఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్టీసీ ఆక్యూపెన్సీరేటు తగ్గిపోతున్నది. ఇలాంటి సమస్యలెన్నో ఆర్టీసీని నష్టాలఊబిలోకి నెడుతున్నాయి. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనంచేయడం హర్షించదగ్గ పరిణామమే అయినా ఈ నష్టాల ఊబి నుంచి గట్టెక్కించకపోతే అది ప్రజల నెత్తిన మరింత భారం పడకతప్పదు.



మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.

సోక్రటీస్



మనిషి విలువ అతని మాటలనుబట్టి, చేతలను బట్టికాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.

అరవింద ఘోష్

## ప్రజావాక్కు



### పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలి

హర్యానాలోని నూహ్ జిల్లాలో అర్థరాత్రి చెలరేగిన మతోన్మాద చర్యలు దిగ్భ్రాంతికలిగిస్తున్నాయి. ఈకలహాలలో అయిదుగురు అమాయకులు మరణించడం బాధాకరం. విచిత్రం ఏమిటంటే ఈ శోభాయాత్ర ప్రతి యేటా జరిగేదే కానీ ఎప్పుడూ అసలు మత కలహాలకు దారి తీయలేదు. ఈ యేడాది కొందరు విద్వేషకారులు అక్కడ పనిగట్టుకుని మతబీజాలు నాటే పని ప్రయత్న పూర్వకంగా జరిగింది అన్న సమాచారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. మనసెక్యులర్ దేశంలో అన్ని కులాలు, మతాల వారు సామరస్య ధోరణిలో హాయిగా కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలోకొందరు చేపడుతున్న ఇటువంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై కేంద్రప్రభుత్వం ఉక్కు పాదంతో అణచివేయాలి. ఇంతకుముందు అదేరాష్ట్రంలో జైపూర్ నుంచి ముంబై వెళ్తున్న రైలులో ఒక రైల్వే భద్రతా జవాను నడుస్తున్న రైలులోనే తనపై అధికారాన్ని కాల్చి చంపిన సంఘటన కూడా ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కల్తీని నియంత్రించాలి

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్ లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనంవృధా తప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. రాజధాని విశాఖఅంటారు. అమరావతిలో ఎటు వంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాలకుల్లారా పాలన చేయండి!

పాలకుల్లారా పాలన చేయండి అని పాలకులకు రావులపాటి సీతారాం రావు గారు గుర్తుచేయడం పాలకులకు సిగ్గుచేటు. ఈ రోజుల్లో ప్రభుత్వాలపాలన చూసిఅనుభవిస్తుంటే నిజంగా ప్రజలందరు జుట్టుపీక్కొని మానసికక్షోభ అనుభవిస్తున్నారు. ప్రజాస్వామ్య పాలన ఎక్కడ? కుల, మత విద్వేషాలతో ప్రజలను విడగొట్టి ప్రజలకు నరకంచూపిస్తున్నారు. అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారు. అందరం భారతీయులమే అనే భావం కొంత మందిలోలోపించి ఒకరిపై ఒకరు అత్యంత హింసతో ప్రవర్తిస్తున్నారు. భగవంతుడు అందరికి ఒక్కడే కానీ ఆకారాలు, జీవన ఆధ్యాత్మిక విధానం వేరు. పంచదార ఒక్కటే వివిధ తీపి పదార్థాల్లో ఉన్నట్లు భగవంతుడు కూడా అందరిలో ఒక్కడే. ఎన్నికలు గెలిచి తిరిగి ఐదు సంవత్సరాలు అధికారం అనుభవించి ఎన్నుకున్న ప్రజలపై అధికారం చెలాయించి కోట్ల డబ్బును సంపాదించడానికి అన్నిపార్టీల రాజకీయ నాయకులు తహతహలాడుతున్నారు. ప్రజలసమస్యలు ఎప్పుడూ పట్టించుకోరు. కానీ ఓట్ల కోసం ఏదో ప్రజలపై ప్రేమ ఉన్నట్లు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారు. పాలకుల్లారా ప్రజల పాలన చేయండి. సమాజాన్ని దేశాన్ని అల్లకల్లోలం చేయకండి.

-డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, నల్గొండ జిల్లా

### భయపెట్టిస్తున్న రుతుపవనాలు

వాన రాకడ ప్రాణం పోకడ తెలియదంటారు. నిజం సాంకేతిక విజ్ఞానం ఇంత అభివృద్ధి అయినప్పటికీ వర్షాల ఆగమనాన్ని అంచనా వేయడం లేదు. రుతువుల్లో కురవాల్సిన వర్షాలు కురవడం లేదు. కారణం కాలుష్యం పర్యావరణం ప్రకృతి వనంలో విధ్వంసం అనిపర్యావరణ శాస్త్రవేత్తలంటున్నారు. ఖరీఫ్‌సాగు రైతులకు కలిసి రావడం లేదు. యేటా ఇదేతరహా పరిస్థితులు రైతులకు ఎదురవుతున్నాయి. పండిన పంటకు గిట్టుబాటు ధర రాక నిరాశకుగురవుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. వారికి చేయూతను, భరోసాను అందించాలి.

-సయ్యద్‌షఫీ, హనుమకొండ

### నకిలీ వైద్యుల ఆట కట్టించాలి

వైద్యులు అందరూ కేంద్రప్రభుత్వం పరిధిలోఉన్న జాతీయ వైద్యకమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారిపేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదుతేదీ, వైద్యవిద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీచేయడం హర్షణీయం.

- డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

# నిర్వీర్యమవుతున్న ఆదివాసుల హక్కులు!

కర్బన ఉద్గారాలను తగ్గింపు 2070 నాటికి సున్నా శాతానికి చేర్చాలనే లక్ష్యానికి దోహదపడుతుందని, దేశ భద్రతకోసం పనిచేస్తున్న సైనికులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అడవి అడ్డుగా ఉన్నదని అడవిని విధ్వంసం చేసే సవరణలు తీసుకురావ డం భారత రాజ్యాంగం ఆదివాసులకుప్రసాదించిన ప్రత్యేక హక్కులు రక్షణవ్యవస్థను తొలగించడమే. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ ఇంకను పలు ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఆదివాసి బిడ్డను దేశ అత్యున్నత పదవి అలంకరించేలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదివాసి బిడ్డలభద్రతకు వారి ఆచార వ్యవహారాలకు సాంప్రదాయాలకు ముఖ్యంగా వారి అస్తిత్వానికి భరోసా కల్పించే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనాఉంది.



తండ సదానందం

దేశ మూలవాసులైన అడవి బిడ్డలు కొండ కోనల్లో అడవుల మధ్య బతుకుతూ ప్రకృతితో సహజీవనం చేస్తున్న కల్మషంలేని అమాయకపు జీవులు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎందరో పాలకులు మారిన ఆదివాసుల బతుకులు మారడం లేదు. కష్టమైన, నష్టమైన అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. తరతరాలుగా అడవి బిడ్డలు మోసపోతూనే ఉన్నారు. వలస పాలనకు ముందు అడవిపై పూర్తి హక్కులు అనుభవించినను వలస పాలనలో, వలస పాలన తర్వాత ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకున్న పాలితులు క్రమక్రమంగా వారిని అడవి నుండి దూరం చేయడానికి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తూ, మరోవైపు వారికి ప్రత్యేక హక్కులు కల్పిస్తున్నామని చట్టాలు చేస్తున్నామని నమ్మబలుకుతూ వారి అస్తిత్వానికి ఎసరు పెట్టేచర్యలు శరవేగంగా అమలు చేస్తూ ఉండటం, వారికి ఉపయోగపడే చట్టాలను అమలు చేయకపోవడం, వారి సంక్షేమ అభివృద్ధికి చేయవలసి ఉండగా అంతగా చేయకపోవడం వల్ల ఆదివాసీలు నివసిస్తున్న పల్లెలు అభివృద్ధికి నోచుకోక వారికి కనీస అవసరాలు కూడా సమకూర్చకపోవడంతో అర్థాకలితో అక్షరరూపం తెలియకుండా అరకొర వసతులతో అడవితల్లిని నమ్ముకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ప్రగతికి అత్యంత కీలకమైన విద్యను సక్రమంగా అందించడం లేదు. ఇప్పటికీ ఆదివాసీ గ్రామాలలో రవాణా సౌకర్యం, కనీస వైద్య సౌకర్యాలు మృగ్యమయ్యాయి. అనారోగ్యం పాలైనప్పుడు అత్యవసరంగా హాస్పిటల్‌కి వెళ్లవలసి వచ్చినప్పుడు వాగులు, వంకలు ఈదుకుంటూ ఆధునిక కాలంలో కూడా కావడి ద్వారా మోసుకుంటూ వెళ్లాల్సిరావడం విచారకరం. ఈ పరిస్థితిని బట్టిపాలకులకు వారు అభివృద్ధిపట్ల ఎంత శ్రద్ధాశక్తులు ఉన్నాయో అవగతమవుతుంది. బతుకుపోరాటంలో ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నారు. ఆదివాసులు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కలకలాడుతున్నాయి. పాలకులకు అటవీ సంపదపై ఉన్న మమకారం ఆదివాసులపై లేదు. చాలా దేశాలలో ఆదివాసులకు తగిన గుర్తింపు, రక్షణ లభించడం లేదు. వారి హక్కులకు సంబంధించిన కనీసపు చట్టాలు కూడాలేవు. ఒకవేళ అవి ఉన్నను పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల జీవనం పట్ల వారి హక్కుల పట్ల రక్షణ పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఒక ప్రత్యేకమైన రోజు అంటూ ఉండాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఐక్యరాజ్యసమితి 1994 నుండి అమల్లోకి తీసుకువచ్చింది. భారతదేశానికి రమారమి రెండువందల సంవత్సరాలకుపైగా బ్రిటిష్‌వారు పరిపాలించారు. వలస పాలనలో అటవీ సంపదను దోచుకెళ్లడానికి కొన్ని చట్టాలు తయారు చేశారు. మొదటగా 1865లోనే అడవులపై చట్టం తీసుకురావడంతో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఏర్పడింది. అటు తరువాత కొన్ని కఠిన నిబంధనలు చేర్చి 1878లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దీంతో ప్రభుత్వానికి అడవులపై హక్కులు దాఖలుపరిచారు. కానీ అడవులలో నివసించే గిరిజనుల జీవనం వారి హక్కుల గురించి ప్రస్తావించలేదు. అటవీ ఉప ఉత్పత్తులపై హక్కులను గుర్తించలేదు. కానీ కలప సేకరణపై ప్రభుత్వాలకు మాత్రం ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. 1865 చట్టంతో అటవీ భూములన్ని ప్రభుత్వ స్వాధీనం అయితే 1927 చట్టంలో అడవిలో ఉత్పత్తి అయ్యే కలప ఇతర ఉత్పత్తులన్నీ వలసపాలకుల ప్రభుత్వ ఆధీనంలోకి చేర్చబడ్డాయి. 1880 జనాభా లెక్కల ప్రకారం ఏడు కోట్ల గిరిజనుల జనాభా ఉందని అంచనా వేయబడింది. బ్రిటిష్ పాలకులు ఆదివాసీ జీవన విధానానికి, వారికి లభించవలసిన న్యాయపరమైన హక్కులకు ప్రమాదం కల్పించిన రోజుల్లో ఉభయ గోదావరి లోయ ప్రాంతఅడవుల్లో అల్లూరి సీతారామరాజు, ఆదిలాబాద్ అడవుల్లో కొమరం భీమ్ వలస పాలకులకు వ్యతిరేకంగా జల్, జంగిల్ జమీన్ హమారా అంటూ పోరాటాలు, వందలాది తిరుగుబాట్లు ఉద్యమాలు లేవదీశారు. ఈ అటవీ రక్షణ ఉద్యమాలు స్వాతంత్ర్య ఉద్యమానికి కూడా ఉపయోగపడ్డాయి. ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దేశవిభజన వల్ల ఐక్యతకు భంగం కలుగుతుందని ఆదివాసుల హక్కులకు అడవిపై ప్రత్యేక హక్కులు కల్పిస్తామని ఆనాటి జాతీయ నాయకులు తీన్‌మూర్తిభవన్‌లో చర్చలు జరిపి నచ్చచెప్పి ప్రత్యేక రక్షణ చర్యల కోసం ఐదవ, ఆరవ షెడ్యూల్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అదేవిధంగా కేవలం విద్యాఉపాధి అంశాల్లో రిజర్వేషన్లు ప్రకటించడమే కాకుండా అటవీ ప్రాంతాల్లో ఆదివాసుల స్వాధీనంలోఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ చట్టాలలో కూడా రక్షణకల్పించారు. ఆదివాసులకు న్యాయం జరగాలంటే ఆదివాసి ప్రాంతాల్లో పరిపాలన వారికే ఉండాలని రిజర్వేషన్లు కల్పించి చట్టసభలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆ క్రమంలోనే భూ బదలాయింపు నిషేధ చట్టం 1/70, వడ్డీ నియంత్రణ చట్టం, గ్రామసభ, గ్రామ పంచాయతీలకు విశేష అధికారాన్ని కల్పించే 1996 పిసా చట్టం, ఆదివాసి ప్రాంతాలలో ఏర్పడిన ఉద్యోగాలను వందశాతం వారికే కేటాయించే విధంగా జీవో నెంబర్ 3ని తీసుకురావడం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 తేవడం జరిగింది. కానీ మనదేశంలో చట్టాలు చేసినంత హడావుడి వాటి అమలులో ఉండదు. ఇప్పుడు ఈ చట్టాలు ఏవి కూడా సక్రమంగా అమలు కావడం లేదు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వీటిని నిర్వీర్యపరచడం జరుగుతుంది. ప్రస్తుతం జీవో నెంబర్ మూడును సుప్రీంకోర్టు కొట్టివేసింది. దానిని పునరుద్ధరించుటకు దాని అవసరాన్ని గుర్తింపచేయడానికి బలంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించుటకు ప్రభుత్వాల చర్యలు శూన్యం. పోగా తరతరాలుగా వందల సంవత్సరాలుగా తమ పూర్వీకుల నుండివస్తున్న వారసత్వంగా పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులను, అడవి రక్షిస్తూ వస్తున్న ఆదివాసుల నుండి పోడు భూములు లాక్కోవడం, పంట పొలాలను పాడు చేయడం అక్రమంగా కేసులతో జైలులో వేయడం నిత్యకృత్యమయ్యాయి. పోడు భూములకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని శాశ్వతంగా భూహక్కులు కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన పాలకులు నామమాత్రమైన చర్యలతో అసంపూర్తిగా అస్తవ్యస్తంగా పోడు పట్టాల పంపిణీ జరిగిన విధానం తెలిసిందే. ఇది ఇలా ఉండగా ఇటీవల నూతనంగా అటవీ సంరక్షణ చట్టం 1980 సవరణ బిల్లు ఈయేడాది మార్చిలో లోక్‌సభలో ప్రవేశపెట్టడంతో వివాదాస్పదంగా మారింది. ఈ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు పర్యావరణ మంత్రిత్వశాఖ పరిధిలోని పార్లమెంటు స్థాయి సంఘానికి అందించాల్సిఉండగా బిజెపి ఎంపి రాజేంద్రఅగర్వాల్ నాయకత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అప్పగించింది. ముసాయిదా బిల్లుపై పర్యావరణవేత్తలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు తమ తీవ్ర అభ్యంతరాలను, విజ్ఞాపనలను వేలాదిగా పంపినా జెపిసి వాటిని పరిశీలనలోకి తీసుకోకుండా పడవేసింది. కార్పొరేట్లకు, ప్రైవేట్ కంపెనీలకు అడవి తల్లిని అప్పగించేందుకు వీలు లేకుండా అడ్డుపడుతున్న గత చట్టాల నిబంధనలను నీరుగార్చి సవరణలు తీసుకువచ్చింది. గత నిబంధనల ప్రకారం అటవీ భూసేకరణకు గ్రామసభ అనుమతి తప్పనిసరి. ఇప్పుడు దానిని తొలగించారు. అటవీ భూముల బదలాయింపు జరగాల్సివచ్చినప్పుడు ముందుగానే అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అడవి బిడ్డలకు దక్కవలసిన ప్రయోజనాలను స్థానిక కలెక్టర్లు సమకూర్చాలి. నూతనంగా తెచ్చిన ఈ సవరణ చట్టంలో ఈనిబంధనలను తొలగించారు. కర్బన ఉద్గారాలను తగ్గింపు 2070 నాటికి సున్నా శాతానికి చేర్చాలనే లక్ష్యానికి దోహదపడుతుందని, దేశ భద్రతకోసం పనిచేస్తున్న సైనికులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అడవి అడ్డుగా ఉన్నదని అడవిని విధ్వంసంచేసే సవరణలు తీసుకురావడం భారత రాజ్యాంగం ఆదివాసులకుప్రసాదించిన ప్రత్యేక హక్కులు రక్షణవ్యవస్థను తొలగించడమే. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ ఇంకను పలు ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఆదివాసి బిడ్డను దేశ అత్యున్నత పదవి అలంకరించేలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదివాసి బిడ్డలభద్రతకు వారి ఆచార వ్యవహారాలకు సాంప్రదాయాలకు ముఖ్యంగా వారి అస్తిత్వానికి భరోసా కల్పించే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనాఉంది.●



# ప్రజలకు న్యాయస్థానాలే ఆశాదీపాలు..

ఐ.పి.రావు


దాదాపు 1920 వరకూ దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ ఒకతాటిపై నడిచిన భారతీయులు, తరువాత తలెత్తిన రాజకీయ నాయకుల మధ్య ఆలోచనా ధోరణులు, ప్రత్యేక మతాధారిత నియోజకవర్గాలు, పార్టీలు, అగ్గికి ఆజ్యం పోసినట్టు బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' విధానాలు కూడా దేశ విభజనకు దారి తీసింది. అప్పటి నుంచి నేటి వరకు అనేక రూపాల్లో అనేక రకమైన హింసాత్మక సంఘటనలు దేశంలో చోటు చేసుకోవడం జరుగుతుంది. అనేకమంది ప్రాణాలు కోల్పోవడం అదే సందర్భంలో అనేకకోట్ల రూపాయల ఆస్తి బుగ్గిపాలు అవడం జరుగుతుంది. దీనికి పరాకాష్ఠగా దేశ విభజన సందర్భంగా దేశంలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు దేశ చరిత్రలో నల్లటి మచ్చలుగా నేటికీ ముమ్మందు కదలాడుతూ ఉన్నాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న అత్యధిక హింసాత్మక ఘటనలు మతపరమైనవే. 1960లో గుజరాత్ అల్లర్లు, 1984లో సిక్కు అల్లర్లు, 2002లో దేశాన్ని కుదిపేసిన 'గోద్రా' అల్లర్లు, ఇక ఇటీవల యావత్ దేశాన్ని ఆ మాటకొస్తే ప్రపంచ దేశాలు చర్చిస్తున్న అవమానకరమైన 'మణిపూర్ హింసాత్మక సంఘటనలు' మతపరమైనవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, సెక్యులర్ దేశంగా పరిగణిస్తున్న మన దేశంలో ఇటీవల కాలంలో మతపరమైన హింసాత్మక సంఘటనలు తరచూ దేశవ్యాప్తంగా సంభవిస్తున్న వేళ దేశం అంతటా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో శాంతిభద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, హింసలు చెలరేగుతున్న రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రప్రభుత్వాలు కూడా ప్రజల మధ్య శాంతిభద్రతలు కాపాడవలసింది పోయి ఉదాసీనతతో వ్యవహరించి, హింసలను ప్రోత్సహించేటట్లు చేయడం అత్యంత బాధాకరమైన విషయం. అంతేకాదు రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన ప్రభుత్వ పాలకులు ఒకవర్గ ప్రజానీకానికి కొమ్ముకాయడం క్షమించరాని నేరం. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి మణిపూర్ ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అందుచేతనే సుప్రీంకోర్టు కూడా తీవ్రంగా పరిగణిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 2014 నుంచి నేటివరకూ కేంద్రంలోఉన్న ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఈకమ్యూనల్ అల్లర్లు ఎక్కువగా చోటు చేసుకోవడం జరుగుతుంది. 2016 నుంచి 2020 మధ్యకాలంలో దేశంలో నమోదు అయిన మతపరమైన అల్లర్లు 2400 అని సమాచారం. యన్.సి.ఆర్.బి నివేదికలు ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నమోదు అయిన కమ్యూనల్ అల్లర్లు 2017లో 723, 2018లో 512, 2019లో 438, 2020లో 857, 2021లో 378 ఈ విధం గా అధికారికంగా గణాంకాలు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్‌హోం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ కూడా వెల్లడించారు. ఇక అనధికార హింసలు, దాడులు, దోపిడీలు మనం ఊహించవచ్చు. ముఖ్యంగా దేశంలో అధికారంలో ఉన్న పాలకులు ఒక మతంవైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో మైనారిటీలు, గిరిజనులు, బడుగు బలహీనవర్గాల ప్రజలపై అధికారపక్షం అండదండలతో కొందరు రెచ్చిపోయి, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరుతున్నాయి అని అనేక మంది మేధావులు, విశ్లేషణ కర్తల అభిప్రాయం. అదే సమయంలో యన్.ఆర్.సి., సి.ఎ.ఎ అనే పేరుతో కొంత మంది ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో ఇటీవలకాలంలో మతపరమైన, కుల, ప్రాంతీయ భాషా లింగ వివక్షతల ఆధారంగా అనేక చోట్ల అలజడులు జరుగుతున్నాయి. ఇకనైనా దేశప్రజల్లో ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజ్యాంగప్రకారం పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. ప్రతిపక్ష పార్టీ నాయకుల సూచనలు సలహాలు తీసుకోవాలి. పీస్‌కమిటీలు, శాంతి చర్చలు జరుపుట ద్వారా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలి. ప్రజలచేతఎన్నుకోబడిన పాలకులు ప్రజలకు రక్షణ, భద్రత కల్పించాలి. సమస్యలు శాంతియుతంగా పరిష్కారంచేయాలి. రక్షణ వ్యవస్థ, న్యాయవ్యవస్థ రాజ్యాంగంప్రకారం సమన్యాయం అందించాలి. అంతేకాని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అధికారాన్ని ఆసరాగా చేసుకుని, రాజ్యాంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను తమ ఆధీనంలో ఉంచుకుని, వారికి అనుకూలంగా పాలన చేయరాదు. అలా వ్యవహరించడం వల్లనే ప్రస్తుతం మణిపూర్ ఘటనలు పాలకుల స్థాయి దాటి న్యాయంకోసం సుప్రీంకోర్టుకు చేరింది. ప్రభుత్వాల పనితీరు, డొల్లతనం బయటపడింది. ఇకనైనా దేశ, రాష్ట్ర పాలకులు రాజ్యాంగంప్రకారంపరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. లేనట్లయితే న్యాయస్థానాలే దేశ ప్రజలకు ఆశాదీపంగా, ప్రజల హక్కులను కాపాడేదారిదీపాలుగా వెలుగొందుతాయి. ●



# కింది వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు ఎండమావేనా?

డాక్టర్ తిరుణాహరి శేషు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర భారత్‌లో సామ్యవాదరీతి సమాజ స్థాపన జరగాలని నిర్ణయించుకున్నా సామాజిక న్యాయం అనేది ఒక నినాదంగా రాజకీయ పార్టీల అవసరార్థం వాడుకునే ఒక అంశంగానే మిగిలిపోయింది. కానీ అది ఒక ఆచరణాత్మక విధానంగా మారకపోవడానికి దేశాన్ని పరిపాలించిన పార్టీలు నాయకులే బాధ్యత వహించాలి. కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ అవకాశాలలో ఇతర వెనుకబడిన తరగతులకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే మండల్ కమిషన్ రిపోర్టు అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో 56 శాతంగా ఉన్న ఇతర వెనుకబడిన తరగతులకు సామాజిక న్యాయఫలాలు దక్కటానికి బీజం పడిందనే చెప్పాలి. అప్పటికే వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న బిసిరిజర్వేషన్లకు తోడు కేంద్ర విద్యా ఉద్యోగాలలో కూడా ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల అమలులోకి రావడంతో ఇక దేశవ్యాప్తంగా ఉన్న మెజార్టీ ప్రజలకి సామాజిక న్యాయం దక్కుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. 1955లో ఏర్పాటు అయిన మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ అయిన కాక కలేల్కర్ కమిషన్ సిఫారసులని 1978లో ఏర్పాటైన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ అయిన బిందేశ్వర ప్రసాద్ మండల్ కమిషన్ సిఫారసులని ఈ దేశ ప్రభుత్వాలు సరిగా అమలు చేయకపోవడం వలన దశాబ్దాలుగా ఇతర వెనుకబడిన తరగతుల జీవితాలలో వెలుగులు నిండలేదనేది వాస్తవం. కాక కలేల్కర్ కమిషన్ రిపోర్టుపైన అప్పటి నెహ్రూ ప్రభుత్వంలో ఏకాభిప్రాయం రాకపోవడం వలన తన రిపోర్టుపైనే కాకా కలేల్కర అసంతృప్తి వ్యక్తం చేయడం మండల్ తన కమిషన్ రిపోర్టుని ప్రభుత్వానికి అందచేసిన దరిమిలా అనేక వివాదాలు కోర్టు కేసుల వలన ఒక దశాబ్దం తర్వాత మండల్ కమిషన్ అమలులోకి రావడం అంటే ఒక విధంగా ప్రభుత్వాలకు ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం గానే భావించాలి. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు 1993 నుండి ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వ విద్యాఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లు లభిస్తే ఈ రెండు దశాబ్దాల కాలంలో రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ అవకాశాల్లో పూర్తిగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైనాయి. ఓబిసిలు 11 శాతానికి మించి రిజర్వేషన్లు పొందలేకపోయినారని అనేక గణాంకాలు సర్వేలు రుజువు చేసున్నాయి. ఓబిసిలకు ఇచ్చిన రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయలేకపోవడమే కాదు రిజర్వేషన్ పంపిణీలో కూడా అసమానతలు ఉన్నాయని జస్టిస్ రోహిణి తన నివేదికని ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి అందచేసింది. ఓబిసి రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ ఓబిసి కులాల ఉప వర్గీకరణ ఒకే విధమైన ఉపకులాలను గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం జస్టిస్ రోహిణి నేతృత్వంలో 2017లో ఓబిసిల వర్గీకరణ కమిటీని నియమించింది. జస్టిస్ రోహిణి కమిటీ రిపోర్టు ప్రకారంగా 2600 ఓబిసి కులాలలో 97 శాతం ఉద్యోగాలు కేవలం 25 శాతం కులాలు అందిపుచ్చుకున్నాయి. అలాగే 10 కులాలు 25 శాతం అవకాశాలను దక్కించుకున్నాయి. 983 కులాలకు అంటే 37 శాతం ఓబిసి కులాలకు విద్యా ఉద్యోగ అవకాశాలలో అసలు ప్రాతినిధ్యమే దక్కలేదు. అంతేకాకుండా మరొక 984 కులాలకు 2.68 శాతం అవకాశాలు మాత్రమే దక్కాయి. ఓబిసిలకు ఇచ్చిన27శాతం రిజర్వేషన్లు ఇంత అసమానంగాపంపిణీ కావడం వలన మెజార్టీ ఓబిసికులాలు రిజర్వేషన్ల ఫలాలు పొందలేకపోయినాయనే వాస్తవాన్ని రిపోర్టు బట్టబయలు చేస్తుంది. ఓబిసిల వర్గీకరణ జరిగి గుర్తింపులేని కింది కులాలకు కూడా రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడు సామాజిక న్యాయం వైపుకి అడుగులు పడతాయి. అలాగే ఓబిసిల దీర్ఘకాలిక డిమాండ్లు అయిన బిసిల కులగణన ఓబిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ల కల్పనతో కొంత మేరకు ఓబిసిల సాధికారతను సాధించవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దేశంలోసగం జనాభాకి మించి ఉన్న వెనుకబడిన తరగతులప్రయోజనాలు కాపాడకుండా పాలకులు ఆశిస్తున్న నవభారత నిర్మాణం కానీ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎలా ఎదగగలుగుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత స్వాతంత్ర్య ప్రకటన రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భం మండల కమిషన్ రిపోర్టు అమలులోకి రావడం దేశ చరిత్రలో చోటు చేసుకున్న గొప్ప సంఘటనలు అని కెసి యాదవ్ తన ఇండియా ఆన్ ఈక్వల్ సిటిజన్స్ అనే పుస్తకంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఒక దశాబ్దానికిపైగా మండల్ కమిషన్ రిపోర్టుని అమలులోకి రాకుండా తొక్కిపెట్టిన విధంగానే జస్టిస్ రోహిణి కమిటీ రిపోర్ట్‌ని కూడా తొక్కిపెట్టకుండా కింది వర్గాలకు కూడా రిజర్వేషన్ల ఫలాలు అందే విధంగా మోడీ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.●



# ఒబిసికి క్షమాపణలు చెప్పాలంటే

## రాహుల్‌కు చిన్నతనంగా ఉందా!

**అవిశ్వాసంపై చర్చలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబే**



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఒక ఒబిసికి క్షమాపణలు కోరాలంటే అహం అడ్డువస్తోందని అధికార పక్ష ఎంపి నిషికాంత్‌దూబే ఎద్దేవాచేసారు. అవిశ్వాసంపై జరిగిన చర్చలో అధికారపక్షం పరంగా దూబే మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేయాల్సిన మొదటి ప్రసంగం గౌరవ్ గగోయ్ చేయడంపై తాను విస్మ పోయానని అన్నారు. బహుశా ఆయన నిద్రలేచి ఉండరని అందువల్లే ఆలస్యం అయి ఉంటుందేమోనని ఛలోక్తులు వేసారు. అవిశ్వాసం సాకుతో రెండు రోజులపాటు మణిపూర్ హింసాకాండకు సంబంధించి అధి కారపక్షంపై బురదచల్లుతున్నారని విమర్శించారు. జార్ఖండ్‌నుంచి ఎన్నికైన నిషికాంత్ దూబే మాట్లాడుతూ ఎక్కువ సమయం రాహుల్ గాంధీపైనే ఎక్కుపెట్టారు. ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు జవాబులిస్తూనే ముందు రాహుల్‌గాంధీపైనే ఫోకస్‌పెట్టారు. ఒబిసి నేతకు క్షమాపణలు చెప్పాలంటే రాహుల్‌కు ఒకింత చిన్నతనంగా ఉందని, మోడీ తక్కువ కులం వారని, ఒబిసి అని ఆయనకు నేనెందుకు క్షమాపణలు చెప్పాలన్న భావనలో ఉన్నారని రాహుల్‌పై మండిపడ్డారు. ఈ అవిశ్వాసతీర్మానం ఒక నిరుపేద మహిళాకుమారుడిపై జరిగిన దాడి అని అన్నారు. ప్రతిపక్ష కూటమి ఇండియాకు ఉన్న పూర్తిపేరు ఆకూటమిలో ఉన్న పార్టీల్లో కొందరు నేత లకు తెలియనే తెలియదని ఎద్దేవా చేసారు. ఇపుడు వారిలో వారు ఐక్యతతోనం కొట్లాట కుంటు న్నారని అలాంటి పార్టీ నేడు ప్రధానిపై అవిశ్వాసం ప్రకటించడం సిగ్గుచేటు అని దూబే దుయ్యబట్టారు. అవిభక్త ధ్యేయంగా ముందుకుపోతున్న నాయ కునిపై నేడు అవిశ్వాసం ప్రకటించారని ఆయన మండిపడ్డారు. తాను క్షమాపణలు చెప్పబోనని రాహుల్ అన్నారని, అలాగే తాను సావర్కర్‌ను కాదని కూడా చెప్పారని గుర్తుచేసిన దూబే రాహుల్ ఎప్పటికీ సావర్కర్ కాలేరన్నారు.


ఇండియా చైర్‌పర్సన్‌సోనియా గాంధీకి ఇపుడు రెండేరెండు లక్ష్యాలు ఉన్నాయని, కొడుకును సెట్ చేయడం, అల్లుడికి బహు మతులివ్వడమేనని దూబే చమత్కరించారు. సుప్రీంకోర్టు కేవలం బెయిల్‌మాత్రమే ఇచ్చిందని, కేసును పూర్తిగా కొట్టివేయలేదని, ఏదో పెద్ద వేడుక జరిపినట్లుగా సంబరాలు చేసుకోవడం శోచనీయమని మండిపడ్డారు.

# మణిపూర్‌ను రెండుగా చీల్చిన ఎన్‌డిఎ



## అవిశ్వాసంపై చర్చను ప్రారంభించిన అసోం ఎంపి గౌరవ్‌గగోయ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** అవిశ్వాసంపైచర్చను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై ధ్వజమెత్తింది. కాంగ్రెస్ ఎంపి గౌరవ్‌గగోయ్ ఈ చర్చను లేవనెత్తారు. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. తప్పనిసరిపరిస్థితుల్లోనే విపక్షంలోని ఇండియా కూటమి అవిశ్వా తీర్మానంప్రతిపాదించాల్సి వచ్చిందని, ప్రధాన మంత్రిని మౌనం నుంచి బయటికి తెచ్చేందుకేనని ఆయన అన్నారు. ప్రభుత్వం చెప్పుతున్న వన్ ఇండియా మణిపూర్‌ను రెండుగా చీల్చిందని ఒకరు కొండల్లో నివసిస్తుంటే మరొకరు లోయల్లో నివసిస్తున్నారని అన్నారు. అంతకుముందు జరిగిన హింసాకాండలపరంగా అప్పటి ప్రధానమంత్రులు కూడా ఎవ్వరూ మాట్లాడలేదని ప్రభుత్వం చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. బిజెపిలో సర్వజనహిత నేత అయిన అటల్‌బిహారీ బాజ్‌పేయి 2002లో జరిగిన మతఘర్షణల్లో ఆ రాష్ట్రంలో పర్యటించారని గుర్తుచేసారు. రాష్ట్రప్రభుత్వం విఫం కావడం, జాతీయ భద్రతా ఏర్పాట్లపరంగా కేంద్ర హోంశాఖ వైఫల్యం వంటి వాటివల్లనే ఈపరిస్థితులు తీవ్రరూపం దాల్చాయని, మణిపూర్ న్యాయం కోసం డిమాండ్‌చేస్తోందని, మణిపూర్‌లో మంటలు మండుతున్నాయని, అక్కడ మంటలు చెలరేగితే మొత్తంభారత్ మంటల్లో చిక్కుకున్నట్లేనని గగోయ్‌చెప్పారు. ద్వేషం అనేది ఇపుడు ఓటుబ్యాంకు రాజకీయాల్లో ఆయుధంగా మారిపోయిందని గగోయ్ చెప్పారు. ఇదేవిధంగా హర్యానాలో కూడా మంటలు చెలరేగాయని, విద్వేషం ఇపుడు ఓట్లు రాబట్టుకునేందుకు ఆయుధంగా మారిందని అది మణిపూర్ అయినా హర్యానాలో అయినా ఇదే రుజువవుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికీ విలువలకు కట్టుబడి ఉందని, సమానత్వం, స్వేచ్ఛ, సహోదరత్వం సూత్రాలుగా నడుస్తుందని, బిజెపి వాటిని ఎప్పుడూ పాటించలేదన్నారు. గతంలో కూడా ఈశాన్య భారతావనిలో హింసాకాండ జరిగిందని అది మణిపూర్‌లోకూడా ఉందని,మైనారిటీలు, కుకీలమధ్య ఈతరహా హింస ఎప్పుడూ జరగలేదన్నారు. గగోయ్ ఈ ప్రతిపాదనపై చర్చకు లేవనెత్తగానే అధికార విపక్షసభ్యులమధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. రాహుల్ గాంధీపేరును ఈ తీర్మానంపై చర్చలో ఎందుకు తొలగించారని, చివరినిమిషంలో పేరును తొలగించడం అంటే బయపడుతున్నట్లేనని పార్లమెంటురీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. విపక్ష ఇండియా కూటమి సభ్యులే తప్పనిసరిపరిస్థితుల్లో ఈ అవిశ్వాసం తీసుకురావాల్సి వచ్చిందన్నారు. ఆనాడు మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌కూడా ఇదే చెప్పారని అన్యాయం ఎక్కడ ఉందో అదిప్రతిచోటా న్యాయానికి ముప్పుతెస్తుందని చెప్పారని గుర్తుచేసారు. మణిపూర్ వేరుపడితే మొత్తంభారత్ వేరుపడినట్లేనని అన్నారు. ఇప్పటివరకూ ప్రధాని మణిపూర్‌పై మాట్లాడలేదని, ఆయన మౌనవ్రతం వీడి సభలో మాట్లాడాలని కోరారు. కనీసం అవిశ్వాసంతో అయినా ఆయన తన మౌనాన్ని వీడతారని భావిస్తున్నట్లు చెప్పారు. మణిపూర్‌కు ఇప్పటివరకూ ఎందుకువెళ్లలేదని గగోయ్‌ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆప్రాంతానికి వెళ్లారని, హోంమంత్రి అమిత్‌షా, నిత్యానందరాయ్‌లు వెళ్లినీరాష్ట్రంలో ప్రధాని 80 రోజులుగా మండిపోతున్నా ఎందుకువెళ్లలేదని, కనీసం 30 సెకన్లు ఈ మణిపూర్‌కోసం కేటాయించలేరా అని ప్రశ్నించారు. మణిపూర్‌లో శాంతినెలకొనాలన్న విజ్ఞప్తికూడా ఆయన్నుంచి రాలేదన్నారు. నిరంతరం వన్ ఇండియా అని కలవరించే ప్రభుత్వం ఇపుడు రెండు మణిపూర్‌లను సృష్టించడం తీవ్ర ఆక్షేపణీయమని ఒకరు కొండల్లోజీవనానికిపరిమితం అయితే మరొకరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు.



## కుదిపేసిన భీకర గాలులు..2600కుపైగా విమానాలు రద్దు!

**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికా ప్రతికూల వాతావరణ పరిస్థితులు కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు అమెరికాలో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఇక్కడ భీకర గాలులు, ఉరుము లతో కూడిన వర్షం, వడగళ్ల విరుచుకుపడ్డాయి. టెనసీ నుంచి న్యూయార్క్ వరకు 10 రాష్ట్రాల్లో కల్లోల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు మూడు కోట్ల మంది టోర్నడోల ముప్పు ఎదుర్కొన్నారని 'జాతీయ వాతావరణ సేవల విభాగం' తెలిపింది. చెట్లు మీదపడిన, పిడుగుపాటుకు గురైన ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. వేలాది విమానాలు రద్దయ్యాయి. 11 లక్షల ఇళ్లు, వ్యాపారాలకు విద్యుత్ సదుపాయం లేకుండా పోయింది. దేశ రాజధాని వాషింగ్టన్ డిసిలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇతర సేవలను ముందుగానే మూసేశారు. తీరప్రాంత వరద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. న్యూయార్క్, వాషింగ్టన్, ఫిలడెల్ఫియా, అట్లాంటా, బాల్టిమోర్‌లలోని విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఫ్లైట్ ట్రాకింగ్ సైట్ 'ఫ్లైట్‌అవేర్' ప్రకారం, సోమవారం రాత్రి నాటికి 2,600కుపైగా విమానాలు రద్దయ్యాయి. మరో 7,900 విమానాలు ఆలస్యంగా నడిచాయి. మేరీల్యాండ్, అలబామా, జార్జియా, ఉత్తర, దక్షిణ కరోలినాలు, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, వర్జీనియా ప్రాంతాల్లో 11 లక్షలఇళ్లు, వ్యాపారా లకు విద్యుత్ సరఫరా నిలిచినట్లు తెలిసింది.

## మంత్రుల శాఖలు మార్చిన కేజ్రీవాల్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పు చేసింది. మంత్రి సౌరభ్ భరద్వాజ్‌ను సేవలు, విజిలెన్స్ విభాగం బాధ్యతల నుంచి తప్పించి, ఆ రెండు శాఖలను ఆతిశీకి అప్పగించింది. పార్లమెంట్‌లో ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు ఆమోదం లభించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. ఆప్‌లో కీలక నేతలుగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్ జైలుకెళ్లడంతో కొద్ది నెలల క్రితం ఆతిశీ, సౌరభ్ భరద్వాజ కేబినెట్‌లో కీలక శాఖల బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు సౌరభ్ ఆధ్వర్యంలోని ఈ శాఖల బాధ్యతలు కూడా ఆతిశీకి అప్పగించారు. ఈ మార్పుతో ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్న ఒకే ఒక్క మహిళా మంత్రి వద్ద అత్యధికంగా 14 శాఖలు ఉన్నట్లైంది. తాజా మార్పునకు సంబంధించిన ఫైల్‌ను ఆమోదం నిమిత్తం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సమాచారం. రాజ్యసభలో ఢిల్లీ బిల్లుపై చర్చ జరుగుతోన్న సమయంలో సౌరభ్ భరద్వాజ్ చూస్తున్న శాఖలను ఉద్దేశించి కేంద్రమంత్రి అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. అర్ధరాత్రి ఫైల్స్ అడుగుతారని, స్పెషల్ సెక్రటరీకి రిపోర్టు చేయొద్దని అధికారులకు చెప్తారంటూ విమర్శలు చేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సర్వీస్ సెక్రటరీని బదలీ చేశారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి వ్యాఖ్యల నేపథ్యంలోనే ప్రస్తుత పరిణామం చోటు చేసుకోవడం విశేషం.



## రాజ్యసభలో తృణమూల్ ఎంపి ఓబ్రియెన్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో మరో ఎంపీపై వేటు పడింది. అనుచిత ప్రవర్తన కారణంగా తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు డెరెక్ ఓబ్రియెన్‌ను చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. ఈ సీజన్ పార్లమెంట్ సమావేశాల మొత్తానికి ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించారు. ఢిల్లీ సర్వీసుల బిల్లులపై సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఓబ్రియెన్ తీరుపై చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. పబ్లిసిటీ కోసం ఆయన సభలో నాటకీయంగా వ్యవహరిస్తున్నారని ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఓబ్రియెన్ ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగించారు. ఈ క్రమంలోనే ఓబ్రియెన్‌ను సభ నుంచి సస్పెండ్ చేయాలని రాజ్యసభా పక్ష నేత పీయూష్ గోయల్ మంగళవారం తీర్మానం ప్రవేశపెట్టారు.' ఆ టిఎంసి ఎంపి సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారు. చైర్మన్‌ను అగౌరవపరుస్తున్నారు' అని తీర్మానంలో పేర్కొన్నారు. దీనిపై ఓటింగ్ జరిపిన చైర్మన్ ఓడ్రబియెన్‌ను ఈ సీజన్ సమావేశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ నిర్ణఆన్ని విపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు.



## 'ఆ దగ్గు మందు వినియోగం సురక్షితం కాదు'

## భారత్‌లో తయారైన సిరప్‌పై డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు




**జెనీవా, ఆగస్టు 8:** భారత్‌లో తయారైన దగ్గు మందు వినియోగంపై ప్రస్తుత ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీచేసింది. జలుబు, దగ్గు నివారణ కోసం 'కోల్డ్ అవుట్' పేరుతో రూపొందించిన సిరప్‌లో పరిమితికి మించి డైథిలీన్, ఇథలీన్ గ్లైకాల్‌లు ఉన్నట్లు తెలిపింది. చెన్నైకి చెందిన ఫోర్ట్స్ లేబోరేటరీస్ ఇరాక్‌లోని డాబిలైఫ్ ఫార్మా కోసం ఈ దగ్గు మందును తయారు చేసింది. ఇరాక్‌లో ఉపయోగిస్తున్న కోల్డ్ అవుట్ నమూనాల్లో డైథిలీన్, ఇథలీన్ గ్లైకాల్‌లు పరిమితికి మించి ఉన్నట్లు గుర్తించామని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. దీని వినియోగం ఏ మాత్రం సురక్షితం కాదని సూచించింది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ సిరప్‌ను ఉపయోగిస్తే తీవ్ర అస్వస్థతకు గురై మరణం సంభవించే అవకాశం ఉందని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. జలుబు సిరప్‌లో డైథిఒలీన్, ఇథలీన్ వినియోగానికి 0.10 శాతం పరిమితిఉంటే, కోల్డ్ అవుట్‌లో 0.25శాతం డైథిలీన్, 2.1శాతం ఇథలీన్ గ్లైకాల్‌లు ఉన్నట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఈ సిరప్ భద్రతా, నాణ్యత గురించి డబ్ల్యూహెచ్ఓ అడిగిన వదివరాలను కూడా కంపెనీ సమర్పించలేదని ఆరోపించింది. ఇటీవలి కాలంలో భారత్‌లో తయారూన సిరప్ గురించి డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు జారీచేయడం ఇదే ప్రథమం. ప్రసుత్తం కోల్డ్ అవుట్ సహా భారత్‌లో తయారూన ఐదు దగ్గు మందులు డబ్ల్యూహెచ్ఓ పరిశీలనలో ఉన్నాయి. గతంలో భారత్‌లో తయారైన దగ్గు మందులను ఉపయోగించడం వల్ల ఉజ్బెకిస్థాన్‌లోని గాంబియాలో 89 మంది చిన్నారులు మృతి చెందారు. దీంతో సిరప్‌ను ఉజ్బెకిస్థాన్‌కు సరఫరా చేసిన మరియోన్ బయోటెక్ అనుమతులను భారత్ ప్రభుత్వం రద్దు చేసింది. అంతకుముందు కామెరూన్‌లో చిన్నారుల మృతికి కారణమైన దగ్గు మందు తయారు చేసిన రీమాన్ ల్యాబ్స్ కూడా సిరప్ తయారీలో నాణ్యత పాటించలేదని విచారణలో తేలింది.

## ఏంనచ్చిందని బీరేన్‌సింగ్‌ను కొనసాగిస్తున్నారు?

### అవిశ్వాసంపై చర్చలో ఎన్సీపీ నేత సుప్రియాసూలే

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** మణిపూర్‌లో నెలకొన్నప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వెంటనే మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను తప్పించాలని ఎన్‌సిపి నేత సుప్రియా సూలే డిమాండ్‌చేసారు. అదే మరొక ముఖ్యమంత్రి ఉన్నట్లయితే కేంద్రం ఈపాటికే ఆయన్ను రాజీనామా చేయాలని డిమాండ్‌చేసి ఉండేదని, మూడునెలల సుదీర్ఘ వివాదంలో లెక్కలేనంతమంది ప్రాణాలు కోల్పోయారని, మోడీ ప్రభుత్వం బీరేన్‌సింగ్‌ను అంత అప్యాయంగా ఎందుకు చూస్తుందో అంతుబట్టడం లేదన్నారు.



ఇప్పటివరకూ 179 మందిచనిపోయారని, 60వేలమంది నిరాశ్రయులయ్యారని, మూడువేల ఇళ్లు దగ్ధం అయ్యాయని 40 వేల మంది ఇప్పటికీ సహాయక శిబిరాల్లోనే ఉంటున్నారని ఆమెగ ఉర్తుచేసారు. దాడులు, హత్యలు, అత్యాచారాలు పదివేలకుపైగా ఉన్నాయని, అందువల్లనే ఎన్‌డిఎ ప్రత్యేకించి ప్రధాని మౌనంపైనే నిరసన తెలుపుతూ ఇండియా కూటమి అవిశ్వాసం ప్రవేశపెట్టాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి ఒక్కటే స్పష్టం అవుతోందన్నారు. ఆర్థికవ్యవస్థప్రస్తుతం ద్రవ్యోల్బణంతో సతమతం అవుతోందని, సహకార సమాఖ్య తత్వం క్షీణించిందని, రైతు వ్యతిరేక వైఖరిపెరుగుతోందన్నారు. ఆరోగ్య, సర్వే, ఆకలి, మానవాళిజ స్వేచ్ఛ, ప్రపంచ సంతోషకర ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ వంటివాటితోపాటు లింగ సమానత్వం, ప్రజాస్వామ్యం వంటివి అన్నీ దిగజారాయని ఆమె ధ్వజమెత్తారు. అందువల్లనే ఇపుడు అవిశ్వాస తీర్మానంప్రవేశపెట్టామన్నారు.

## అమెరికాలో 'నేషనల్ డే ఆఫ్ సెలబ్రేషన్'గా ఆగస్టు 15

**వాషింగ్టన్, ఆగస్టు 8:** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని అమెరికాలో కూడా ప్రత్యేకంగా నిర్వహించుకొనేలా ఓ తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తానేదార్ ప్రవేశపెట్టారు. ఆగస్టు 15ను అమెరికాలో 'నేషనల్ డే ఆఫ్ సెలబ్రేషన్'గా ప్రకటించాలని దీనిలో కోరారు. ఈ తీర్మానానికి కాంగ్రెస్ సభ్యులు బడ్డీ కార్టర్, బ్రాడ్ షర్మాన్ సహ ప్రాయోజకులుగా వ్యవహరించారు. ఆ రోజును ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాల్లో సంబురాల దినోత్సవంగా మార్చాలని వారు కోరారు. ఇరుదేశాలు పంచుకొనే ప్రజాస్వామ్య విలువలే బంధానికి, భాగస్వామ్యానికి మూలమని అమెరికా కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లి అన్ని దేశాల్లో శాంతి, స్థిరత్వం, సంపద వృద్ధిని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్‌లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికాలో పర్యటన సందర్భంగా ఈ తీర్మానానికి బీజం పడింది. అధికార దేశ పర్యటనతో ఇరుదేశాల మధ్య విశ్వాసం, పరస్పర అవగాహన, చట్ట పాలన, మానవహక్కులను గౌరవించడం వంటి అంశాలపై అవగాహన పెరిగిందని తీర్మానంలో వెల్లడించారు. భారతీయ మూలాలున్న చాలా మంది అమెరికన్లు ప్రభుత్వ అధికారులుగా, సైనికులుగా, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుగా ప్రజాజీవితాన్ని మెరుగుపరుస్తున్నారని దానిలో పేర్కొన్నారు. అమెరికా చట్టాన్ని రక్షిస్తూ, దేశంలోని వైవిధ్యాన్ని కాపాడుతున్నారన్నారు.

## పురుగులున్న చీకటి గదిలో.. ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, ఆగస్టు 8:** తోషాఖానా కేసులో అరెస్టైన పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అక్కడి అటక్ జైలుకు తరలించిన విషయం విదితమే. అయితే ఆయనకు జైల్లో ప్రత్యేకంగా ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని తెలుస్తోంది. చిన్న చీకటి గదిలో ఇమ్రాన్‌ను ఉంచారని, అందులోనూ చీమలు, ఈగలు ఉన్నట్లు సమాచారం. బాత్‌రూమ్ కూడా అందులోనే ఉందని, ఎవరినీ కలిసేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఇమ్రాన్ వర్గీయులు ఆరోపించారు.



అయితే లోపల ఇలా ఉన్నా, జైలు బయట మాత్రం భారీ భద్రత కల్పించడం విశేషం. ఓ చిన్నచీకటి గదిలో ఉంచారు. టివి, వార్తాపత్రిక కూడా లేదు. అందులోనే వాష్‌రూమ్ ఉంది. ఈగలు, చీమల బెడద ఎక్కువగా ఉంది. నన్నో ఉగ్రవాదిగా చూస్తున్నారు. ఎవరినీ కలిసేందుకు అనుమతించడం లేదు. అయినప్పటికీ, నా మిగతా జీవితం మొత్తం జైల్లోనే ఉండేందుకు సిద్ధం' అని ఇమ్రాన్ ఖాన్ చెప్పినట్లు ఆయన తరపున న్యాయవాది వెల్లడించారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న అటక్ జైల్లో శిక్ష అనుభవిస్తోన్న ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన తరపు న్యాయవాది నయీమ్ హైదర్ పంతోజీ కలిశారు. కోర్టు తీర్పును సవాలు చేసేందుకు అవసరమైన పత్రాలపై సంతకాలు చేయించుకునేందుకు వెళ్లిన ఆయన, ఇమ్రాన్ దాదాపు గంటన్నర పాటు మాట్లాడారు. ఆ సందర్భంగా జైల్లో కల్పిస్తోన్న సదుపాయాలు దారుణంగా ఉన్నాయని ఇమ్రాన్ చెప్పినట్లు మీడియాలో వెల్లడించారు. అరెస్టు చేసే సమయంలోనూ పోలీసులు వారెంటు చూపించలేదని, తన భార్య గది తలుపులను పగలగొట్టేందుకు ప్రయత్నించారని ఇమ్రాన్ ఆరోపించినట్లు చెప్పారు. మరోవైపు అటక్ జైల్లో ఉన్న తమ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను అదియాలా జైలుకు మార్చాలని, ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ సభ్యులు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంపన్న కుటుంబంలో జన్మించిన ఆయన, ఉన్నత చదువు, సామాజిక, రాజకీయ హోదాతో మెరుగైన జీవన విధానానికి అలవాటు పడ్డారని అన్నారు. పాక్ జాతీయ క్రికెట్ జట్టుకూ కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన, ప్రత్యేక సదుపాయాలకు అర్హుడని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు ఆగస్టు 9న పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేసేందుకు ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిద్ధమైన విషయం విదితమే.

## రాహుల్‌కు మళ్లీ అదే బంగ్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** లోక్‌సభ సభ్యుడిగా అనర్హతవేటు పడిన కారణంగా ఖాళీచేసిన బంగ్లాను తిరిగి మళ్లీ రాహుల్ గాంధీకే లోక్‌సభసచివాలయ అధికారులు కేటాయించారు. రాహుల్‌పై విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో తుగ్లక్‌రోడ్డులో ఉన్న బంగ్లానే మళ్లీ రాహుల్ గాంధీకి కేటాయించారు. లోక్‌సభ హౌస్‌కమిటీ ఈమేరకు రాహుల్‌కు సమాచారం ఇచ్చింది. ఈభవనం ఖాళీచేస్తే ఏముంది మొత్తం భారత్ నాఇల్లువంటిదేనని, నాఇల్లే భారత్ అని కాంగ్రెస్ ఎంపి వ్యాఖ్యానించారు. గత ఏప్రిల్‌నెలలోనే రాహుల్‌గాంధీ తన అధికారిక నివాసాన్ని ఖాళీచేసారు. ప్రోటోకాల్‌నిబంధనలను గౌరవిస్తూ ఆయన నిర్ణయం తీసుకున్నారు. మార్చినెలలో సూరత్‌కోర్టు శిక్ష కారణంగా ఆయనపై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. అంతేకాకుండానెలరోజుల్లోపు ఖాళీచేయాలని నోటీసులు జారీచేసారు. 2005నుంచి అదే బంగ్లాలో ఉంటున్న రాహుల్‌ను ఖాళీచేయాలని లోక్‌సభ హౌసింగ్‌కమిటీ నోటీసు జారీచేయడంతో వెంటనే రాహుల్ ఆ బంగ్లాను ఖాళీచేసారు. నిజాలు మాట్లాడినందుకుగాను తనకు శిక్షపడిందని, తనకేమీ ఇదే బంగ్లాలో ఉండిపోవాలని ఏమీ లేదని, తనకు ఈ బంగ్లాను భారతప్రజలే ఇచ్చారని, అయితే ఇపుడు లాక్కుంటున్నారని ఆనాడు రాహుల్ వ్యాఖ్యానించారు. కోర్టు ఉత్తర్వులతో వాయనాడు ఎంపి లోక్‌సభకు తిరిగి వచ్చారు.

## 12,13 తేదీల్లో రాహుల్ వాయనాడులో పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ తానుప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు నియోజకవర్గంలో ఈనెల 12,13 తేదీల్లో పర్యటనకువెళుతున్నారు. పార్లమెంటుసభ్యుడుగా ఆయనపై అనర్హత వేటు ఎత్తివేసిన తర్వాత మొదటిసారి రాహు ల్ వాయనాడులో రెండురోజుల పర్యటి స్తున్నట్లు పార్టీ ప్రధానకార్యదర్శి కెసి వేణు గోపాల్ చెప్పారు. ముందురోజే లోక్‌సభ సచి వాలయం రాహుల్‌పై విధించిన అనర్హత వేటును ఎత్తివేస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. సుప్రీంకోర్టు స్టే విదించడంతో ఆయన తిరిగి ఎంపిగా లోక్‌సభలో ప్రవేశిం



చారు. 12,13 తేదీల్లో వాయ నాడులోనే ఉంటా రని తెలింది. క్రిమినల్‌పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడిన తర్వాత జిల్లా, హైకోర్టులు ఆయన అప్పీలు ను కొట్టివేసాయి. అయితే సుప్రీం కోర్టులో ఆయన వాదనలకు ఊరట లభిం చింది. కేసులో రాహుల్ శిక్షపై స్టే విధిస్తూ ఉన్నతస్థాయి వ్యక్తుల గురించి మాట్లాడేటపు డు సంయమనం వ్యవహరించాలన్నారు.

## బ్రెగ్జిట్ రిఫరెండమ్ కాదు రాజ్యాంగబద్ధ అభిప్రాయసేకరణ ముఖ్యం

### 370 అధికరణం రద్దుపై పిటిషన్ల విచారణలో చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దుపై ప్రజాభిప్రాయం తీసుకోవడం అంటే బ్రిటన్‌లోజరిగిన బ్రెగ్జిట్ రిఫరెండమ్ తరహాలో కాదని, ప్రభుత్వ నిర్ధారిత సంస్థలు, వివిధ విభాగాలనుంచి సేకరించాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. పార్లమెంటు వంటి చట్టబద్ధమైన సంస్థలనుంచి మాత్రమే అభిప్రాయాలకు విలువ ఉంటుందని, భారత్‌కు రాజ్యాంగపరంగా ప్రజాస్వామ్యం ఉందని ప్రధానన్యాయమూర్తి డివై చంద్రచూడ్ అన్నారు. 370వ అధికరణం రద్దుపై దాఖలయిన పిటిషన్లనున విచారిస్తున్న ధర్మాసనం జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా నిచ్చిన అధిక రణం రద్దు పై దాఖల యిన పిటిష న్లపై పిటి షనర్ల తరపున హాజ రయిన



కపిల్‌సిబాల్‌ను ఉద్దేశించి వాక్యఖ్యలు చేసారు. చీఫ్‌జస్టిస్‌తోపాటు సంజయ్‌కిషన్‌కౌల్, సంజీవ్‌ఖన్నా, బిఆర్ గవాయి, సూర్యకాంత్‌లతోకూడిన బెంచ్ 20కిపైగా దాఖలయిన పిటిషన్లను విచారణచేపట్టింది. 2019లో కేంద్ర ప్రభుత్వం 370వ అధికరణం రద్దు, జమ్ముకాశ్మీర్‌కుప్రత్యేక హోదా రద్దు వంటి అంశాలపై ఈ పిటిషన్లను దాఖలుచేసారు. రద్దు తర్వాత ఈరాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించారు. 2020లో ఈ పిటిషన్లు విచారణకు జాబితా అయినా ఐదుగురు జడ్జిలున్న ధర్మాసనం ఏడుగురుసభ్యులున్న బెంచ్‌కు నివేదించేందుకు విముఖత వ్యక్తంచేసింది. కొందరు పిటిషనర్లు కొన్ని అంశాలను లేవనెత్తడంవల్లనే విచారణను ఐదుగురుసభ్యుల ధర్మాసనం విచారిస్తోంది. గత విచారణలో ఉన్నత న్యాయస్థానం ఈ అధికరణం రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల్లో ఒకటిగా చేర్చబడినదా రాజ్యాంగంలో ఈ అధికరణం శాశ్వతంగా చేర్చారా అనిప్రశ్నించింది. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ 1957లో రద్దయిన తర్వాత ఈ అధికరణం అమలుకు వచ్చిందా అని ప్రశ్నించారు. అన్ని ఉపప్రశ్నలను అనుమతిస్తే ప్రత్యర్థివైపునుంచి కూడా ఇవేతరహాలో వస్తాయన్నారు. అదేమేంచేసినట్లయితే 14వ అధికరణం ఉల్లంఘించినట్లేనని, మౌఃకంగా మీ వాదనలు ముందుకు తీసుకెళ్లాలని జస్టిస్ సంజయ్‌కౌల్ పేర్కొన్నారు.

కార్యనిర్వాహక ఉత్తర్వులో రాజ్యాంగంలోని అధికరణాలను తొలగించగలమా అని కార్యనిర్వాహక చట్టంతో రాజ్యంగంలోని కీలక అధికరణాలను తొక్కిపెట్టగలమా అని పిటిషనర్ల తరపు న్యాయవాదికపిల్ సిబాల్ ప్రశ్నించారు. కపిల్‌సిబాల్ వాదనల అనంతరం సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం తన వాదనలను ప్రారంభిస్తుండగా విచారణను మరుసటిరోజుకు వాయిదా వేస్తున్నట్లుప్రకటించారు.

## ఉమ్మడి పౌరస్మృతిపై కేరళ సంచలన నిర్ణయం

### అసెంబ్లీలో కీలక తీర్మానం

**తిరువనంతపురం, ఆగస్టు 8:** ఉమ్మడి పౌరస్మృతిపై దేశవ్యాప్తంగా సర్వత్రా చర్చ జరుగుతునన నేపథ్యంలో కేరళ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. యూనిఫాం సివిల్ కోడ్‌కు వ్యతిరేకంగా కేరళ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇదివరకే ఈ ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు సెమినార్లు, మీటింగ్‌లు ఏర్పాటు చేశాయి. దీంతో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిన తొలి శాసనసభగా కేరళ నిలిచింది. ఈ సందర్భంగా కేరళ సిఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై మోడీ సర్కార్ చేస్తున్న హడావుడి తొందరపాటు చర్యగా అభివర్ణించారు. యూసిసిని అమలు చేయడం అంటే భారత రాజ్యాం గంలో ఉన్న లౌకిక వాద భావనను ధ్వంసం చేయడ మేనని పేర్కొన్నారు. మనుస్మృతిని రాజ్యాంగంగా భావిం చే సంఘ్ పరివార్ భారత రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంఘ్ పరివార్ అమలు చేయాలనుకుంటున్న ఉమ్మడి పౌరస్మృతి రాజ్యాంగంలో పేర్కొన్న ఉమ్మడి పౌరస్మృతి ఒకటి కాదని ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో నెలకొన్న అనేక సమస్యల నుంచి బిజెపిపై దేశప్రజల దృష్టిని మరలించేందుకు యూసిసి అంశాన్ని తెరపైకి తెస్తోందని విజయన్ మండిపడ్డారు. రాజ్యాం గంలోని ఆర్టికల్ 44, యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడానికి మాత్రమే ప్రతిపాదిస్తుందని అది కాల క్రమేణా వివిధ మతాలకు చెందిన సంస్థలతో ఏకాభి ప్రాయం, చర్చల ద్వారా మాత్రమే అమలు చేయాలని సూచిస్తోందని గుర్తు చేశారు. దేశపౌరులు తమ చట్టాలను ఎంచుకునే హక్కులను గౌరవించడం ద్వారా మాత్రమే పార్లమెంటు ఉమ్మడి పౌరస్మృతిని ఆమోదిం చాలని, ప్రజలను ఒత్తిడి చేయవద్దని అంబేద్కర్ చెప్పి నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రతిపక్షం నేత విడి సతీశన్ కూడా ఈ తీర్మానానికి మద్దతు తెలిపారు. పౌర సత్వ సవరణ చట్టం, సాగు చట్టాలకు వ్యతిరేకంగా గతంలో కేరళ అసెంబ్లీ



తీర్మానాలు చేసింది. సిఎఎకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలిచింది. ఇప్పటికే ఈ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై లా కమిషన్, న్యాయ మంత్రిత్వశాఖలు కూడా వారి అభిప్రాయాలను తెలియజేయాలని జూన్ 14వ తేదీనే కేంద్రం నోటీసులు జారీ చేసింది. దేశంలోని ప్రజలందరికీ ఒకటే రాజ్యాంగం ఉంది. కానీ వేర్వేరు మతాలకు సివిల్ చట్టాలు మాత్రం వేర్వేరుగా ఉన్నాయి. వివాహం, వారసత్వానికి సంబం ధించి మతపరమైన ఆచారాలు, ఒక్కో మతానికి ఒక్కో రకమైన చట్టాలు ఉన్నాయి.

దేశ ప్రజలం దరికీ ఒకే రకమైన సివిల్ చట్టాలు అమలు చేయడమే యూనిఫామ్ సివిల్ కోడ్.

## డిజిపి అంజనీకుమార్‌తో హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ భేటీ



డిజిపి అంజనీకుమార్‌తో హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ భేటీ అయిన దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ డిజిపి అంజనీ కుమార్‌తో భేటీ అయ్యారు. జితేందర్‌కు సర్కారు డిజిగా పదోన్నతి ఇవ్వడం తెలిసిందే. డిజిగా పదోన్నతి పొందిర తరువాత జితేందర్, డిజిపి అంజనీ కుమార్‌తో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించుకున్నారు.

## హెల్మెట్లతో విధులకు హాజరు!

### శిథిల భవనంలో బిక్కుబిక్కు మంటున్న ప్రభుత్వ ఉద్యోగులు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే శిథిలావస్థలో ఉండగా, ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు మరింత పాడయ్యాయి. దీంతో ఉద్యోగులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. తరచూ జరిగే ప్రమాదాల బారినుండి తప్పించుకునేందుకు రాష్ట్రంలోని ఒక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు హెల్మెట్లు పెట్టుకుని విధులకు హాజరు కావడం అధికారవర్గాల్లో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలా వస్థ భవనాలోలన కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది. ఉద్యోగుల కథనం ప్రకారం జగిత్యాల జిల్లాలోని బిర్పూర్ మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం 2016 నుండి పాత భవనంలో కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా కురుస్తున్న వర్షాలతో ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంది. పై పెచ్చులు ఊడిపడటం ఇక్కడ సర్వసాధారణమైంది. దీనికితోడు వరద నీరు లోనికి రావడంతో ఫైళ్లు తడిచిపోవడం ఇక్కడ ఉద్యోగులకు పెద్ద తలనొప్పి వ్యవహారంగా తయారైంది. గడచిన సంవత్సరం అప్పటి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విధులు నిర్వర్తిస్తుండగా పై నుండి పెచ్చులు ఊడి పడ్డాయి. దీంతో తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా కార్యాలయాన్ని వేరే చోటుకు తరలిస్తామని ప్రకటించారు. అయినా ఇంత వరకూ కార్యాలయాన్ని వేరు చోటకు మార్చకుండా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఏడాది రెండు చోట్ల పెచ్చులూడిపడడంతో ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి బిక్కుబిక్కు మంటూ కాలం గడపాల్సి వస్తోంది. దీంతో ఇక చేసేది ఏమీ లేక ఉద్యోగులు వినూత్నంగా తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా ఉద్యోగులు మంగళవారం హెల్మెట్లు పెట్టుకుని కార్యాలయానికి వచ్చి విధులు నిర్వర్తించారు. ఈ విధంగా చాలా రోజులుగా హెల్మెట్లు ధరించే విధులు నిర్వర్తిస్తున్నట్లు చెబుతున్నారు. ఎప్పుడు భవనం పెచ్చులు ఊడి పడి ఎక్కడ ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందోనన్న భయంతో హెల్మెట్లు పెట్టుకుని డ్యూటీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మండల పరిషత్ కార్యాలయాన్ని వేరు భవనానికి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.



## ప్రధానితో ఎంపి డా.లక్ష్మణ్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాజ్యసభలో తెలంగాణాపై వేస్తున్న ప్రశ్నలు, పాల్గొంటున్న చర్చలు బాగుంటున్నాయని అదేవిధంగా కొనసాగించాలని ఎంపి డా.లక్ష్మణ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచించారు. మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఎంపి డా.లక్ష్మణ్ కుటుంబ సమేతంగా కలిసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పార్లమెంటు సాక్షిగా ఒక్కటైన విషయం ప్రజల్లోకి మరింతగా తీసుకుని వెళ్లాలని, తెలంగాణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణలో ప్రజలు బిజెపి వెంట ఉన్నారని మరికొంచెం కష్టపడితే అధికారంలోకి వస్తామని, తెలంగాణ పర్యటకు విస్తృతంగా వస్తానని ప్రధాని చెప్పారన్నారు.

### బిఆర్ఎస్, ఆమ్ఆద్మీపార్టీలది మద్యం బంధం

ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ఆర్డినెన్స్ తీసుకుని వచ్చిందని బిజెపి డా.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన న్యూఢిల్లీలో మాట్లాడారు. బిఆర్ఎస్, అమ్ ఆద్మీ పార్టీల మద్య మద్యం బంధం ఉందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. ఆస్తులు, ఇతర అంశాలను తారుమారు చేయడానికి మాత్రమే ఆప్ పార్టీ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తుందన్నారు. అవినీతి, కుంభకోణాలకు అడ్రస్ గల పార్టీలని, అలాంటి అవినీతి పార్టీకి బిఆర్ఎస్ ఎంపిలు మద్దతు తెలుపుతున్నారంటే తెలంగాణ ప్రజలు గుర్తించాలన్నారు. అవినీతి పార్టీలకు చెక్‌పెట్టేందుకు ఒక ఉద్యమం చేపట్టబోతున్నామన్నారు. అవినీ తిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజకీయంగా పుట్టగతులు లేకుండా చూడాల్సిన బాద్యత తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. మరోసారి అవిశ్వాస తీర్మానం తీసుకుని వచ్చారన్నారు. ఇండియా కూటమిలోనే ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నారు. మోడి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను చూడలేక ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారంటూ దూయబట్టారు. చర్చకు అన్ని రకాలుగా సిద్దంగా ఉంటే సభ నుంచి పారిపోతున్నారన్నారు. అమిత్ షా కూడా మణిపూర్ అంశంపై చర్చకు సిద్దంగా ఉన్నారని చెప్తుంటే అవిశ్వాసం పెటనఖటరన్నారు. వచ్చే ఎన్నికల్ల ప్రజలే తగిన విధంగా బుద్ది చెప్తారన్నారు.

## హిందూ ధర్మంపై జగన్‌కు ఎందుకు కోపం?

### టిటిడి చైర్మన్‌గా క్రిస్టియన్ నియామకంపై రాజాసింగ్ ఫైర్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హిందూధర్మంపై ఎందుకంత కోపమని ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో క్రిస్టియన్‌గా పేర్కొన్న భూమా కరుణాకర్‌రెడ్డిని టిటిడి చైర్మన్‌గా నియమించారన్నారు. ఇది అత్యంత దారుణం అన్నారు. కేవలం హిందువులనే టిటిడికి చైర్మన్‌గా నియమించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఏపిలో హిందులువు మేల్కొవాలని లేకపోతే నష్టం తప్పదన్నారు. ఎపిలో హిందువులుచేసే పోరాటాలకు అండగా ఉంటానన్నారు.

## గద్దర్ ఆటపాట తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపింది

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** గద్దర్ ఆటపాట, తూటాలా పేలిన ఆయన మాట తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. మంగళ వారం టిపిసిసి అధికార ప్రతినిధులు జ్ఞానసుందర్, లింగం యాదవ్, సంధ్యారెడ్డి, వచన్‌కుమార్ లతో కలిసి గాంధీభవన్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గద్దర్ మరణవార్త తెలియగానే అన్ని తానై అంత్యక్రియలు అయ్యే వరకు పనిచేశారని కాంగ్రెస్ నాయకులు అందరు పాల్గొన్నారని ఆయన చెప్పారు. కారల్‌మార్క్స్ సమాజం కోసం పనిచేసి మార్గదర్శి అయిన రీతిలో గద్దర్ ఆలోచన రీతి సామాజిక న్యాయం కోసం కృషిచేసి మనందరికి మార్గదర్శిగా మారినారని ఆయన కొనియాడారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమౌతుందని గద్దర్ కాంగ్రెస్ సభలకు సంఘీభావం ప్రకటించారని ఆయన చెప్పారు. రేవంత్‌రెడ్డి, మల్లిఖార్జున కార్గేలకు మద్దతు పలికారని ఆయన వివరించారు. రాహూల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సభలో ఆయన పాల్గొన్నారని గుర్తుచేసుకున్నారు. గద్దర్ మరణం పేదవారికి తీరని లోటు సమాజంలో అన్ని వర్గాల కోసం పోరాటం చేశారు.

## జహీరుద్దీన్ అలీఖాన్ కుటుంబసభ్యులను పరామర్శించిన డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** గుండెపోటుతో మరణించిన సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అ లీఖాన్ కుటుంబ సభ్యులను డిజిపి అంజనీ కుమార్ మ ంగళవారం పరామర్శించారు. సోమవారం నాడు జహీ రుద్దీన్ అలీఖాన్ ప్రజా గాయకుడు గద్దర్ అంత్యక్రియల్లో పాల్గొనే సమయంలో గుండెపోటుతో చనిపోవడం తెలిసి ందే. లక్డీకాపూల్‌లో గల జహీరుద్దీన్ అలీఖాన్ ఇంటికి వెళ్లిన డిజిపి అంజనీ కుమార్ జహీరుద్దీన్ అలీఖాన్ కుమారుడు అమీర్ అలీఖాన్, ఇతర కుటుంబ సభ్యుల్దను పరామర్శించి వారిని ఓదార్చారు. జహీరుద్దీన్ అలీఖాన్ అకాల మరణంపై డిజిపి సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిజానికి, ఉర్దూ పత్రికా రంగానికి ఆయన ఎనలేని సేవలు చేశారని డిజిపి అంజనీకుమార్ కొనియాడారు.

## నాబార్డు రుణాల్లో టాప్ టెన్‌లో తెలుగు రాష్ట్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో టాప్ టెన్‌లో తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఏ మేరకు రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయో అనే వివరాలను నాబార్డు గణాంకాలను వెల్లడించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా, తెలంగాణ 7వ స్థానంలో ఉంది. అలాగే కర్నాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలు టాప్ టెన్ రాష్ట్రాల్లో ఉన్నాయి. దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో 1,51,39,571 ఖాతాల ద్వారా అక్కడి రైతులు 1,71,510.92 కోట్ల రూపాయల చొప్పున రుణాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే 41.72 శాతం మేర అప్పుల భారం ఉందని పేర్కొంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా రైతులపై తీసుకున్న అప్పులు జూన్ నెల చివరి నాటికి 1,12,492 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడించింది. మొత్తం 73,68,528 ఖాతాల ద్వారా ఈ రుణాలను తీసుకుని ఇంకా చెల్లించకుండా ఔట్ స్టాండింగ్ రూపంలో ఉన్నట్లు తెలిపింది. మొత్తం అప్పుల్లో 87,759.46 కోట్ల రూపాయలు జాతీయ బ్యాంకులోలన ఉంటే, 18,783.01 కోట్ల రూపాయలు ప్రాంతీయ బ్యాంకుల్లో, మిగిలిన 7,949.85 కోట్ల రూపాయలు సహకార బ్యాంకుల్లో ఉన్నట్లు వివరించింది.

## దిగొస్తున్న టమాటా ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పెరిగిన టమాటా ధరలతో బెంబేలెత్తిన సామాన్యులకు ఇక ఊరట కలగనుంది. తెలంగాణ మార్కెట్లలోకి టమాటాలు రాక మళ్లీ జోరందుకోవడంతో వాటి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌కు నిన్నమొన్నటి వరకూ 850 క్వింటాళ్ల టమాటాలు రాగా, నేడు 2,450 క్వింటాళ్లు వచ్చాయి. దీంతో వాటి ధరలు తగ్గుముఖం పట్టాయి. దీనికి తోడు హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున టమాటా వస్తోంది. దీంతో వాటి ధరల్లో తగ్గుదల చోటు చేసుకుంది. రైతు బజార్లలో ప్రస్తుతం కిలో టమాటా ధర 63 రూపాయలు ఉండగా, బయట మార్కెట్లలో మాత్రం 120 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు.

## ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

**శంషాబాద్ ఆగస్టు 8, ప్రభాతవార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనిఖీలు నిర్వహించిన కస్టమ్స్ అధికారులు దాదాపు 93 లక్షల రూపాయల విలువైన బంగారాన్ని మంగళవారం స్వాధీనం చేసుకు న్నారు.దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణీకుల వద్ద ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.దుబాయ్ నుండి వచ్చిన ఇద్దరు వ్యక్తుల వద్ద 1527 గ్రాముల అక్రమ బంగారాన్ని గుర్తించిన కస్టమ్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకున్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ 93 లక్షల 26వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.మొదటగా గుర్తించిన నిందితుని వద్ద 810 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ 49లక్షల 47 వేల రూపాయలు ఉంటుందని వివరించారు.మరో నిందితుడి వద్ద 717 గ్రాముల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ 43 లక్షల ఎనభై వేలు ఉంటుందని అన్నారు.



స్వాధీనం చేసుకున్న బంగారం

## రేషన్ డీలర్ల సంక్షేమానికి సర్కారు ప్రాధాన్యత

### సంఘం గౌరవ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి



రేషన్ డీలర్ల నాయకులతో సమావేశమైన మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

**మెదక్ అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రజాపంపిణీ వ్యవస్థలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంనరతి గంగుల కమలాకర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, రాష్ట్ర డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డిలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాషన్ డీలర్లతో జరిపిన చర్చలు సఫలమయ్యాయని పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. రేషన్ డీలర్ల డిమాండ్లు 30 వరకు ఉండగా, అన్ని పరిష్కరించినట్లు తెలిపారు. డీలర్లకు గతంలో క్వింటాలుకు రూ.70 కమీషన్‌గా ఉండగా దానిని రెట్టింపు చేసి రూ.140 కమీషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా డీలర్లకు ఆరోగ్య కార్డులు జారీ చేసి రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించినున్నట్లే పేర్కొన్నారు. కరోనాతో చనిపోయిన డీలర్ల స్థానంలో వారసత్వంగా కుటుంబ సభ్యులకు డీలర్ షిప్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రేషన్ డీలర్ల డిమాండ్లను సంపూర్ణంగా పరిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, డిప్యూటీ స్పీకర్ పద్మాదరావులకు పద్మాదేవేందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా తండాల్లో బస

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**ఆదివాసి దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేత బెల్లయ్యనాయక్, మాజీ ఎంపి మల్లు రవితో కలిసి మాట్లా డారు. బుధవారం ఆదివాసి దినోత్సవం సంద ర్భంగా కాంగ్రెస్ నాయ కులంతా రాష్ట్ర వ్యాప్తంగా తండాలలో బస చేయాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. ఆదివాసి ప్రజలతో వాళ్ల కష్టసుఖాలు చర్చించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని కులాలు, మతాలు సమానం అన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారమే కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందన్నారు. ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ వారికి అండగా ఉంటుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆదివాసీలను భయపెట్టి ఊర్లకు నిప్పుపెట్టాలని బిజెపి చూస్తుందన్నారు. ముస్లింలాగా ఆదివాసిలపై ఉక్కుపాదం మోపేందుకు బిజెపి ప్రయత్నిస్తుం దన్నారు. ఆదివాసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏం చేసింది, భవిష్యత్తులో ఏం చేస్తుందో చెప్పబోతు న్నామన్నారు. ఆదివాసి తండాల్లో సాంస్కృతి కార్యక్రమాలు, నాయకుల ప్రసంగాలతో పాటు ఆదివాసీలకు ప్రతిజ్ఞ చేసే కార్యక్రమం ఉంటుందన్నారు. మాజీ ఎంపి మల్లు రవి మాట్లాడుతూ ఈనెల 13న గాంధీభవన్‌లో ఆదివాసి సభ ఉంటుందన్నారు. ఆదివాసీలను నిర్మూలించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ వల్ల ఆదివాసీలకు నష్టం కలుగుతుందన్నారు. ఆదివాసీలకు హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధులు సామ రామ్మోహన్‌రెడ్డి, లింగంయాదవ్ పాల్గొన్నారు.

## న్యాయం, ధర్మం గెలిచాయనడానికి సుప్రీంకోర్టు తీర్పే ఉదాహరణ

### రాహుల్‌గాంధీని అభినందించిన షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**న్యాయం, ధర్మం గెలిచాయనడానికి సుప్రింకోర్టు తీర్పే ఒక ఉదా హరణ అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పార్లమెంటు సభ్యునిగా తిరిగి నియమించబడిన రాహుల్‌గాంధీకి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మీరు తిరిగి పార్లమెంటుకు రావడం దేశానికి ఎంతో అవసరం అన్నారు. పార్లమెంటు వేదికగా మీ గళం వినిపి స్తారని దేశం ఎదురుచూస్తుందన్నారు. అహర్నిశలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకికవాద పరిరక్షణ, దేశ భద్రత, ఉన్నతి, ఐక్యతలపై మీ పోరాట పఠిమ ఎంతో ఆదర్శం అన్నారు. దేశ భద్రత, ఉన్నతి, ఐక్యత వీటిపై అందరూ నాయకులు కలిసి పోరాడాలి. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి భేషరతుగా నా నైతిక మద్దతు తెలియజేస్తున్నానని అన్నారు.

## కెసిఆర్ పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారు

### టిపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలన నుంచి విముక్తి కోరుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మరో అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయోధ్యరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదిక కానీ అలా జరగలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి సభ ఎలా నడపాలో ఇంకా తెలియడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశాలు బిఆర్ఎస్ నాయకులు కామెడీ సినిమాను, పార్టీ సమావేశాలను తలిపించాయన్నారు. ఎన్నికల హామీలు ఎంత వరకు అమలు అయ్యాయో చర్చ జరుగుతుందని ప్రజలు ఆశించారు. కానీ అలా జరగడం లేదన్నారు. కేవలం రేవంత్‌రెడ్డిపై విమర్శలకు పరిమితం చేశారన్నారు. ఔటర్‌రింగ్ రోడ్డు ఇష్యులో రేవంత్‌రెడ్డి లేవనెత్తిన అంశాలను ఎందుకు సమాధానం చెప్పలేదన్నారు. రెండు సార్లు అధికారంలో ఉండి ఏం చేశారో ఎందుకు చెప్పడం లేదన్నారు. కొత్తగా కట్టిన సచివాయలయంకు కూడా వర్సపు నీళ్లు నిలబడుతున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి అంతు కెసిఆర్‌కే చూడలేకపోయారన్నారు. మీ గుండెల్లో నిద్రపోతున్నాడన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధిలో ఉండే కెసిఆర్ పాలనలో అగాదంలో నడుస్తోందన్నారు. కెసిఆర్ అవినీతి, అక్రమాలు లెక్కలేకుండా పోయిందన్నారు. కెసిఆర్‌ది అసమర్ధపాలన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమైన పదవుల్లో ఉన్నదంతా టిడిపి నాయకులే అన్నారు. తెలంగాణలో ద్రోహులను పక్కన కూర్చోబెట్టుకుని ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌లో లబ్దిపొందాలని చూస్తే ప్రజలు స్పందించరని అన్నారు. అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు దేశానికి పట్టిన శని అన్నారు. రాహుల్‌గాంధీకి ప్రజల్లో వచ్చిన ఆదరణ చూసి బిజెపి ఓర్వలేకపోతున్నారన్నారు. రాహుల్‌గాంధీని చూస్తే బిజెపి నాయకులకు భయం పట్టుకుందన్నారు. గాంధీకుటుంబం ఎప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు.

## యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### యాదవ గర్జన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్



యాదవ గర్జనలో అభివాదం చేస్తున్న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 8, ప్రభాతవార్త:** యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, యాదవులను ఆర్థికంగా ఆదుకోవాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళ వారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో యాదవ గర్జన పేరుతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నప్పటికీ యాదవుల సమస్యలపై ఎవ్వరూ మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యాదవ కార్పోరేషన్ ఏర్పాటుచేసి, ప్రతి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, అప్పుడే యాదవులు ఉన్నత విద్యలు అభ్యసించటానికి, వృత్తి వ్యాపారాలలో రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా ప్రాతిపదికన యాదవులకు ఎంఎల్ఏ, ఎంపీ మరియు ఇతర నామినేటెడ్ పదవులలో అన్ని రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్గించాలని డిమాండ్ చేశారు. అఃల భారతీయ యాదవ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారానికి కొన్ని వందల బర్లు ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ఇబ్బందులను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న ట్రైన్ సౌకర్యం మళ్లీ కల్పించాలని కోరారు. తెలంగాణలో డైరీలు నడిపిస్తున్న యాదవులకు తెలంగాణ ప్రభుత్వం మూడు ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంశి మోహన్‌యాదవ్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న ఎస్ఎస్‌టి రిజర్వేషన్లు పునరుద్దరించాలని, రెండవ విడత గొర్ల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సమితి హైదరాబాద్ జిల్లా యువజన అధ్యక్షులు మారమెని శ్రీశైలం యాదవ్, రవికిరణ్ యాదవ్, నాగరాజు యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో మొదటి స్థానంలో తెలంగాణ

### సిఇఐఆర్ పోర్టల్‌తో 67.98 శాతం రికవరీ



సిఐడి అధికారుల బృందాన్ని అభినందిస్తున్న డిజిపి అంజనీకుమార్. ఫొటోలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో తెలంగాణ సిఐడి విభాగం దేశంలోనే మొదటి స్థానంలో సాధించి మరో ఘనతను అందుకుంది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రి జిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన 110 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 5038 సెల్‌ఫోన్లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకుని బాధితులకు అందచేశారు. ఇం దులో వెయ్యి ఫోన్లు కేవలం 16 రోజుల్లో నిందితుల నుంచి జప్తు చేసి బాధితులకు అందజేశారు. కాగా సెల్‌ఫోన్ల చోరీ కేసుల విచారణ, ఫోన్ల జప్తు విషయంలో కర్నా టక 54.30 శాతంతో ద్వితీయ స్థానం, ఆంధ్రప్రదేశ్ 50.90 శాతంతో తృతీయ స్థానంలో వున్నాయి. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను గత ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేయడం విదితమే. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చే సిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 55,219 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందు లో గుర్తించేందుకు అవకాశం వున్నవి 11,297గా తేలింది.

ఇదే సమయంలో 5083 ఫోన్లను ఆయా ప్రాంతాలలో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొ త్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 67.98 శాతంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబా ద్‌లో 763 వుండగా, రాచకొండలో 402, వరంగల్, నిజామాబాద్‌లలో 398 చొప్పున సెల్‌ఫోన్లు జప్తు చేశారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవంతంగా అ మలులో సెక్యూరిటీ డిడిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవు తున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

# 'బిసిబంధు' పథకం నిరంతర ప్రక్రియ

● మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మనసున్న ప్రభుత్వానికి మంచి ఆలోచన వస్తే తప్పకుండ మంచి జరుగుతుందని...అడుగకుండానే అన్ని ఇచ్చిన కెసిఆర్ లాంటి నాయకున్ని గుండెల్లో పెట్టుకోవాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బిసి, ఎంబిసి కుల వృత్తులకు ఒకలక్ష రూపాయల గ్రాంట్ రూపంలో 600 మంది లబ్ధిదారులకు మంత్రి కెటిఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ బంధు కింద ఇస్తున్న లక్ష రూపాయలు లోన్ కాదని పూర్తిగా గ్రాంట్ రూపంలో అందజేస్తున్నట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకంలో సొంత స్థలం ఉన్నవారికి 3 లక్షలు ఇవ్వడం జరుగుతుందని నియోజకవర్గానికి 3 వేల మంది లబ్ధిదారులకు వర్తిస్తుందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటు ముందుకు సాగుతున్నామని అయినప్పటికి ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని తెలిపారు. గత 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ వారు చేయలేని పనులు తొమ్మిదేండ్లలో కెసిఆర్ చేసి చూపెట్టారని ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. కరంట్, పింఛన్, మంచినీరు తదితరవాటిని గతంలో ఎందుకు ఇవ్వలేదో ఓట్ల కోసం వచ్చేవారిని నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఓట్లు అనగానే మందు పోస్తారు...పైసలు పంచుతారని తాను మాత్రం మందు పోయలేదని, పైసలు పంచలేదన్నారు. మీ దయ ఉంటే మళ్ళీ గెలుస్తానని వద్దంటే ఇంట్లో కూసుంటానని మంత్రి కెటిఆర్ ప్రకటించారు. మందు, పైసలు పంచే చిల్లర రాజకీయాలు అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. నాలుగు సార్లు గెలిపించారని మళ్ళీ గెలిపిస్తే మంచిగా సేవ చేస్తానని, పేదలను కడుపులో పెట్టుకుని కుల, మత పిచ్చి లేకుండ ఎవరికి ఏం అవసరమో ఆ పనులు చేసే బాధ్యత తనదన్నారు. బిసి బంధు నిరంతర ప్రక్రియ అని ఈ విషయం అందరికి చెప్పాలన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించేవరకు కృషి చేస్తున్నామని మన ప్రభుత్వానికి సిఎం కెసిఆర్ ఉన్నంతవరకు ఢోకా లేదని కెటిఆర్ స్పష్టం చేశారు. బీసీ బంధులోనే మైనారిటీలకు కూడ ఈ పథకాన్ని ఇస్తున్నామని అలాగే గిరిజనులకు కూడ ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. కెసిఆర్ హయంలో రాష్ట్రంలోని 12 లక్షల మంది ఆడబిడ్డలకు పెండ్లిలు జరిగాయని తెలిపారు. కెసిఆర్ కిట్ నుంచి మొదలుకొని పింఛన్ వరకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళ చక్రపాణి, రామతీర్థపు మాదవి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.


డిజిగా పదోన్నతి పొందిన సందర్భంగా సిటీ కొత్వాల్‌ను అభినందిస్తున్న పోలీసు అధికారుల సంఘం నాయకులు

## సిటీ కొత్వాల్‌కు పోలీసు అధికారుల సంఘం నాయకుల అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** డిజిగా పదోన్నతి అందుకున్న సిటీ కొత్వాల్ ఆనంద్‌ను నగర పోలీసు అధికారుల సంఘం నాయకులు మంగళవారం అభినందించారు. కమాండ్ కంట్రోల్‌లోని కొత్వాల్ కార్యాలయంలో కమిషనర్ ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి, పోలీసు సహకార సంఘం కోశాధికారి విక్టర్, ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, జాయింట్ సెక్రటరి శాంతి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## కొత్త సిఐడి అధికారులకు పునశ్చరణ తరగతులు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర సిఐడిలో ఇటీవల జరిగిన బదిలీలలో చేరిన అధికారులకు మంగళవారం నాడు పునశ్చరణ తరగతులు మొదలయ్యాయి. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ పునశ్చరణ తరగతులను డిజిపి అంజనీ కుమార్ ప్రారంభించారు. డిజిపి కార్యాలయంలో ఇవి జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ సిఐడిలో విధి నిర్వహణ ఇతర విభాగాలతో పోలిస్తే భిన్నంగా వుంటుం దని అన్నారు. ఇక్కడ విచారించే ప్రతీకేసు ఎంతో ముఖ్యమైనదిగా వుంటుందని, ఈ నేపథ్యంలో ఎక్కడా చిన్నపాటి నిర్లక్ష్యం కూడా వుండకూడదని ఆయన తెలిపారు. ఆర్థిక నేరాలు, ఫింగర్ ప్రింట్ బ్యూరో, సాధారణ నేరాలు, సైబర్ నేరాలు, ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన నేరాల విచారణ సిఐడిలో ఎక్కువగా వుంటుందని ఆయన వెల్లడించారు.

## వీధివ్యాపారులకు నిర్వహణ మూలధనం రుణాలు

ఆత్మనిర్భర్ నిధి చైతన్య వాహనాలను ప్రారంభించిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** వీధి వ్యాపారులకు జీవనోపాధులు మెరుగుపరిచేందుకు రూ.50000 పూచికత్తులేని రుణాలు పిఎంఎస్‌విఏ నిది నుంచి ఇవ్వడానికి ఎస్ బి ఐ సామాజిక బాధ్యతగా తీసుకొందని బ్యాంకు




హైదరాబాద్ సర్కిల్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రాన్, చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ తెలిపారు. ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకంపై అవగాహన పెంచి చైతన్య పరిచేందుకు మంగళవారం కోటిలోని ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఐదు వాహనాలను జెండా వూపి అమిత్ ప్రారంభించారు. నగరంలో ఈ వాహనాలు సంచారం చేస్తూ వీధి వ్యాపారులకు ఈ పథకం పై అవగాహన కల్పిస్తుందని ఆయన తెలిపారు, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ చిరువీధి వ్యాపారుల జీవితాలను మెరుగు పరిచే అవకాశం వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేబాశిష్ మిత్ర, ఎస్‌ఎంఇబియు డిప్యూటీ జనరల్ మేనేజర్ భువనేశ్వరీ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోండి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరిన

బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుందని, ఈ జాప్యాన్ని నివారించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందుల పడుతునానరన్నారు. రహదారి మరమత్తుకు కేంద్ర నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇచ్చినా పనులను కావాలని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. నిర్మాణ సంస్థ కారణం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## విడియో ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**శంషాబాద్ ఆగస్టు 8, ప్రభాతవార్త :** విడియో ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి ఉన్నదని ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ తగిన నిధులు కూడా మంజూరు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా వీడియో ,ఫోటోగ్రాఫర్ల మహాసభ మంగళవారం శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లిలో జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...వీడియో గ్రాఫీ ఫోటో గ్రఫీ అనేది ఈ రోజుల్లో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నదని ఈ రంగంలో వస్తున్న సరికొత్త టెక్నాలజీని ఉపయోగించుకొని ముందుకు పోవాలని సూచించారు.ఇళ్లల్లో జరిగే చిన్న చిన్న శుభకార్యాల నుండి పెళ్లిళ్ల విందులు సమావేశాలు సభలకు ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫీ ఎంతో ముఖ్యమైనదని వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లు లేనిదే ఏ కార్యక్రమం కూడా చేయలేని పరిస్థితి ఉన్నదని అన్నారు. ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కోసం ఇబ్రహీంపట్నంలో స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో చేవెళ్ల శాసన సభ్యుడు కాలే యాదయ్య,ఎమ్మెల్సీనస యగ్గే మల్లేష్,శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ దూడల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు బోణీ కొట్టిన టీమిండియా

వెస్టిండీస్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం

**గయానా, ఆగస్టు 8:** వెస్టిండీస్‌తో జరుగుతున్న కీలకమైన మూడో టి20లో భారత్ ఎట్టకేలకు లక్ష్యాన్ని ఛేదించి మ్యాచ్‌ను కైవసంచేసుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 17.5 ఓవర్లలో విండీస్ నిర్దేశించిన159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 13 బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లు నష్టానికి 164 పరుగులుచేసి మూడో టి20ని సాధించింది. గడచిన రెండు టి20ల ఓటమితో కుదేలయిపోయిందన్న విమర్శలకు టీమిండియా ఘాటుగా జవాబిచ్చింది. ఏడువికెట్ల తేడాతో విజయం కైవసంచేసుకుంది. బ్యాటర్లు హర్దిక్‌పాండ్య, తిలక్‌వర్మలు చెలరేగడంతో టీమ్ విజయం సులువయింది. హార్దిక్ 20 పరుగులతోను, తిలక్‌వర్మ 49 పరుగులతోను జట్టుస్కోరును పెంచారు. కీలక సమయంలో భారత స్పిన్నర్లు రాణించడంతో గయానా మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను భారత్‌కట్టడిచేసింది. తొలుత బ్యాటింగ్‌చేసిన విండీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికిగాను 159 పరుగులుచేసింది. అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, యుజువేంద్రచాహల్‌లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో విండీస్‌ను కట్టడిచేయగలిగారు. క్రెస్ట్ రోవ్‌మన్‌పావెల్ 19 బంతుల్లో 40 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఒకదశలో విండీస్ 170 పరుగులుచేసేలా కనిపించింది.అయితే కుల్దీప్‌యాదవ్






ఒకే ఓవర్లో డేంజరస్ బ్యాటర్ నికొలస్ పూరన్‌ను 20 పరుగులతోపాటుబ్రాండన్ కింగ్‌ను 42పరుగులవద్ద వికెట్లను తీసి కట్టడిచేసాడు.కుల్దీప్ మూడు వికెట్లు తీస్తే అక్షర్‌పటేల్,ముకేష్‌కుమార్‌లు చెరొక వికెట్‌తీశారు. టీమిండియా బ్యాటర్లలో తిలక్‌వర్మ 49 పరుగులుచేసి అర్థశతకం చేజార్చుకున్నాడు. షెఫర్డ్ వేసిన 16వ ఓవర్‌లో మొదటి బంతికి ఆతడు సిక్స్‌బాదాడు. చివరిబంతిని హార్దిక్ పాండ్య బౌండరీకిపంపాడు. ఇక సెంచరీచేసేలా కనిపించినసూర్యకుమార్‌యాదవ్ 83 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అల్జారీ జోసెఫ్ వేసిన 13వ ఓవర్ రెండో బంతికి సిక్స్ బాదిన ఆతడు ఫుల్‌టాస్‌గా వచ్చినబంతిని భారీ షాట్ ఆడి కింగ్‌కు చిక్కాడు. ఇక టి20 క్రికెట్‌లోకి ప్రవేశించిన యువబ్యాటర్ యశస్విజైస్వాల్ ఒక్కపరుగు మాత్రమేచేసి ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ 11 బంతుల్లో ఆరుపరుగులుచేసి మరోసారి నిరాశపరిచాడు. సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మలు చెలరేగడం వల్లనే 13 బంతులుండగానే లక్ష్యం ఛేదించి సిరీస్‌లో తొలి విజయం నమోదుచేసింది. ఈమ్యాచ్ ఫలితంతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భారత్ బోణీకొట్టింది. తొలిరెండుమ్యాచ్‌ల్లోవెస్టిండీస్ గెలవగా మయామిలో మ్యాచ్‌లోభారత్ గెలిచింది. ప్రస్తుతం 2-1తోవెస్టిండీస్‌ఆధిక్యంతో ఉంది. నాలుగో టెస్టు ఈనెల 12వ తేదీ జరగనున్నది.

# ములుగు ఏరియా ఆసుపత్రిలో నిర్లక్ష్యం!

గాయపడిన మాజీ ఎంపిపి ఆశాడపు దేవేందర్‌ను

ఆసుపత్రిలో అడ్మిషన్ చేసుకోని వైనం

అడ్మిషన్ చేసుకొమ్మని వేడుకున్నా కనికరించని వైద్యుడు

**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యులు ఇలా ఉంటే కింది స్థాయి సిబ్బంది సైతం రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తుండటంతో రోగులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలంటే జంకుతున్నారు. ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో కొంత మంది వైద్యులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ రోగులకు సేవలందిస్తుండగా, మరికొంత మంది వైద్యులు మాత్రం తమ విధుల పట్ల ఎంతో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన అధికారి మాత్రం తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల వైద్యులు గాని, కిందిస్థాయి సిబ్బంది గాని ఎంతో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి సేవలందించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు నిదర్శనం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, ములుగు జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఆశాడపు దేవేందర్ పరిస్థితి. తెలిసిన వివరాల ప్రకారం.., రామంజపురం శివారులోని నారాయణ గిరి పల్లె గ్రామానికి చెందిన ఆశాడపు దేవేందర్ గత నాలుగు రోజుల క్రితం తన ఇంటివద్ద కాంపౌండ్ వాల్ పనిచేస్తుండగా ఇటుక కాలుమీద పడి కాలు జారీ మలుచుకపోయింది. కాలుకు మామూలుగా దెబ్బ తగిలిందని అనుకున్న తను స్థానిక వైద్యుడిని ఆశ్రయించి చికిత్స చేయించుకున్న తగ్గలేదు. దీనితో కాలు వాపు ఎక్కి బాధా ఎక్కువ కావడంతో ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ఆయన చికిత్స కోసంములుగు ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. అప్పటికి ఆర్థోపెడిక్ డాక్టర్ విధులకు రాకపోవడంతో అవస్థ ఎక్కువగా అవుతుండటంతో ఓపి డాక్టర్‌ను కలిసి ఎక్స్‌రే తీయించగా కాలు విరిగినట్లు రిపోర్టు వచ్చింది. ఉదయం నిర్దేశిత సమయంలో విధులకు రావాల్సిన ఆర్థోపెడిక్ డాక్టర్ 11.15 నిమిషాలకు ఆసుపత్రికి వచ్చాడు. అప్పటికే ఆర్థో రోగులు చాలా మంది ఉండటంతో దేవేందర్ కాలు అవస్త ఉంది సార్, అని చెప్పినా కూడా సదరు డాక్టరు స్పందించక పోగా లైన్‌లో రావాలని, దురుసుగా ప్రవర్తించాడు. అనంతరం పరీక్షించిన డాక్టర్ ఆరోగ్య శ్రీ కౌంటర్ వద్దకెళ్లి రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని రమ్మని చెప్పగా విరిగిన కాలు అవస్థతతోనే వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకొని తిరిగి డాక్టర్ వద్దకు పోగా, మళ్లీ కేర్ షీట్ రాయించుకొని రాపో అని పంపించాడు. అక్కడికి వెళ్లి నర్సులను అడుగ్గా మేమేందుకు కేర్‌షీట్ రాస్తం డాక్టర్ రాస్తాడు కదా అనడంతో బాధితుడు తిరిగి మళ్లీ అవస్థతోనే డాక్టర్ వద్దకు వచ్చి ఏమిటీ సార్, ఎందుకు ఇలా ఇబ్బంది పెడుతున్నారని అడగ్గా, కట్టుకట్టే గది రూం నెంబర్ 19 వద్దకు వెళ్లు అని చెప్పగా దేవేందర్ నానా యాతనపడుతూ రూం నెంబర్ 19 కు వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత వచ్చిన డాక్టర్ కాలును పరీక్షించి సిమెంట్ పట్టి వేసి ఇంటికి వెళ్లిపోండని అన్నాడు. కాలు విరిగి నడవలేని స్థితిలో బాధతో ఉన్న పేషంట్‌ను ఆసుపత్రిలో కనీసం వారం రోజులైన ఇన్‌పెషంట్‌గా ఉంచుకొని చికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే డాక్టర్‌ను బాధితుడు కాలు విరిగి ఉంది, అవస్త అవుతుంది, ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోండని ప్రాథేయపడినా పట్టించుకోకుండా బెడ్లు ఖాళీ లేవని ఇంటికి వెళ్లిపోమ్మని దబాయించాడు. చేసేది ఏమిలేక కారు తెప్పించుకొని అందులో ఎక్కి ఆసుపత్రి బయటకు రాగా డ్రైవర్ కారును రోడ్డు ప్రక్కన ఆపి బ్రెడ్డు, పండ్లు తీసుకు వచ్చేందుకు వెళ్లాడు. పేషంట్ మాత్రం కారులలోనే ఉన్నాడు. ఇదే సమయంలో కారు ఇంజన్‌లో మంటలు చెలరేగి మంటలు ఎగిసి పడటంతో చుట్టు ప్రక్కల ఉన్న ఆటో డ్రైవర్లు గమనించి కారులో నుండి దేవేందర్‌ను బయటకు తీశారు. విషయం తెలుసుకొని ములుగు సిఐ రంజిత్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి వచ్చి మంటలు ఆర్పించి పేషంట్‌ను ఆటో మాట్లాడి నారాయణగిరి పల్లెకి పంపించాడు. ప్రస్తుతం సదరు పేషంట్‌కు సరైన వైద్యం లేక అవస్థలు పడుతున్నాడు. అదృష్టం బాగుండి ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు. స్థానికులు, పోలీసులు స్పందించి కారులో నుండి పేషంట్‌ను బయటకు తీయకుంటే ప్రాణాలు పోతే ఎవరు బాధ్యులని కుటుంబ సభ్యులు వైద్యశాఖ ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రి రికార్డు ప్రకారం పేషంట్ ఆసుపత్రిలోనే ఉండాలి, కాని డాక్టర్ తీరుతో పేషంట్‌ను ఇంటికి పంపించడం ఎంత వరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో తన అవస్థను, డాక్టరు వ్యవహరించిన తీరును, ఆసుపత్రి నుండి బయటకు పంపించిన విషయాన్ని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ దృష్టికి తీసుకువెళ్లినా ఆయన స్పందించలేదని దేవేందర్ తెలిపారు.



# మాదకద్రవ్యాలు తరలిస్తున్న ముఠా అరెస్ట్

ఎండుగంజాయి, కెటామైన్ డ్రగ్స్ స్వాధీనం

నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**పేట్‌బషీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గుట్టుచప్పుడు కాకుండా మత్తుపదార్థాలను తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠాను బాలానగర్ జోన్ ఎస్‌వోటి, మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద ఎండుగంజాయి, కెటామైన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ డిసిపి శబరీష్ వెల్లడించారు. ఈనెల 7న సాయంత్రం కెటామైన్ ఎన్‌డిపిఎస్ డ్రగ్స్‌తో పాటు ఎండుగంజాయిని అంతరాష్ట్ర ముఠా సభ్యులు ఒరిస్సా నుండి హైదరాబాద్‌కు ఆర్టీసి బస్సులతో తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌వోటి, మేడ్చల్ పోలీసులు కండ్లకోయ ఆక్సిజన్‌పార్క్ వద్ద పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు. నిందితులు ఒరిస్సాకు చెందిన ఉమాశంకర్‌రావు(34), ఏపిలోని ఈస్ట్‌గోదావరికి చెందిన శ్యాముల్‌బాబు(32), పిల్లి వెంకటరమణ(38) వట్టిపులుసు సూర్య(42), నాగవెంకటధర్మరావు(32), డి.శ్రీనివాస్(40), మియాపూర్‌కు చెందిన నిగితపూడి శ్రీనివాసరావు(32)లతో పాటు పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు శ్రీరామ్, జేనాలు ఒరిస్సా నుండి డ్రగ్స్, ఎండుగంజాయిని దిగుమతి చేసి నగరంలోని ఆయా ఏరియాల్లో అమ్మకాలు చేస్తూ డబ్బులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు

సంపాదించేందుకు ఇదే వ్యాపారంగా పెట్టుకున్నారన్నారు. నిందితులంతా గతంలో డ్రగ్స్‌కేసులో పాతనేరుస్తులే అని, వారి వద్ద లభించిన 130గ్రాముల కెటామైన్, 10.5కిలోల ఎండుగంజాయి, ఎనిమిది సెల్‌ఫోన్లు సుమారు రూ,8.50లక్షల విలువ చేస్తే సొత్తును స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన డ్రగ్స్ వంటి మత్తు పధార్థాలు ఎక్కడైనా క్రయవిక్రయాలు జరిపితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐ బిఎన్‌ఎస్‌రెడ్డి, ఎస్‌వోటి పోలీసులు పాల్గొన్నారు.

## లాండ్ బ్రోకర్‌గా మారిన సర్కార్

సిఎం కెసిఆర్‌కు చట్టసభలపై విశ్వాసం లేదు

రియల్ ఎస్టేట్ పడిపోలేదని

చెప్పేందుకు ప్రచారం: ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపైన చర్చావేదికలు అసెంబ్లీ, పార్లమెంటు అని అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయంటే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతాయని ఆశపడతారని కానీ అలా ఇటీవల అసెంబ్లీ సమావేశాలు అలా జరగలేదని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు ఇంద్రసేనారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, తర్క నరసింహ, రాణి రుద్రమలతో కలిసి మాట్లాడారు. సిఎం కెసిఆర్‌కు చట్ట సభల మీద విశ్వాసం తగ్గిందని చెప్పడానికి ఈ అసెంబ్లీ సమావేశాలే సాక్ష్యం అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాలు కేవలం 11 రోజులు మాత్రమే జరిగాయన్నారు. ఒక రోజు సంతాప నప్రకటన తీసేస్తే మూడు రోజులు మాత్రమే జరిగాయని, మళ్లీ సమావేశాలు జరిగే అవకాశం లేదని స్పీకర్ చెప్పకనే చెప్పారన్నారు. ఈ సంవత్సరం శాసనసభ సిట్టింగ్ రోజులు కేవలం 14 మాత్రమే అన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉన్ననప్పుడు బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 15వ తేది నుంచి మార్చి 31వ తేది వరకు 45 రోజుల పాటు జరిగేవని, వర్షాకాల సమావేశాలు 15 రోజులు, శీతాకాల సమావేశాలు 15 రోజులు, మొత్తం 65 రోజులు పాటు సమావేశాలు జరిగేవన్నారు.

ధరణి పేదల కోసం కాదు, పెద్ద కోసం హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాల కలెక్టర్లకు టార్గెట్ పెట్టారన్నారు. ఎమ్మెల్యేంటే నియోజకవర్గాల్లో ఉంటూ పోలీసు స్టేషన్‌లకు ఫోన్ చేసే వాల్లుగా మార్చారన్నారు. అసెంబ్లీలో కేవల నాలు పార్టీలు ఉన్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో 15 పార్టీలు ఉండేవన్నారు. అన్ని పార్టీలతో బిఏసి సమావేశం నిర్వహించే వారు అన్నారు. లోకసత్తా నుంచి జయప్రకాష్‌నారయణ ఒక్కరే ఉన్నాకూడా బిఏసిలో పాల్గొనే వారు అన్నారు. నేడు జాతీయ పార్టీగా ఉన్న బిజెపికి ఆహ్వానం అందలేదన్నారు. బిజెపి సభ్యులకు అసెంబ్లీలో ఒక గది కేటాయించాలని వేడుకున్నా పట్టించుకోలేదన్నారు. సభ సజావుగా సాగిందని అధికార పార్టీ నేతలు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. సభలో స్పీకర్ మాపై కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రభుత్వాన్ని అధికార పార్టీ సభ్యులకంటే ఎంఐఎం సభ్యులు పొగడటం జుగుస్సాకరంగా ఉందన్నారు. ప్రజల, ప్రజాస్వామ్యం, చట్టసభలపై బిఆర్‌ఎస్ నేతలకు నమ్మకం లేదన్నారు. వరదల్లో 41 మంది కొట్టుకుపోయినా సభలో కనీసం సంతాపం తెలుపలేదన్నారు. రానున్న ఎన్నికల్లో 109 సీట్లు గెలుస్తామని సిఎం కెసిఆర్ అహంకారంతో చెబుతున్నారన్నారు. మూడు రోజులు సభ జరిగితే ఒక రోజు హరీష్‌రావు, రెండో రోజు కెటిఆర్, మూడో రోజు కెసిఆర్ ప్రతిపక్షాలపై దాడి చేయడానికి సరిపోయిందన్నారు. బడ్జెట్ పెరుగుతుందని, కేటాయింపులు తగ్గుతున్నాయన్నారు. కొన్ని శాఖలకు కేటాయింపులు ఉన్నా ఖర్చు చేయడం లేదన్నారు. రైతుల తీసుకున్న రుణాలకు రూ.13వేల కోట్ల నుంచి రూ.14వేల కోట్ల వడ్డీ పెరిగిపోయిందన్నారు. భూములు అమ్మవద్దని నాడు అసెంబ్లీలో ప్లకార్డు పట్టుకుని ఆందోళన చేశామని, నేడు భూములు ఎలా అమ్ముతున్నారన్నారు. ప్రచారం కోసమే ఎకరా రూ.100కోట్ల అని చెబుతున్నారన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోలేదని చెప్పేందుకు ఇలా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం లాండ్ బ్రోకర్‌గా మారిందన్నారు.

**ఢిల్లీకి ఈటల రాజేందర్**

బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బిజెపి అగ్రనేతలతో సమావేశం కానున్నట్ల సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులపై, పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది.

## గద్దర్ మరణంపై సిఎం కెసిఆర్ రాజకీయం చేయడం తగదు

నాలుగు విప్లవ సంస్థల ప్రతినిధుల విమర్శ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్ మరణం, అంత్యక్రియల విషయంలో సిఎం కెసిఆర్ రాజకీయం చేయడాన్ని నాలుగు విప్లవ సంస్థలు సం యుక్తంగా ఖండించాయి. ఈ మేరకు సిపిఐ (ఎంఎల్) జాతీయ కార్యదర్శి మల్లే పల్లి ప్రభాకర్, సిపిఐ (ఎంఎల్) ప్రతిఘటన కేంద్ర కార్యదర్శి షేక్ షావలి, సిపిఐ (ఎంఎ ల్) బహుజన ప్రజారాజ్యం ఎపి కార్యదర్శి అనిశెట్టి రాము, సిపిఐ (ఎంఎల్) రాంచంద్రన్ గ్రూప్ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారా యణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గద్దర్ మరణం అన్నివర్గాల వారిని శోకంలో ముం చిందని అన్నారు. అయితే గద్దర్ మరణంలో కెసిఆర్ రాజకీయం చేయడం సరైంది కాదని వారు తెలిపారు. ఏడుసార్లు ఎంఎల్ఏగా గెలిచి చనిపోయిన సమయంలో కూడా బిఆర్‌ఎస్ శాసనసభ్యుడుగా వున్న దళితుడైన సాయన్న భౌతిక కాయానికి అధికార లాంఛనాలతో అం త్యక్రియలు నిర్వహించాలని తెలంగాణ సమాజం కోరితే సర్కారు పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు. గద్దర్ చనిపోతే ఆయన మృతదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రి యలు నిర్వహించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించడం వెనుక రాజకీయ కారణాలున్నాయని వెల్లడించారు.

## రెవెన్యూ శాఖలో భారీగా పదోన్నతులు

ఒకేసారి 169 మంది డిటిలకు

తహసీల్దార్లుగా ప్రమోషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** రెవెన్యూ శాఖలో పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. వరుసగా పదోన్నతులు, బదలీలతో ఈ శాఖలో సంస్కరణలు వేగంగా జరుగుతున్నాయి. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాయబ్ తహశీల్దార్లకు పదోన్నతులు కల్పించారు. మంగళవారం సిసిఎల్‌ఏ అధ్యక్షతన సమావేశమైన పదోన్నతుల కమిటీ 169 మంది డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించింది. 2016-17 పానల్ ఇయర్‌కు సంబంధించిన నాయబ్ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతులు రావడం పట్ల రెవెన్యూ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ఈ సందర్భంగా టెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్‌కుమార్,టెసా రాష్ట్ర బృందం సిసిఎల్‌ఏ రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో 100 మంది డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులతో రెవెన్యూ శాఖలో కింద నుంచి పైకి అన్ని స్థాయిలో పదోన్నతుల ఛానల్ కదిలిందని, మంగళవారంనాడు 169 మంది డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పించారని తెలిపారు. తర్వాత 200 పైగా సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా అదే స్థాయిలో జూనియర్ అసిస్టెంట్లు,ఆఫీస్ సబార్డినేట్లకు పదోన్నతులు కల్పించనున్నారని టెసా వెల్లడించింది. రెవెన్యూలో ప్రమోషన్లకు ఆదేశించిన సిఎం కెసిఆర్,సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్‌కు టెసా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్‌సి23 మూవీ ప్రీప్రొడక్షన్ విశేషాలు

## 'ది ఫస్ట్ కట్ డాక్యుమెంటేషన్' పేరుతో డాక్యుమెంటరీ

యదార్థ సంఘటనల ఆధారంగా, రియల్ లొకేషన్లలో రూపొందించే చిత్రాలు ప్రీ ప్రొడక్షన్ చాలా ముఖ్యం. నాగచైతన్య 23వ చిత్రానికి చందూ మొంఏటి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించటానికి ఈమేరకు మేకర్స్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. అందుకోసం కొత్త విధానం అనుసరించారు. ప్రీప్రొడక్షన్‌ను ప్రారంభించటానికి ఎన్‌సి23 టీం కోస్తాంధ్రలో పర్యటించింది. శ్రీకాకుళంలోని కె మత్స్యలేశం గ్రామాన్ని సందర్శించింది. నిర్మాత బన్నీవాస్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో కూర్చొని ఈ కథను రూపొందించటం కాదని దర్శకుడు భావించారని అన్నారు. నేరుగా ఇక్కడికి వచ్చి ఇక్కడ ప్రజలు, వాతావరణాన్ని అధ్యయనం చేస్తూ చాలా జాగ్రత్తలు తీసుకుని ప్రీ ప్రొడక్షన్‌ను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. దర్శకుడు



చందూ మొండేటి మాట్లాడుతూ, ఈ గ్రామానికి వచ్చి ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను పరిశీలించిన తర్వాత మా ప్రీప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయని తెలిపారు. హీరో నాగచైతన్య మాట్లాడుతూ, ఈచిత్రంలోని పాత్రలన్నింటినీ కలిపి, వారి బాడీ లాంగ్వేజ్, పల్లె పరిస్థితులు, వారి జీవనశైలిని అర్థంచేసుకోవటానికి ఇక్కడికి రావటం జరిగిందన్నారు.. ఈచిత్రాన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకువెళ్లి, మత్స్యకారుల వర్క్‌లైఫ్‌ను అర్థం చేసుకోవటానికి ఎన్‌సి23 టీం సముద్రంలోకి వెళ్లింది. ఈ మొత్తం ప్రయాణాన్ని 'ది ఫస్ట్ కట్ డాక్యుమెంటేషన్' అనే డాక్యుమెంటరీగా ప్రజెంట్ చేశారు. ఇది ఒక ఎక్సయిటింగ్ జర్నీ అని అంటున్నారు. టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేనవిధంగా, ఒక హీరో షూటింగ్ ప్రారంభించే ముందు లొకేషన్లను సందర్శించటం, అక్కడి ప్రజలతో మాట్లాడటం చూస్తుంటే నాగచైతన్య ప్రీ ప్రొడక్షన్ పనుల్లో పాల్గొంటూ ఈ ప్రాజెక్టుపై తన ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారని తెలుస్తోంది.

# నాని 'దసరా' 100 రోజుల షీల్డుల వేడుక

నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ 'దసరా' 2023 జనవరి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ఈచిత్రం సంచలన విజయం సాధించిన సక్సెస్‌ఫుల్‌గా 100 రోజులను పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా మేకర్స్ యూనిట్,




డిస్ట్రిబ్యూటర్లకు షీల్డ్‌లను అందించారు. హీరో నానితోపాటు ఈగ్రాండ్ ఈవెంట్‌లో నిర్మాతలు అనిల్ సుంకర, నాగవంశీ, సాహు గారపాటి, గోపీ ఆచంట పాల్గొన్నారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించారు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించింది. ఇంకా ఈమూవీలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, షైన్ టామ్ చాకో, సాయికుమార్ కీలక పాత్రల్లో నటించారు. సంతోష్ నారాయణ్ సెన్సేషనల్ ఆల్బమ్ అందించిన సంగతి తెలిసిందే.

# నన్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రారంభం

నన్బన్ ఎంటర్‌టైన్‌మెంట్, నన్బన్ ఆర్ట్స్, కల్చరల్ స్టడీ అండ్‌ట్రెజరీ సెంటర్‌ను చెన్నై ట్రేడ్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో పలువురు సెలబ్రిటీలు, సినీతారలు పాల్గొన్నారు. నన్బన్ గ్రూప్ ఆధ్వర్యంలో అవార్డుల వేడుకను జరిపారు. మహతి అకాడమీ నుంచి కొం




దరు విద్యార్థులు ప్రార్థనా గీతం ఆలపించారు. సంస్థ సహ వ్యవస్థాపకుడు మణివన్నన్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న అరి అర్జునన్, సంస్థ వ్యవస్థాపకుడు గోపాల కృష్ణన్, ఇంటర్నేషనల్ హెడ్ నరైన్ రామస్వామి, నన్బన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రారంబించిన ప్రముఖ నటుడు నాజర్, రైటర్ ఆదివుమది, పిసి శ్రీరామ్, ముత్తురాజ్, చేరన్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఫ్యాన్స్‌కు టచ్‌లోనే..



తెలుగు ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా... 'జాతిరత్నాలు' మూవీతో హీరోయిన్‌గా పరిచయమైన సంగతి తెలిసిందే..మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది.. అప్పట్లో రవితేజ సరసన నటించిన ఈ భామ ప్రస్తుతం రెండు, మూడు చిత్రాల్లో నటిస్తోంది.. ఒక వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు సోషల్‌మీడియాలో ఎక్కువగా కనిస్తోంది..ఇటీవల రెగ్యులర్‌గా పలు కార్యక్రమాల్లో పాల్గొనటంతోపాటు, ఫొటోషూట్స్‌తో అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఈ హాట్ బ్యూటీ చీరకట్టులో తళుక్కున మెరిసింది. ఫ్యాన్స్ ఊరుకూంటారా..? అంతే ఈ ఫొటోలను తెగవైరల్ చేస్తున్నారు.

# చరిత్రను తిరగరాసినట్టుగా అన్పించింది

## 'వాల్తేరు వీరయ్య' 200 రోజుల షీల్డుల వేడుకలో చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి 'వాల్తేరు వీరయ్య' ..రవితేజతో కలిసి నటించిన చిత్రమిది. 2023 సంక్రాంతికి విడుదలై టాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. బాబీ కొల్లి దర్శకత్వం వహించారు. ఈచిత్రం థియేటర్లలో విజయవంతంగా 200 రోజులు పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా టీం మొత్తానికి, డిస్ట్రిబ్యూటర్లలకు షీల్డులు అందించారు. మెగాస్టార్ చిరంజీవి, రవితేజ పాల్గొన్నారు. దర్శకులు హరీశ్ శంకర్, గోపీచంద్ మలినేని , బుచ్చిబాబు సాన హాజరయ్యారు. చిరంజీవి మాట్లాడుతూ, ఒకపుడు సినిమాలు 100, 175 రోజులు , 200 రోజులు, సిల్వర్ జూబ్లీ ఆడేవి.. ఇపుడు రెండు వారాల్లో అటు, ఇటు తేలిపోతుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో వాల్తేరు వీరయ్య 200 రోజులు ప్రదర్శించటం ఆనందంగా ఉందన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేస్తే మళ్లీ ఇలాంటి రోజు వస్తుందనటానికి ఇది నిదర్శనం అన్నారు. చరిత్రను తిరగరాసినట్టుగా అన్పిస్తోందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్‌గారు, రవిగారు చెర్రీగారికి నా హృదయపూర్వక అభినం దనలు అని తెలిపారు. తమ్ముడు రవితేజ ఈసినిమా ఒప్పుకో వటం అనేది ఈసినిమా మరోస్థాయికి వెళ్లటానికి కారణం అన్నారు.. ఎక్కువ సినిమాలు చేస్తే ఎక్కువ మందిని ఉపాధి లభిస్తుందన్నారు. ఈచిత్రానికి పనిచేసిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. రవితేజ మాట్లాడుతూ, ఇలాంటి వేడుక




చాలా ఏళ్ల తర్వాత జరిగిందన్నారు. చాలా కొత్తగా ఉందన్నారు. టీం అందరికీ అభినందనలు అన్నారు. దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, మెగాస్టార్‌తో సినిమా చేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఫ్యాన్స్ తరపున నా కుటుంబం తరపున అన్నయ్యకు థాంక్స్ అన్నారు. నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ మేం ఎన్ని సినిమాలు, విజయాలు అందుకున్నప్పటికీ చిరంజీవిగారితో సినిమా చేయటం ఒక పరిపూర్ణత వచ్చిందన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఇంతకంటే ఏం కోరుకోలేమని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన మెగాస్టార్‌కు కృతజ్ఞతలు అని అన్నారు.





# ఇక మరింత వైల్డ్‌గా...



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజా చిత్రం 'పుష్ప-2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. బన్నీ, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.. మొదటి భాగం పుష్ప సాధించిన విజయంతోఇపుడు యూనిట్ దానికి సీక్వెల్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కి స్తోంది.. ఈమేరకు చాలా కఠోరంగా శ్రమిస్తున్నారు. రెండో భాగానికి సంబంధించిన స్క్రిప్టును మరితం మెరుగుపరిచి ప్రతి సన్నివేశాన్ని మరింత వవర్‌ఫుల్‌గా తెరపైకి తీసుకొచ్చేందుకు సుకుమార్ కృషిచేస్తున్నారు. ఈచిత్రంలో విలన్స్‌ను మరింత పవర్ ఫుల్‌గా చూపేందుకు కసరత్తు చేస్తున్నారు.. నటుడు ఫాహద్ ఫాజిల్ మొదటి పార్ట్‌లో విలన్ వేషంతో ఎలా అయితే ఆకట్టుకునాడ్రో దానికి రెట్టింపుగా ఇపుడు భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర ఇపుడు మరింత వైల్డ్‌గా ఉండబోతోందని తెలు స్తోంది. కాగా ఫాహద్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ప్రత్యేక పోస్టర్‌ను విడుదలచేశారు. బర్త్‌డే విషెస్ అని పేర్కొంటూ భన్వర్‌సింగ్ షేకవత్ ఈసారి మరింత రఫ్‌గా కన్పించబోతున్నట్టు హింట్ ఇవ్వటం విశేషం. ఈ లుక్‌లో ఫహద్ డిఫరెంట్‌గా కన్పిస్తూ ఆకట్టుకున్నారు. ఈచిత్రం షూటింగ్ ఈ ఏడాది ముగింపుకల్లా పూర్తిచేయనున్నారు. సమ్మర్ విడుదలకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

# హాలీవుడ్‌లోకి అందాల భామ ఎంట్రీ



బాలీవుడ్ ముద్దుగుమ్మ ఆలియా భట్.. ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో గ్లోబల్‌స్టార్‌గా ఎదిగింది. ఈమూవీ లో ఆమె పాత్ర నిడివి తక్కువైనా తన పరిధి మేరకు నటించి మెప్పించింది.. ఇపుడు ఆలి యా హాలీవుడ్‌లోకి కూడ ఎంట్రీ ఇవ్వబోతోంది.. 'హార్ట్ ఆఫ్ స్టోన్' మూవీలో నటిస్తోంది. ఇందులో హాలీవుడ్ నటుడు గాల్ గాడోట్, జామీ డోర్నర్లతో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది.. ఈ నెల 11న ఈ చిత్రం రిలీజ్‌కు రాబోతోంది.. మూవీకి సంబంధించిన ప్రమోషన్లలో ఆమె పాల్గొంటోంది. ఇందులో భాగంగా ఆమె తెలుగులో మాట్లాడి ఆశ్చర్యపరిచింది.. తెలుగులో మాట్లాడటమే కాదు, వండర్ ఉమెన్ గాల్ గాడోట్‌కు కూడ తెలుగు నేర్పించింది.. తెలుగులో ఆమెకొచ్చిన అందరికీ నమస్కారం, అందరికీ ముద్దులు ,. ఈ రెండు ముక్కలుగానే గాడోట్‌కు మాట్లాడటం నేర్పించిందట.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# అనుకున్న టైంకే..ఎక్కడా ఆగేది లేదు



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ తాజాగా నటిస్తున్న భారీ చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి.. ఈ మూవీ స్క్రిప్టు దశ నుంచే పలు మార్పులతో పలు మార్లు ఆలస్యం అవుతూ వచ్చింది. దర్శకుడు హరీష్ శంకర్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తదనంతరం పవన్ రాజకీయ కార్యక్రమాల్లో బిజీ అవటం ఒకింత జాప్యం చోటుచేసుకుంది.. షూటింగ్‌పై కథనాలు వస్తుండటంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని ఒకింత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈచ్త్రిరం ఏమాత్రం ఆగిపోలేదని, త్వరలోనే ట్రాక్ లోకి ముందుకెళ్తుందన్నారు. యాక్షన్ థ్రిల్లింగ్ సినిమాగా రాబోతోంది.. తప్పకుండా వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నా యని తేల్చిచెప్పేశారు. అప్పటికీ ఆలస్యమైతే తప్పకుండా సమ్మర్‌కు వచ్చేలా చర్యలు తీసుకుంటా మన్నారు. దీంతో అభి మానులకు ఈ ప్రకటన ఊరట నిచ్చేలా ఉంది. ఈసినిమాలో పొలిటికల్ సెటైర్స్ చాలా పవర్ ఫుల్‌గా ఉంటాయని తెలిసింది.. ఈచిత్రాన్ని త్వరలో పూర్తిచేయాలని దర్శకుడు కసరత్తు చేస్తున్నారు .ఈచిత్రాన్ని ముఖ్యంగా వచ్చే ఎన్నికల ముందుగానే రిలీజ్ చేయాలని కృతనిశ్చయంతో ఉన్నట్టు తెలిసింది.

# 'తెలుగింటి సంస్కృతి' మ్యూజిక్ వీడియో



ఎన్నో సూపర్‌హిట్ చిత్రాల్లో నటించి గుర్తింపు పొందిన ప్రశాంతి హారతి పెళ్లిచేసుకుని అమెరికా లో సెటిల్ అయ్యారు.. అక్కడ ఆమె ఓంకార అనే కూచిపూడి డ్యాన్స్‌స్కూల్ ప్రారంభించారు. ప్రశాంతి హారతి వద్దనే ఆమె కూతురు తాన్య హారతి కూచిపూడి డ్యాన్స్ నేర్చుకున్నారు. తాన్య హారతి ప్రధాన పాత్రలో తెలుగింటి సంస్కృతి పేరుతో మ్యూజిక్ వీడియోను ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్య కాన్సెప్ట్ తయారుచేసి రూపొందించారు.. కిరణ్ గుడిపూడి ఈ వీడియోలో మరో లీడ్‌రోల్ ఏశారు. ఇటీవల దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులమీదుగా విడుదల చేసిన తెలుగింటి సంస్కృతి మ్యూజిక్ వీడియోకు లక్షలాది వ్యూస్ వస్తున్నాయి.. రాధాకృష్ణ హారతి నిర్మాతగా వ్యవహరించారు.

# మెగాస్టార్‌తో మూవీ చేయటం నా డ్రీమ్

**మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 11న విడుదల కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు మెహర్ రమేష్ మీడియాతో మాట్లాడారు.**

**చాలా గ్యాప్ తర్వాత ఫస్‌డే మైక్ పట్టుకున్నపుడు ఎలా అన్పించింది?**

భోళాశంకర్ షూటింగ్ 2021 నవంబర్ 15న ప్రారంభించాం... మొదటి రోజే దాదాపు ఏడువందల మంది జూనియర్ ఆర్టిస్టులు, భారీసెట్‌లో మెగాలెవల్ సినిమా స్టార్ట్‌చేశాం.. అన్నయ్యను డైరెక్టు చేయటం ఒక డ్రీమ్.. ఇప్పటికీ ఆ డ్రీంలోనే ఉన్నాను. ఆగస్టు 11న రిలీజ్ అవుతుంది.. చిన్నప్పటి నుంచి అయ్యని, ఆయన సినిమాలను చూసి పెరిగాను. ఆయన్ని ఇలా చూపించాలని ప్రతి క్షణం తపనపడుతూ ఈసినిమా తీశాం... అన్నయ్య ఇచ్చిన ఎనర్జీతో సినిమా మొత్తం అదిరిపో యింది.. ఆయన కూడ చాలా ఎంజాయ్ చేశారు.. దర్శకుడికి ఏంకావాలో అన్నయ్యకు బాగా తెలుసు..



**ఈసినిమా ఒక పిక్నిక్‌లా జరిగిందని మెగాస్టార్ అన్నారు... అలాంటి వాతావరణం ఎలా క్రియేట్ చేశారు?**

అన్నయ్య సెట్‌లో ఉంటేనే ఒక పిక్నిక్‌లా ఉంటుంది. ఆయన కార్వాన్‌లోకి కూడ వెళ్లరు. సెట్‌లోనే అందరితో సరదాగా ఉంటారు. ఈసినిమాను చాలా ఎంజాయ్ చేస్తూ చేశారు.. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఫస్ట్‌గా చేశావ్ అన్నారు. 120 వర్కింగ్ డేస్ అంతా పిక్నిక్‌లా జరిగింది.

**మెగాస్టార్ ఎలాంటి సూచనలు, సలహాలు ఇచ్చారు?**


సినిమా విషయంలో అన్నయ్య సలహాలు సూచనలు కచ్చితంగా ఉంటాయి. రీమేక్ సినిమా అయినప్పటికీ ఆయనికి నచ్చితేనే ఆమోదముద్ర పడుతుంది... ఏదైనా కొత్తగా చేస్తే చాలా చక్కగా ప్రశంసిస్తారు. చాలా విలువైన ఇన్‌పుట్స్ ఇస్తారు.

**ఈ పదేళ్లలో మా దగ్గరికి మంచి కథలు రాలేదా? గ్యాప్ రావటానికి కారణం?**

కొన్ని కథలు చేసుకున్నాను.. అయితే అన్నయ్య కమ్‌బ్యాక్ ఇచ్చిన తర్వాత ఆయనతోనే చేయాలని నిర్ణయించుకున్నా. మన కమ్‌బ్యాక్ కూడ అన్నయ్యతోనే అనుకున్నాను. (నవ్వుతూ), అందుకే షాడోలో ఉన్న నాపై మెగా లైట్ పడిందని ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చెప్పాను.

**రీమేక్ అంటే రిస్క్ కదా.. ఈరిస్క్ ఎలా తీసుకున్నారు?**

రిస్క్ కంటే బిగ్ టాస్క్ అనుకున్నాం.. బిల్లా కూడ టాస్కే.. ప్రభాస్‌ను ఎలా చూపించాలనేది నా బేక్.. అలాగే భోళాశంకర్ కూడ రీమేక్ చేయటం పెద్ద టాస్కే... ఒక పెద్ద సక్సెస్ అయినదానిని కరెక్టుగా తీయటంతోపాటు జనాలకు నచ్చేలా తీయాలి.. భోళాశంకర్‌ను ప్రేక్షకులకు నచ్చేలా చేశాం.. చిరంజీవిగారి సినిమా నంచి కావాల్సిన అన్ని అంశాలు భోళాశంకర్‌లో ఉంటాయి.. అడిషనల్‌గా చిరు లీక్స్ ద్వారా వచ్చిన పవర్‌స్టార్ గారి మేనరిజమ్ కూడ (నవ్వుతూ) అన్నయ్యపై ఉన్న ప్రేమ అభిమానం చూపించటానికి ఈ కథ నాకోసం ఎదురుచూసింది.



ప్రపంచమంతా టెక్నాలజీ మయం అయిపోయింది. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ వివిధ కారణాలతో నిరంతరాయంగా కంప్యూటర్/మొబైల్‌కు కళ్లప్పగించేస్తే కళ్ల అందం, ఆరోగ్యం దెబ్బ తినడం ఖాయం. చాలామందిలో ఇది కంటి అలసటకు, కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడడానికి కారణమవుతుంది. మరి, ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో చూద్దాం రండి.

# కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే..

**ఈ చిట్కాలు పాటించండి....**

- 20-20-20 సూత్రాన్ని తప్పనిసరిగా పాటించండి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకన్ల విరామం తీసుకోండి. ఆ సమయంలో 20 మీటర్ల దూరంలో ఉన్న వస్తువుపై మీ దృష్టిని కేంద్రీకరించండి. లేదా గంటకు అయిదు నిమిషాల పాటు మీ కళ్లకు తగినంత విశ్రాంతినివ్వండి



- విశ్రాంతి తీసుకొనే సమయంలో కళ్లను సవ్య, అపసవ్య దిశాల్లో గుండ్రంగా తిప్పాలి. లేదంటే కళ్లను మూసి ఉంచాలి.
- చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తూ ఉంటారు. ఇలా చేస్తే కళ్లు పొడిబారి, మంట పెడతాయి. అందుకే తరచుగా రెప్పలు వాల్చుతూ ఉండాలి. ఒకవేళ కళ్లు తరచూ పొడిబారుతూ ఉంటే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించి ఐడ్రాప్స్ తీసుకోవడం మంచిది.
- కళ్లు, మానిటర్ ఒకే ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల కళ్లు ఎటువంటి ఒత్తిడికి గురవ్వవు.
- కళ్లకు, కంప్యూటర్ స్క్రీన్‌కు మధ్య కనీసం 22 నుంచి 28 అంగుళాల దూరం ఉండాలి.
- దుమ్ము, ధూళి లేకుండా స్క్రీన్‌ను తరచూ శుభ్రం చేసుకోవాలి.
- మానిటర్‌పై వెలుగు పడకుండా ఉండాలి. అలా కుదరని పక్షంలో కిటికీలు, తలుపుల నుంచి స్క్రీన్‌పై నేరుగా వెలుతురు పడకుండా కర్టెన్లు ఉపయో గించాలి.
- అలాగే స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మనకంటికి సరిపోయే రీతిలో అమర్చుకోవాలి.
- కళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడానికి వీలుగా లభించే యాంటీ రిఫ్లెక్టివ్ కళ్లద్దాలను ఉపయోగించ వచ్చు. ఈ విషయంలో వైద్యుని సలహా తప్పనిసరి.
- గదిలో ప్రసరిస్తున్న వెలుగుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కలర్ సెట్టింగులను మార్చే సాఫ్ట్‌వేర్‌లను కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. వీటివల్ల గది వెలుతురుకు అనుగుణంగా స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మారుతూ ఉంటాయి. ఫలితంగా కళ్లపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడచ్చు.
- సాధ్యమైనంత వరకు ఫాంట్ సైజు పెంచుకోవాలి.
- ముఖానికి ఎదురుగా ఫ్యాన్ పెట్టుకో వద్దు. గాలి వల్ల కూడా కళ్లు తొందరగా పొడిబారిపోయే అవకాశం ఉంటుంది.
- కంప్యూటర్‌పై ఎక్కువ సమయం పనిచేసేవారు కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించకపోవడం ఉత్తమం. ఎందుకంటే వాటివల్ల కూడా కళ్లు పొడిబారే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.
- కంటి ఆరోగ్యం విషయంలో ఆహారం కూడా కీలకమే. ఈ క్రమంలో బీటా కెరోటిన్ అధికంగా ఉండే క్యారట్స్, చిలగడదుంప, ఆకుకూరలు, లైకోపీన్ ఎక్కువగా లభించే టొమాటో, జామ పండ్లు, ద్రాక్ష పండ్లు.. వంటివి రోజువారీ ఆహారంలో భాగం చేసు కోవాలి. అలాగే డాక్టర్ సలహా మేరకు విటమిన్-ఎ సప్లిమెంట్స్ వాడాలి.
- ఒక చిన్న గిన్నెలో చల్లటి పాలు తీసుకొని అందులో రెండు కాటన్ ప్యాడ్స్ ముంచాలి. ఆపై పాలను పూర్తిగా పిండేసి.. ఆ చల్లచల్లటి ప్యాడ్స్‌ని కనురెప్పలపై ఉంచాలి. ఇలా పలుమార్లు చేయడం వల్ల కంటి అలసటను తగ్గించుకోవచ్చు. అలాగే కళ్ల కింద ఏర్పడిన నల్లటి వలయాలూ మాయమవుతాయి. కళ్లు తేమను సంత రించుకుంటాయి. ❑

# అమెరికాలో మన వ్యాపారవేత్తలు

వ్యాపార రంగంలో మహిళలు దూసుకుపోతున్నారు. అందులోనూ స్వశక్తితో ఎదిగే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. తమ వ్యూహాలతో వ్యాపారాన్ని లాభాల బాట పట్టిస్తూ.. ఏటికేడు లక్షల కోట్ల అర్జనతో శ్రీమంతురాళ్లుగా ఎదుగుతున్నారు. అమెరికాలో అలాంటి మహిళా పారిశ్రామిక వేత్తల సంపదను పరిగణనలోకి తీసుకొని స్వయంకృషితో ఎదిగిన వందమంది మహిళా సంపన్నుల జాబితాను విడుదల చేసింది ఫోర్బ్స్ పత్రిక. ఇందులో భారత సంతతికి చెందిన నలుగురు మహిళా వ్యాపారవేత్తలు చోటు దక్కించుకున్నారు. మరి, వారెవరు? వాళ్ల వ్యాపార ప్రయాణమేంటో తెలుసుకుందాం..

**జయశ్రీ ఉల్లార్, అరిస్టా నెట్‌వర్క్స్ సిఇఓ, అధ్యక్షురాలు...**

పెద్దగా లాభాలు లేని కంపెనీ బాధ్యతలు చేపట్టి.. తమ వ్యాపార దక్షతతో లాభాల బాట పట్టిస్తున్నారు కొందరు మహిళలు. జయశ్రీ ఉల్లాల్ కూడా అదే కోవకు చెందుతారు. 2008లో ప్రముఖ నెట్‌వర్కింగ్ కంపెనీ అరిస్టా నెట్‌వర్క్స్‌లో ఆమె చేరే నాటికి ఆ సంస్థలో కేవలం 50 మంది ఉద్యోగులే ఉన్నారు. అప్పటికి



అంతగా లాభాలు కూడా నమోదు కాలేదు. అలాంటి సంస్థను 2020 నాటికి బిలియన్ డాలర్ల కంపెనీగా మార్చేశారు జయశ్రీ. గతేడాది 4.4 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయి ఆదాయాన్ని ఆర్జించింది నెట్‌వర్కింగ్ సంస్థ. ప్రస్తుతం ఈ సంస్థ సిఇఓ, అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు జయశ్రీ. 2.4 బిలియన్ డాలర్ల (సుమారు రూ.19784 కోట్లు) నికర సంపదతో ఫోర్బ్స్ జాబితాలో 15వ స్థానంలో నిలిచారామె.

లండన్‌లో పుట్టిన జయశ్రీ. ఢిల్లీలో స్కూలింగ్ పూర్తిచేశారు. ఆపై పైచదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె. శాన్‌ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, శాంటాక్లారా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. అరిస్టాలో చేరకముందు పలు నెట్‌మర్కింగ్ సంస్థల్లో పనిచేసిన ఆమె.. ప్రస్తుతం క్లౌడ్ కంప్యూటింగ్ కంపెనీ స్నోఫ్లేక్ బోర్డ్ సభ్యుల్లో ఒకరిగా కొనసాగుతున్నారు.

**నీర్జాసేథి, సింటెల్ సహ-వ్యవస్థాపకురాలు...** అమెరికా వ్యాపార ప్రపంచంలో తనకంటూ ఒ ప్రత్యేక పేజీ లిఖించుకున్నారు నీర్జా సేథి. 1980లో తన భర్త భరత్ దేశాయ్‌తో కలిసి సింటెల్ ఐటి కన్సల్టింగ్ సంస్థను ప్రారంభించిన ఆమె.. మొదట సంస్థ కార్యకలాపాల్ని మిషిగన్‌లోని తన అపార్ట్‌మెంట్ వేదికగా నిర్వహించారు. ఆపై తన వ్యాపార వ్యూహాలతో సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు సాగించారు. అయితే 2018లో ఫ్రెంచ్ ఐటి కంపెనీ 'అటోస్ ఎస్ఇ' ఈ సంస్థను 3.4 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.



ఈ స్కీమ్‌లో నీర్జా 510 మిలియన్ డాలర్ల నికర ఆస్తులు పొందినట్లు ఫోర్బ్స్ జాబితాలో 25వ స్థానంలో ఉన్నారామె. ఢిల్లీ యూనివర్సిటీలో ఆర్ట్స్/సైన్స్ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసిన నీర్జా.. అదే విశ్వవిద్యాలయంలో ఎంబిఎ చేశారు. ఆపై ఓక్లాండ్ యూనివర్సిటీలో సైన్స్ విభాగంలో మాస్టర్స్ చదివారు.

**నేహా నర్ఖడే (ఓఎస్‌సిఐఎల్ఎఆర్) వ్యవస్థాపకురాలు, సిఇఓ**

స్వయంశక్తితో మిలియనీర్‌గా ఎదిగిన మహిళగా పేరు తెచ్చుకుంది పుణేకు చెందిన నేహా నర్ఖడే. జార్జియాలో టెక్నాలజీ విభాగంలో మాస్టర్స్ చేసిన ఆమె.. ఒరాకిల్, లింక్డిన్.. వంటి ప్రముఖ కంపెనీల్లో పని చేసింది. ఈ క్రమంలోనే మరో ఇద్దరు సహోద్యోగులతో కలిసి సాఫ్టవేర్‌ని అభివృద్ధి చేసింది నేహా. ఆపై 2014లో 'కాన్‌ఫ్లుయెంట్' అనే సాఫ్ట్‌వేర్ సంస్థను నెలకొల్పింది.



వ్యాపార సంస్థలు.. తమ ఉత్పత్తులు, సేవలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే వారిధి ఇది. ఒక ఈ ఏడాది.. అనే సంస్థను నెలకొల్పిన ఆమె.. ప్రస్తుతం ఈ కంపెనీ సిఇఓగా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్. వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫిన్‌టెక్ సంస్థల్లో మోసాల్ని గుర్తించే సంస్థ ఇది. ప్రస్తుతం ఈ సంస్థ అభివృద్ధి కోసం వ్యూహాలు రచిస్తోన్న నేహా.. 520 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4286 కోట్ల) ఆస్తులతో తాజా ఫోర్బ్స్ జాబితాలో 50వ స్థానంలో కొనసాగుతున్నారు. నేను పెరిగి పెద్దయ్యే క్రమంలో నాన్న నాకు బోలెడన్ని పుస్తకాలు తెచ్చిచ్చేవారు. అవన్నీ ఈ పురుషాధిక్య ప్రపంచంలో రాణించి మేటి గా నిలిచిన ఇందిరా గాంధీ, ఇంద్రా నూయీ, కిరణ్‌బేడీ.. వంటి వాళ్లవే, వాళ్లను స్ఫూర్తిగా తీసుకొనే ఐటి రంగంలోకి వచ్చాను. మహిళలు తలచుకుంటే అసాధ్య మనేది ఏదీ ఉండదు. నా జీవితం నుంచి నేను నేర్చుకున్న పాఠమిదే అంటోన్న నేహా.. మంచి రచయిత్రి వక్త కూడా.

**ఇంద్రా నూయీ, పెప్సీకో మాజీ చైర్‌పర్సన్, సిఇఓ**

ప్రముఖ శీతల పానీయాలు- స్నాక్ ఫుడ్ సంస్థ పెప్సీకోకు ప్రపంచవ్యాప్త గుర్తింపొచ్చిం దంటే అందులో ఇంద్రా నూయీ పాత్ర కీలకమని చెప్పచ్చు. 1994లో ఈ సంస్థలో చేరిన ఆమె.. సంస్థ వ్యూహాలు అభివృద్ధి విభాగానికి ఉపాధ్యక్షురాలి గా వ్యవహరించారు. తన వ్యాపార వ్యూహాలతో సంస్థను లాభాల బాట పట్టించిన ఆమె.. 2006లో సిఇఓగా బాధ్యతలు అందుకున్నారు. 2018లో పదవీ విరమణ పొందారు. ఇక 2007లో ఈ సంస్థ బోర్డుకు ఛైర్మన్‌గా పదవి చేపట్టిన ఇంద్రా నూయీ.. 2019 వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించారు. 42 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ కంపెనీకి నాయకత్వం వహించిన తొలి మహిళగానూ గుర్తింపు పొందారామె.



'యేల్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో పబ్లిక్-ప్రైవేట్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ చేసిన ఇంద్రా నూయీ.. పెప్సీకోలో చేరకముందు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌కు కన్సల్టెంట్‌గా, ఆపై పలు సంస్థల్లో ఎగ్జిక్యూటివ్ స్థాయిలో పనిచేశారు. తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌లలో తనకెదురైన అనుభవాలు, తాను నేర్చుకున్న పాఠాల్ని గుదిగుచ్చి 'మై లైఫ్ ఇన్ ఫుల్: వర్క్, ఫ్యామిలీ అండ్ అవర్ ఫ్యూచర్ పేరుతో ఓ పుస్తకం రాశారామె. ఇది న్యూయార్క్ టైమ్స్ బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. ప్రస్తుతం 350 మిలియన్ డాలర్ల (సుమారు రూ.2885 కోట్లు) సంపదతో తాజా ఫోర్బ్స్ జాబితాలో 77వ స్థానంలో ఉన్నారు. ❑

# పెద్దరికం ఇస్తున్నారా ?

ఇంకొకరు పుట్టగానే వయసుతో సంబంధం లేకుండా మొదటివాళ్లకి పెద్దరికం ఆపాదించేస్తాం. అసలే తమకు అందాల్సిన ప్రేమ ఎవరో లాగేసుకున్నారన్న బాధలో ఉన్నవాళ్లని మన కోపం, నిర్లక్ష్యం ఇంకా బాధిస్తాయి. ఇక బాధ్యతను ఎలా తీసుకుంటారు? ఇవ్వదలచుకున్నారా.. తగిన గౌరవాన్నీ ఇవ్వమంటున్నారు నిపుణులు.

- చిన్న పొరపాటు చేయగానే 'పెద్దదానివి అవుతున్నావ్. ఇంకా తెలియదా? అనేస్తుంటాం. వాళ్లని సక్రమమైన మార్గంలో పెడుతున్నాం అనుకుంటాం కానీ.. వాళ్లు దాన్ని అవమానంగా భావిస్తారు. అలాకాకుండా.. అయ్యయ్యో.. ఇలా చేయకూడదు నాన్నా అంటూ పర్యవసానాలు చెప్పండి. నిన్ను చూసే కదా తమ్ముడూ నేర్చుకుంటాడు. ఇంకోసారి ఇలా చేయకు అంటూ ఉదాహరణలతో చెప్పండి అప్పుడు వాళ్ల తాము చేసే ప్రతి పనినీ గమనించుకుంటారు.
- మనం పదే పదే చెప్పడం వల్లో.. సహజంగా వచ్చే ప్రేమో కానీ.. ఇంట్లో ఎంతయినా కొట్టుకోనీ! చిన్నవాళ్లమీద ఎవరైనా చేయి వేస్తే పెద్దవాళ్లు ఊరుకోరు. స్కూలు, ఆటలు ఎక్కడైనా దెబ్బలాటకి వచ్చేస్తారు. మనమేం చేస్తాం? వేరే వాళ్లని కొట్టారని చేయి చేసుకుంటాం. అవునా! ఇంట్లో మనమేం చెబుతాం? 'చిన్నవాళ్లు నాన్న నువ్వే జాగ్రత్తగా చూసుకోవాలి అనేగా! వాళ్లు చూసుకునే తీరది. తీరా అలా చేస్తే కొట్టేదీ మనమే. దీంతో ఏం చేయాలో తెలియక తికమక పడి పోతారు. కొట్టడం మన ఆయుధం ఎప్పుడూ అవ్వ కూడదు. ముందు పరిస్థితేంటో తెలుసుకోండి. తర్వాత అలాంటిదే ఇంకోసారి జరిగితే ఏం చేయాలో సలహా ఇవ్వండి. ఎలా నడుచుకోవాలో తెలుస్తుంది.



- వాళ్ల పనులు వాళ్ల చేసుకునేంత వరకూ పిల్లలకు సంబంధించిన ప్రతి నిర్ణయం మనదే అవుతుంది. వాళ్లు చిన్నవాళ్లు.. తెలియదు కాబట్టి, అలా చేయడం సబబే. మరి తొలి సంతానం సలహాలూ అడిగారా? నువ్వు పెద్ద అని చెప్పినప్పుడు.. పెద్దరికం ఇచ్చినప్పుడు వాళ్ల అభిప్రాయాలకీ విలువ ఇవ్వాలిగా! లేదంటే దాన్ని వాళ్లని కట్టడి చేసే ఓ బంధనంలా భావిస్తారే తప్ప బాధ్యతగా భావించరు. వారిఅభిప్రాయం అడిగితే ఆ బాధ్యత వాళ్లకీ ఆనందంగా అనిపిస్తుంది. ❑

# అందమైన కురులకు అల్లం



శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారి నుంచి రక్షించడంలో అల్లం ప్రధాన పాత్ర పోషిస్తుందని మనందరికీ తెలిసిన విషయమే. మరి కురుల ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుందని తెలుసా?

1. పావుకప్పు కొబ్బరి నూనెకి స్పూను అల్లం నూనె కలపాలి. దీన్ని మొదళ్ల నుంచి కురుల చివరి వరకు పట్టించాలి. 20 నిమిషాలయ్యాక తలస్నానం చేస్తే మెత్తని, మృదువైన కురులు సొంతమవుతాయి.
2. అల్లంలో విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కురుల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. పావు కప్పు కొబ్బరినూనెకి 3 చుక్కల అల్లం రసాన్ని కలిపి మాడుకి పట్టిస్తే సరి. మాడుపై రక్తప్రసరణ సమృద్ధిగా జరగడంతోపాటు కుదుల్లకీ పోషణ అంది కురులు దృఢంగా మారతాయి. దీనిలోని పోషకాలు వెంట్రుకలకు తగినంత తేమను అందించి, చిట్లడాన్నీ అరికడతాయి.
3. చుండ్రు సమస్యా? షాంపూ నీటికి 2-3 చుక్కల అల్లం రసం కలిపి తలంటుకోండి. దీని లోని యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మాడు మీద ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. దురద, చిన్న దద్దుర్లు వంటివాటనీ తగ్గిస్తాయి. అల్లం వేళ రసాన్ని తలకు పట్టించినా మంచిదే. మాడు ఆరోగ్యం మెరుగవ్వడమే కాదు. కురులూ దృఢంగా మారతాయి.

## చెలిచిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థాలను మానేసి, కేవలం ద్రవపదార్థాలను మాత్రమే తీసుకోవాలి.



ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్ల, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑

# పల్లిపలయం చికెన్ ఫ్రై



**కావలసినవి :** చికెన్ ముక్కలు । అరకేజీ, సాంబారు ఉల్లిపాయలు (చిన్నవి)- పది, వెల్లుల్లి రెబ్బలు-పది, నూనె-రెండు టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి-12, పసుపు-టీస్పూను, ఉప్పు, రుచికి సరిపడా పచ్చికొబ్బరి ముక్కలు-పావు కప్పు, కరివేపాకు- ఐదు రెమ్మలు, కొత్తిమీర తరుగు-టేబుల్‌స్పూను.

**తయారీ విధానం ఇలా..**


- చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. ఉల్లిపాయలు, వెల్లుల్లి తొక్కతీసి ముక్కలుగా తరిగి పేస్టుచేసి పక్కనపెట్టుకోవాలి.
- స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేయాలి. కాగిన నూనెలో ఎండుమిర్చి చిన్నముక్కలుగా చేసి వేయాలి.
- మిర్చి, వేగాక, ఉల్లి, వెల్లుల్లి పేస్టుని వేసి పచ్చి వాసన పోయేంత వరకు వేయించాలి. ఇప్పుడు చికెన్, పసుపు, కరివేపాకు, రుచికి సరిపడా ఉప్పువేసి తిపాలి.
- ఐదు నిమిషాల తరువాత కొబ్బరి ముక్కలు వేసి కలపాలి. మూతపెట్టి సన్నని మంట మీద చికెన్‌లో వచ్చిన నీరంతా ఇగిరి పోయే వరకు ఉడికించాలి.
- దాదాపు అరగంట తరువాతచికెన్ ముక్కలు చక్కగా వేడివేడిగా వేగుతాయి. ఇప్పుడు కొత్తిమీర చల్లుకుని దించేస్తే పల్లిపలయం చికెన్ ఫ్రై రెడీ. ❑

# పార్ట్ టైమ్ ఉద్యోగం కోసం..

**అదనంగా సంపాదించుకోవచ్చున్న ఆలోచనతో పార్ట్‌టైమ్, ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాల కోసం**

చూస్తున్న వారెందరో, మీరూ అదే కోవా? అయితే ఈ అంశాలు ఆలోచించుకున్నారా? బోలెడు సమయం చేతుల్లో ఉంది. ఏం చేయాలో తెలియక బోర్ కొడుతోంది, ఖర్చులకు వస్తాయి కదా.. కారణమేదైతేనేం. పార్ట్ టైమ్ ఉద్యోగం చేయాలనుకున్నారు సరే! అది మీపై అదనపు భారాన్ని పెంచుతోందేమో గమనిమించారా?

ఇప్పుడు ఖాళీ ఉందనే అనిపించొచ్చు. తీరా ముఖ్యమైన వేడుకలు, వారాంతాల్లో ఖాళీ దొరక్కపోతే మానసిక ప్రశాంతత కరవవుతుంది. లేనిపోని ఒత్తిడి మీద వేసుకున్నట్లు అవుతుంది.



- జీతం సరిపోవడం లేదు.. చాలామంది చెప్పేమాట ఇది. మరి కుటుంబం సంగతేంటి? ఎంత సంపాదించినా.. చిన్న విషయం మర్చిపోయినా, బాధ్యత సరిగ్గా వహించలేకపోయినా ఇంటిని నిర్లక్ష్యం చేస్తోంది. అన్న మాట పడాల్సి రావొచ్చు. అలా రాకుండా చూసుకోగలరా? ఇంట్లో వాళ్ల నుంచి సహకారముందా అన్నది గమనించుకోండి.
- ఉద్యోగం చేస్తున్న రంగమేనా.. నీకు నచ్చిన వేరే పనిలో చేస్తున్నారా? ఎందుకంటే కొన్ని సంస్థలు తమ ఉద్యోగులు వేరే సంస్థలకు సేవలం దించడం అంగీకరించవు. ఆఫీసు రహస్యాలు బయటకు చేరతాయేమోనన్న భయం కూడా ఇందుకు కారణమే. కాంట్రాక్టు మీద సంతకం చేయించుకునే సమయంలోనే వీటి గురించి చెబుతారు కూడా. తెలిస్తే అసలు ఉద్యోగానికే ఎసరు రావొచ్చు చెక్ చేసుకోండి.
- అదనపు ఆదాయం వస్తుంది సరే! ఒక్కసారిగా అది ఆగిపోతే? పోనీ మీరే సరిగా సమయం కేటాయించ లేకపోతే? ఆ డబ్బు మీద ఆధారపడటం మొదలైతే.. తీరా అవి రాని పరిస్థితి ఎదురైతే ఎలా? దీన్నీ ఆలోచించుకోవాలి. ఈ అంశాలన్నింటినీ బేరీజు వేసుకొన్న తర్వాతే నిర్ణయం తీసుకోండి. ❑

# భగవద్గీత

భారత, భాగవత, రామాయణాది గ్రంథాల విషయంలో అవిదైవిక గ్రంథాలని, వేల ఏండ్లు తపస్సు చేసిన మహర్షులచే అవి రచింపబడ్డాయని, వాటిలోని విషయాలను గూర్చి ప్రశ్నింపక, చర్చించక, వాదించక, తర్కించక గ్రుడ్డిగా నమ్మాలని చాలామంది అభిప్రాయపడుతుంటారు. ఎవరైనా వాదిస్తే, చర్చిస్తే, హేతుబద్ధంగా ప్రశ్నిస్తే వానిని నాస్తికునిగా పరిగణిస్తారు. హిందూమత విరోధిగా భావిస్తారు. ఆ గ్రంథాలను అలా రచించిన మహర్షులు చాలా గొప్ప జ్ఞానులని, మనం చాలా చిన్న మెదళ్ళు ఉన్నవారమని, వాటిని ప్రశ్నించే అర్హత ఏ మాత్రం లేనివారమని అంటారు. అలా అనేవారిలో భగవద్గీతను ఎన్ని మార్లో పారాయణ చేసిన వారూ ఉండటం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఎందుకంటే భగవద్గీత పదవ అధ్యాయం విభూతి యోగములో 32వ శ్లోకములో శ్రీకృష్ణ గవానుడు చాలాచాలా స్పష్టంగా 'అధ్యాత్మ విద్యా విద్యానాం, వాదఃప్రవదతామహమ్' అని చెప్పాడు. అంటే విద్యలలో అధ్యాత్మిక విద్యను, వాదించువారిలో వాదమునునేనై యున్నాను అని అర్థం. వాదము మూడు విధములు. 1. రాగద్వేషాలు లేక కేవలం తత్త్వమును తెలుసుకొను అభిలాషతో చేయు ప్రశ్నోత్తరాలను వాదము అంటారు. 2. పరమతములను ఖండించి తన మతమును స్థాపించాలను ఉద్దేశముతో చేసే ప్రసంగాన్ని జల్పము అంటారు 3. కేవలం ఎదుటివారిని దూషించు ఉద్దేశముతో చేసే వాదనని వితండవాదమని అంటారు. వీటిలో మొదటిదైన వాదమును తానే అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పాడు.



తత్త్వ నిశ్చయము చేయుటకు రాగ ద్వేషాలు లేకుండా చేసే విచారణ, వాదన, తర్కము, చర్చలను తప్పకుండా వివేకవంతులు చేపట్టవలసిందేగాని అంధ విశ్వాసాలకు, మూర్ఖ ఆచారాలకు తాము తలవంచరాదు. చిట్టి చీమ ఇసుకలో కలిసిన చక్కెరను చక్కగా గుర్తించి గ్రహించగలదే, మరి మనిషి సత్యాన్ని అసత్యాన్ని రెంటినీ దిగ్రమింగితే వాడు మనిషి అవుతాడా? వామును తిరస్కరిస్తే వేదమును తిరస్కరించినట్టే దైవమును తిరస్కరించినట్టే. తర్కముతో కూడిన భక్తి జ్ఞానాన్ని ఇస్తుంది. తర్కము లేని భక్తి మూఢ నమ్మకాలకు మూలమవుతుంది.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

## పది సెంచరీలు చేసిన ఆటగాడిగా బాబర్!

కరాచి: ప్రస్తుతం లంక ప్రీమియర్‌లీగ్ 2023లో ఉన్న పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ టి20 క్రికెట్‌లో పది సెంచరీలు బాదిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. కొలంబో స్ట్రైకర్స్, గాలె టైటాన్స్‌మధ్య జరిగిన ఎల్‌పిఎల్ మ్యాచ్‌లో ఆజమ్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో కొలంబో స్ట్రైకర్స్ ఏడు వికెట్ల తేడాతో గెలిచింది.ఇ కొలంబోకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆజమ్ 59 బంతుల్లో 104 పరుగులుచేసి 19.5 ఓవర్లలో 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాడు.



ప్రస్తుతం పొట్టి ఫార్మాట్‌లో మూడో ర్యాంక్‌లో ఉన్న బాబర్ అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు సాధించాడు. వైటాలిటీ బ్లాస్ట్, నేషనల్ టి20 కప్‌లో రెండు సెంచరీలు చేసాడు. ఆతడు పాకిస్తాన్‌సూపర్‌లీగ్‌లో ఒక టి, లీసెస్టర్‌షైర్‌తోజరిగిన టూర్‌మ్యాచ్‌లో ఒక సెంచరీచేసాడు. ఆదివారం బాబర్ చేసినసెంచరీ అతని సెంచరీలను పదికిపెంచింది. 2018లో ఎల్పీఎల్ ప్రారంభం అయ్యాక ఆ ఫీట్‌సాధించిన నాలుగో ఆటగాడిగా బాబర్‌నిలిచాడు. యూనివర్సల్‌బాస్ క్రిస్‌గేల్ పదికిపైగా టి20 సెంచరీలుసాధించిన ఏకైక క్రికెటర్గా ఉన్నాడు. అత్యధికవ్యక్తిగత స్కోరు 175. 2013 ఐపిఎల్‌లో సాధించాడు. 463మ్యాచ్‌లలో 22 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆసీస్‌కు చెందిన డేవిడ్ వార్నర్, ఆరోన్‌ఫించ్, మైకెల్ క్లింగర్, విరాట్‌కోహ్లీఎనిమిదేసి చొప్పున టి20 సెంచరీలుచేసాడు. ఎల్పీఎల్‌లో తొలిసారి పాల్గొన్న బాబర్ ప్రధాన టోర్నమెంట్లు ఆసియాకప్,ఐసిసి ప్రపంచకప్‌లకు ముందు తన ఆటతీరు మెరుగుపరుచుకుంటున్నాడు. ఆసియాలోని భిన్నపరిస్థితులకు అనుగుణంగా ఎల్పీఎల్‌తనకు ఉపకరిస్తుందని అంటున్నాడు.



## వరల్డ్‌కప్: ఇండియాటీమ్‌పై అంచనాలజోరు!

న్యూఢిల్లీ: భారత్ వేదికగా ఈ ఏడాది అక్టోబరులోజరిగే వన్డే వరల్డ్‌కప్‌కు భారతప్రాథమిక జట్టు ఇదే అంటూ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొద్దిరోజులకిందట ఆస్ట్రేలియా తమ కోర్‌టీమ్‌నుప్రకటించింది క్రమంలో భారతప్రాథమిక జట్టు ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తిచూపుతున్నారు. ఈక్రమంలో ఇదే భారత కోర్‌టీమ్ అంటూ సోషల్‌మీడియాలో 19 మందిపేర్లు చక్కర్లు కొట్టాయి. వైరల్ అవుతున్న జట్టులో పెద్దగా సంచలనాలు ఏవీ లేనప్పటికీ ఒక్కపేరుమాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గాయాలకారణంగా చాలాకాలంగాజట్టుకు దూరంగా ఉన్న కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్, జస్‌ప్రీత్‌బుమ్రా టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వగా సంజుశాంసన్, ముకేష్‌కుమార్‌లతోపాటు జయదేవ్ ఉనద్కత్ అనూహ్యంగా భారత్‌జట్టులోకి వచ్చాడు. ఇక ఒదరూ ఊహించిన చందంగారోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, యుజ్వేంద్రచాహాల్‌లు జట్టులో ఉండటే ఉన్నారు. బిసిసిఐ ఇదే జట్టును ఆసియాకప్‌బరిలోకూడా దింపనున్నట్లు తెలుస్తోంది. వరల్డ్‌కప్‌లో పాల్గొనే అన్ని జట్లు సెప్టెంబరు 27లోగా తమతమ పూర్తిజట్లను ప్రకటించాలని ఐసిసి గడువు విధించింది. ఈనేపథ్యంలో భారత జట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, బుమ్రా, కుల్దీప్‌యాదవ్, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్, సంజుశాంసన్, శార్దూల్‌ఠాకూర్, జైదేవ్ ఉనద్కత్, ముకేష్‌కుమార్,యుజ్వేంద్రచాహాల్‌లు ఉంటారు.

## వెస్టిండీస్ వసతులపై అశ్విన్ అసంతృప్తి




ట్రినిడాడ్: భారత్ వెస్టిండీస్ జట్లమధ్య జరుగుతున్న టి20 సిరీస్‌లో సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అక్కడి సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. వన్డే సిరీస్ ముగిసిన కొద్దిరోజులకే హార్దిక్ పాండ్యా వెస్టిండీస్ బోర్డు సౌకర్యాలు పేలవంగా ఉన్నాయని విమర్శిస్తే ఇపుడు అశ్విన్‌సైతం ఇదే తరహా వ్యాఖ్యలుచేసాడు. కరేబియన్‌లో కొన్ని సౌకర్యాలు ఎంతో పేలవంగాఉన్నాయన్నాడు. ఇలాంటిమౌలిక వసతుల్లో నాణ్యమైనక్రికెటర్లను తయారుచేయడం ఆ బోర్డుకు కష్టమని స్పిన్నర్ వివరించాడు. ఒకదేశంలో క్రికెట్ అభివృద్ధిచెందాలంటేప్రాథమిక మెరుగుదలమౌలిక సదుపాయాలనుంచి ప్రారంభం కావాలని అన్నాడు. దేశంలోని యు10, యు12, యు14 పిల్లలు కూడా మంచి నెట్,గ్రౌండ్ సౌకర్యం కలిగి ఉండాలన్నాడు. ప్రతిభతో నడిచే ఆట అని కష్టపడినవారికేక్రీడ అని మౌలిక సదుపాయాలు ఇందుకు కీలకం అని అన్నాడు. వెస్టిండీస్ మౌలిక సదుపాయాలు ప్రమాణాలకు అనుగుణంగా లేవన్నాడు. వెస్టిండీస్‌పరంగాచూస్తే ఆంటిగ్వా, బార్బడోస్ వంటి దేశాలు ద్వీపాలనుంచి వస్తున్నారని, అందరూ కలిసి వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నాడు. ఆదీవులన్నింటిలో వారి మౌలికసదుపాయాలు అభివృద్ధిచెందాయా అంటేలేదనే అశ్విన్ చెప్పాడు. బార్బడోస్ నెట్‌సెంటర్‌లో ఆడామని, నెట్స్‌లోప్రాక్టీస్‌చేస్తుంటే ఉపరితలంపై గడ్డిలేదని, చాలా పాతదిగా గ్రౌండ్లు ఉన్నాయన్నాడు. వెస్టిండీస్ పిచ్‌లు నెమ్మదించాయని, పిచ్‌నిర్వాహకులు చాలా కృషిచేయాలన్నారు. పిచ్ నిర్వాహణ పేరుతో గడ్డిని నరికివేస్తున్నారని, పిచ్‌ను సిద్ధంచేయడానికి ఇది సులువైన మార్గం అని అందుకే పిచ్‌డెడ్ అయి మరింతగా స్లో అవుతుందని అశ్విన్ అన్నాడు.

## అథ్లెటిక్ బృందానికి నీరజ్‌చోప్రా కెప్టెన్సీ

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోటీలు ఆగస్టు 19న ప్రారంభం కానున్నాయి. హంగేరిలోని బుడాపెస్ట్‌లోజరిగే ఈ పోటీల్లో 28 మంది భారత అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. ఈ బృందానికి జావెలిన్‌త్రోయర్ ఒలింపిక్ పతక విజేత నీరజ్‌చోప్రా సారథ్యం వహించనున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొనే 28 మంది అథ్లెట్ల జాబితాను కేంద్రక్రీడాశాఖప్రకటించింది. ఈ పోటీల్లో పాల్గొనే 28 మంది అథ్లెట్లకు శిక్షణ, వసతి, విమానఖర్చులు, వీసాలకోసం నిధులు సమకూర్చుస్తామనిప్రకటించింది. గత ఏడాది అమెరికాలోజరిగిన ఈపోటీల్లో రజత పతకం సాధించిననీరజ్‌చోప్రా ఈసారి పసిడిపతకాన్ని అందుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు.




## ఆసీస్ జట్టులో భారత సంతతి ఆటగాడు తన్వీర్ సంఘా



సిడ్నీ: భారత సంతతికి చెందిన అన్‌క్యాప్‌డ్ లెగ్‌స్పిన్నర్ తన్వీర్‌సంఘా ఈ ఏడాదిచివరిలో భారతలో జరిగే వన్డే ప్రపంచకప్‌కోసం 18 మంది సభ్యులున్న ఆసీస్‌జట్టులో చేరాడు. తర్వాత జట్టును 15 మందికి కుదిస్తామని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. సిడ్నీలో పుట్టిపెరిగిన తన్వీర్ తండ్రి జోగా ట్యాక్సీడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 1990లలోనే పంజాబ్‌లోని జలంధర్‌నుంచి ఆస్ట్రేలియాకు వలసవచ్చేసాడు. తన్వీర్ తల్లి అప్నీత్ అకౌంటెంట్‌గా పనిచేస్తోంది. .గురిందర్‌సంధు, స్టువర్ట్‌క్లార్క్, బ్రాన్స్‌బీ కూపర్‌తర్వాత ఆసీస్‌కుఎంపికైన నాలుగో భారత సంతతి ఆటగాడుగా సంఘా నిలిచాడు. 21ఏళ్ల సంఘ సిడ్నీథండర్‌కోసం టి20 క్రికెట్‌లో ఆడాడు. ఐదు లిస్ట్‌ఏ మ్యాచ్‌లు కూడా ఆడిన సంఘా 2021లో బిగ్‌బాష్ లీగ్‌లో ఆడి 21 వికెట్లు తీసాడు. తర్వాత సీజన్‌లో 16 వికెట్లుతీసాడు. అండర్19 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో సంఘా ఒకడు. ఆరుమ్యాచ్‌ల్లో రెండుసార్లు నాలుగు వికెట్లు, ఒకసారి ఐదు వికెట్లుతీసాడు. ఐసిసి నిబంధనలప్రకారం ఆసీస్ సెప్టెంబరు 28లోపు జట్టు ఖరారుచేయాలి. ప్రపంచకప్‌లో భారత్‌తోచెన్నైలో అక్టోబరుఎనిమిదిన ఆసీస్ తొలి మ్యాచ్ ఆడుతుంది.

## పూరన్‌కు ఐసిసి ఝలక్

### మ్యాచ్‌ఫీజులో కోత



ట్రినిడాడ్: వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ నికోలస్ పూరన్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి షాక్ ఇచ్చింది. అంపైర్ల నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించినందుకు చర్యలు తీసుకుంది. మ్యాచ్‌ఫీజులో 15శాతం కోత విధించింది లెవెలన్‌వన్ ఐసిసి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఒక డీమెరిట్‌పాయింట్ ఇచ్చింది. మ్యాచ్‌రిఫరీమ ఉందు నికోలస్ పూరన్ తన తప్పిదాన్ని అంగీకరించాడని దీనితో తదుపరి విచారణలేకుండా ఈచర్యలు తీసుకున్నట్లు ఐసిసి వెల్లడించింది. రెండో టి20లో భారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో ఈఘటన జరిగింది. నాల్గవ ఓవర్‌ను అర్షదీప్‌సింగ్ వేసేందుకు వచ్చాడు. నాలుగో బంతిని కౌఐల్‌మేయర్స్ లెగ్‌సైడ్ ఆడేందుకు ప్రయతిక్నంచాడు. బంతి బ్యాటును తగలకుండానేరుగా వెళ్లిప్యాడ్‌ను తాకింది. భారత ఆటగాళ్లు అప్పీలుచేయడంతో అంపైర్ ఔట్ అని ఇచ్చాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న పూరన్‌తో కలిసి చర్చించిన అనంతరం మేయర్ రివ్యూకి వెళ్లాడు. థర్డ్ అంపైర్ రివ్యూలో అంపైర్‌కాల్ అని వచ్చింది. దీనితో మేయర్ వెనుదిరగాల్సివచ్చింది. మీరు ఔట్ ఇవ్వకపోతే అది నాటౌట్ అంటూ పూరన్ బాహాటంగా ఆగ్రహంవ్యక్తంచేసాడు. పూరన్ తీరుపై ఫీల్డ్ అంపైర్‌మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసాడు. పూరన్ తప్పును అంగీకరించడంతో జరిమానా విధించి వదిలేసారు. మ్యాచ్‌లో నికోలస్‌పూరన్‌చెలరేగిపోయాడు. 40 బంతుల్లో ఆరుఫోర్లు నాలుగు సిక్స్‌లతో 67 పరుగులుచేయడంతో విండీస్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింద.ఇ ఐదు మ్యాచ్ల సిరీస్‌లో రెండు ముగిసేసరికి 2-0తో విండీస్ ఆధిక్యంలో ఉంది.

## మొండిబకాయిలపై ఎస్‌బిఐ ఫోకస్

ముంబై, ఆగస్టు 8: దేశీయ అతిపెద్ద ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గత సంవత్సరంతో పోలిస్తే స్థూల మొండి బకాయిలు తగ్గాయి. అయితే బ్యాంకు తన అకౌంట్స్‌లో ఉన్న బ్యాడ్ లోన్స్ క్లీన్ చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో కష్టతరమైన రూ.96,278 కోట్ల రుణాలను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలకు విక్రయించాలని యోచిస్తోంది. ఎస్‌బిఐ పుస్తకాల్లో ఫ్యూచర్ గ్రూప్, అనిల్ అంబానీ ప్రమోట్ చేసిన కంపెనీలు, విడియోకాన్ గ్రూప్, జెపి గ్రూప్‌లతో సహా మొత్తం 331 లోన్ ఖాతాల్లో రూ.96,278 కోట్ల మొత్తం పంపిణీ చేయబడింది. గడచిన యేడాది బ్యాంకు 168 ఖాతాలకు సంబంధించి రూ.31,363 కోట్లు మొండి బకాయిలు ప్రస్తుతం మూడింతలయ్యాయి.




2023లో రూ.1,13,272 కోట్ల నుంచి 2024 మొదటి త్రైమాసికంలో బ్యాంకు స్థూల మొండి బకాయిలు రూ.91,328 కోట్లకు పడిపోయిన విషయం విదితమే. ఈ జాబితాలో ఫ్యూచర్ గ్రూప్‌కు రూ.2,254 కోట్లు, అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలకు రూ.5,440 కోట్లు, జెపి గ్రూప్‌నకు రూ.4,701 కోట్లు, విడియోకాన్ గ్రూప్ కంపెనీలకు రూ,.9,504 కోట్ల రుణాలున్నాయి. అలాగే రిలయన్స్ కమ్యూనికేషన్స్ రూ.3,014 కోట్లు, రిలయన్స్ టెలికం రూ.167 కోట్లు, ఎయిర్‌సెల్ గ్రూప్ రూ.6చ,978 కోట్లు, విడియోకాన్ టెలికమ్యూనికేషన్స్ మొత్తం రూ.1,008 కోట్ల రుణాలను స్టేట్ బ్యాంకు జాబితా చేసింది. ఈ జాబితాలో మొత్తం రూ.8,668 కోట్లతో 21 పవర్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. అనిల్ అంబానీకి చెందిన విదర్భ ఇండస్ట్రీస్ పవర్ అత్యధికంగా రూ.2,253 కోట్లరుణాన్ని కలిగి ఉంది. ఇదే రంగంలోని వీసా పవర్, షిర్పూర్ పవర్, కోస్టల్ ఎనర్జెన్, ఐఎల్‌ఎఫ్‌ఎస్ తమిళనాడు పవర్, రీజెన్ పవర్‌టెక్, సురానా పవర్, మహేశ్వర్ హైడల్ పవర్ కార్పొరేషన్ కంపెనీలున్నాయి. అతిపెద్ద రిస్కీ రుణ ఖాతాల్లో అబాన్ హోల్డింగ్స్ రూ.2,630 కోట్లు, ఎబిజి షిప్‌యార్డ్ రూ.1,757 కోట్లు, వరుణ్ రిసోర్సెస్ రూ.1,558 కోట్లు, పుంజ్ లాయిడ్ రూ.1,516 కోట్లు, నాగార్జున ఆయిల్ కార్పొరేషన్ రూ.1,360కోట్లు, పిసి జ్యుయెల్లర్స్ రూ.1,002 కోట్లతో స్టేట్ బ్యాంకును ఆందోళనకు గురిచేస్తున్నాయి. అందుకే బ్యాంకు ఈ రుణాలను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలకు విక్రయించాలని చూస్తోంది.

## పెప్పర్‌ఫ్రై సిఇఓ హఠాన్మరణం

ముంబై, ఆగస్టు 8: ప్రముఖ ఫర్నీచర్, హోమ్ డెకార్ ఇ-కామర్స్ సంస్థ 'పెప్పర్‌ఫ్రై' సహ వ్యవస్థాపకుడు, సిఇఒ అంబరీష్ మూర్తి (51) గుండె పోటుతో మరణించారు. ఆయన మృతి వార్తను కంపెనీ మరో సహ వ్యవస్థాపకుడు ఆశిష్ షా ఎక్స్‌లో వెల్లడించారు. 'నా స్నేహితుడు, సహచరుడు, పలు విషయాల్లో నా గురువు అంబరీష్ మూర్తి ఇక లేరు. ఆయన గుండెపోటుతో లేహ్‌లో చనిపోయారు' ఆశిష్ ట్వీట్‌లో పేర్కొన్నారు. అంబరీష్ మూర్తికి బైక్ రైడ్ అంటే ఎంతో ఇష్టం. ఆయన తరచూ ముంబై నుంచి లేహ్‌కు బైక్‌పై ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలోనే లేహ్‌కు వెళ్లిన మూర్తి అక్కడ గుండెపోటుతో హఠాన్మరణం చెందినట్లు సమాచారం. 2012లో మూర్తి, ఆశిష్‌తో కలిసి 'పెప్పర్‌ఫ్రై'ను స్థాపించారు. ఈ సంస్థ ఆన్‌లైన్‌లో ఫర్నీచర్, హోమ్ డెకార్ ఉత్పత్తులను విక్రయిస్తుంది. పెప్పర్‌ఫ్రై నెలకొల్పడానికి ముందు అంబరీష్. ఈబేలో భారత్, ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల మేనేజర్‌గా పని



చేశారు. అంతముకుందు ఆయన లేవీ స్ట్రాస్, బ్రిటానియా, పీ అండ్ ఎల్ వంటి సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మూర్తి ఐఐఎం కోల్‌కతాలో ఎంబిఎ పట్టా అందుకున్నారు. ఆయన మృతి వార్త తెలిసి పలువురు సంతాపం తెలియచేస్తూ ట్వీట్‌లు చేస్తున్నారు.

## ఎంపిసి సమావేశాలు షురూ..

న్యూఢిల్లీ, ఆగస్టు 8: ప్రస్తుతం మార్కెట్లలో అందరిచూపు మంగళవారం ప్రారంభమైన రిజర్వ్ బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ సమావేశాలపైనే ఉంది. ఈ నెల 10న వడ్డీరేట్ల విషయంలో కీలక ప్రకటన చేయనుంది. దీనికి ముందు గతవారం అమెరికా సెంట్రల్ బ్యాంకు తన వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఇండియాలో అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తృణధాన్యాలు, కూరగాయలు, పప్పులు వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని పెంచుతోంది. దీనికి తోడు రుతుపవనాలు ప్రస్తుతం దేశంలో వినియోగదారుల ధరల సూచిక పెరుగుదలకు దారితీసింది. ఈ పరిస్థితులు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను తగ్గించే సామర్థ్యాన్ని పరిమితం చేస్తోంది. రెండవది విరామం తర్వాత వడ్డీరేట్లను పెంచడాన్ని పునఃప్రారంభించాలని యుఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఎంపిసి తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంటుంది. ఇదే క్రమంలో



వడ్డీరేట్లను ప్రస్తుతం ఉన్న స్థాయి కంటే మరింతగా రిజర్వ్ బ్యాంకు పెంచకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. వడ్డీరేట్లు పెరిగితే గృహ, వాహన, పర్సనల్ రుణాలను తీసుకున్న వారిపై అధిక భారం పడనుంది.

## వాణిజ్యం

## మూన్‌లైటింగ్ ఉద్యోగులకు ఐటి శాఖ నోటీసులు!


న్యూఢిల్లీ, ఆగస్టు 8: మూన్ లైటింగ్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. మూన్‌లైటింగ్ ద్వారా ఆదాయం పొందిన ఉద్యోగుల్లో కొందరు తమ ఆదాయాన్ని ఐటి రిటర్నుల్లో చూపించకపోవడమే ఇందుకు కారణం. దీంతో ఆయా ఉద్యోగులకు ఐటి శాఖ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. ప్రస్తుతానికి 2019-2020, 2020-2021 ఆర్థిక సంవత్సరాల ఆదాయాలకు సంబంధించి ఐటి శాఖ ఈ నోటీసులు జారీచేసినట్లు ఒక నివేదిక పేర్కొంది. కరోనా సమయంలో మూన్ లైటింగ్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన విషయం విదితమే. ముఖ్యంగా ఐటి రంగంలో ఈ పదం ఎక్కువగా వినిపించింది. ఒక కంపెనీలో పూర్తి స్థాయిలో ఉద్యోగిగా పనిచేస్తూనే అదనపు ఆదాయం కోసం మరో సంస్థలో పనిచేసి కొందరు జీతం తీసుకున్నారు. మరికొందరు నెలవారీ, ఇంకొందరు మూడు నెలలకోసారి చొప్పున ఆదాయం పొందారు. ఈ వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు దీన్ని సమర్థించగా, మరికొందరు మాత్రమే తీవ్రంగా వ్యతిరేకించారు. మూన్‌లైటింగ్‌కు పాల్పడిన వారిని కొన్ని సంస్థలు ఉద్యోగం నుంచి తొలగించాయి. ఈ నేపథ్యంలో కొందరు ఉద్యోగులు కేవలం ప్రధాన కంపెనీ ఆదాయాన్ని మాత్రమే రిటర్నుల్లో చూపించినట్లు ఐటిశాఖ గుర్తించింది. దీంతో ఆయా ఉద్యోగులకు నోటీసులు జారీచేసింది. తొలుత రూ.5 నుంచి రూ.10 లక్షల వరకు వార్షికాదాయాన్ని రిటర్నుల్లో చూపించని వారికి ఈ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఈ సంఖ్య దాదాపు వెయ్యికిపైనే ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ఉద్యోగులు మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నారంటూ కొన్ని కంపెనీలే స్వయంగా ఐటి శాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు



సమాచారం. ముమ్ముందు మరింత మందికి నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉంది.

## ఆటో విడిభాగాల తయారీలో భారీ టర్నోవర్!

న్యూఢిల్లీ, ఆగస్టు 8: గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఆటోకాంపొనెంట్ పరిశ్రమ అత్యధిక టర్నోవర్‌ను నమోదు చేసింది. డిమాండ్ బలంగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండంకెల అమ్మకాల వృద్ధిని ఆశిస్తున్నట్లు ఆటోమోటివ్ కాంపొనెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఎసిఎంఎ) అభిప్రాయపడింది. ఎసిఎంఎ ప్రకారం, ఆటో కాంపొనెంట్ పరిశ్రమ గత ఆర్థిక సంవత్సరంలో రూ.5.6 లక్షల కోట్ల టర్నోవర్‌ను వెల్లడించగా, అంతకుముందు 2021-22లో నమోదైన రూ.4.2 లక్షల కోట్ల కంటే 33 శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే సమీక్షించిన కాలం లో ఎగుమతులు 5శాతం పెరిగి రూ.1.61 లక్షల కోట్లకు చేరు కోగా, దిగుమతులు 11 శాతం పెరిగి రూ.1.63 లక్షల కోట్లుగా నమోదైనట్లు ఎసిఎంఎ వెల్లడించింది. అదేవిధంగా దేశీయ మార్కెట్లో ఒరిజినల్ తయారీ దారులకు విడి పరికరాల అమ్మకాలు 39.5శాతం పెరిగి రూ.4.76 లక్షల కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది. సెమీకండక్టర్ల లభ్యత, ఇన్‌పుట్ ఖర్చులు, లాజిస్టిక్స్ సరఫరా తగ్గింపు వంటి పరిణామాల మధ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ వాహన పరిశ్రమ మెరుగైన పనితీరును కొనసాగిస్తుందని ఎసిఎంఎ అధ్యక్షుడు సంజయ్ కపూర్ అన్నారు.



## ఎలక్ట్రిక్ ఆటోపరికరాల తయారీకి కొత్త కంపెనీ

ముంబై, ఆగస్టు 8: ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ పరికరాల తయారీ కోసం కొత్తగా అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు కైనెటిక్ ఇంజినీరింగ్ వెల్లడించింది. కైనెటిక్ వాట్స్ అండ్ వోల్ట్స్ పేరుతో 2022లో దీన్ని నెలకొల్పినట్లు తెలిపింది. ఇది మోటార్లు, కంట్రోలర్లు, బ్యాటరీలు మొదలైనవి తయారు చేస్తుందని పేర్కొంది. కొత్త కంపెనీలో మాతృ సంస్థకు 92శాతం, ప్రమోటర్లయిన ఫిరోదియా కుటుంబానికి మిగతా 8శాతం వాటాలు ఉంటాయి. వ్యూహాత్మక/ఆర్థిక భాగస్వామికి 25శాతం వరకు వాటాను విక్రయించేందుకు కూడా కంపెనీ సిద్ధంగా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కెఇఎల్, కైనెటిక్ కమ్యూనికేషన్స్ కింద ఉన్న తమ ప్రస్తుత ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారాన్ని కొత్త సంస్థలో విలీనం చేయనున్నట్లు కైనెటిక్ ఇంజినీరింగ్ ఎండి అజింక్యా ఫిరోదియా తెలిపారు. తాము ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల కోసం గేర్‌బాక్సులు, ఛాసిస్‌లను తయారు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా 700 పైచిలుకు సంస్థలు ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలను ఉత్పత్తి చేస్తున్న నేపథ్యంలో తమకు భారీగా వ్యాపార అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఆగస్టు 8: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఆర్‌బిఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు, అమెరికాఉద్యోగ గణాంకాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో కొన్నికౌంటర్లలో అమ్మకాలఒత్తిడి కనిపించింది. అదేసమయంలో పిఎస్‌యుబ్యాంక్స్, ఐటి షేర్లు రాణించడం కొంత కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 106.98 పాయింట్లు క్షీణించి 65,846.50 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 26.45 పాయింట్లు క్షీణించి 19,570.85 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్‌మహీంద్రా, విప్రో, బజాజ్‌ఫైనాన్స్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్ ఫార్మా వంటి షేర్లు క్షీణించాయి. ప్రముఖ యూనికార్న్ ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ తొలిసారి లాభాల్లోకి వచ్చింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.3 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. నికర లాభాన్ని ప్రకటించిన తొలి ఫిన్‌టెక్ సంస్థ తమదేనని, మొబిక్విక్ సహ వ్యవస్థాపకులు, సిఒఒ ఉపాసన టాకు తెలిపారు. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లిమిటెడ్ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 80శాతం వృద్ధితో రూ.2,119.38 కోట్ల నికర లాభం ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.